VISALAANDHRA Phone No. 78301 ఉదయం ★★★ Regd. No. H/VJ47

విశాలాంధ్ర

705245

సంపుటి 27 సంచిక 194 | విజయవాడ 18—11—1977 శుక్రవారం | 6 పేజీలు 30 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజంట్లద్వారా	పోస్టుద్వారా
నెల చందా	9_20	9_80
మూడు నెలలు	27_60	29_40
ఆరు నెలలు	55_20	58_80
సంవత్సరం	110_40	117_60

ఈ రేటు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే వర్తించును.

శ్రీ గణేష్‌రామ్స్(కొత్తసూత్రం)
రెస్ పులిహోర మిక్స్
[రిజిష్టర్డు]
వండిన అన్నంతో పులిహోరమిక్స్ కలిపి సులభంగాను కలిపిన వెంటనే ఒరిజినల్ పెరుగూర్ కోయిల్ పులిహోర తయారవుతుంది.
శ్రీ గణేష్‌రామ్ & కం., 46 తంబుచెట్టి స్ట్రీట్, మద్రాసు-600001.
మా ఇతర ఉత్పత్తులు : ఊరగాయ, వడ్లపప్పు, తొక్కు, రసంపొడుము, సన్నపొడి, కరివేపాకుపొడి మిక్స్, పులిహోరపొడిమిక్స్, సెర్చి మిక్స్, అప్పడాలు, వడియాలు, వడలు, మొదలగునవి.
SRI GANESHRAM'S 777 BRAND FOOD PRODUCTS MADRAS

స్వావలంబనకు చిచ్చు : ప్రభుత్వరంగం కుదింపులతో

మిశ్రమ ఆర్థికవ్యవస్థ పేరిట గుత్తవర్గాల దోపిడీ కొనసాగింపుకు తోడ్పడే వైఖరి

అప్రతిష్ఠాకరమైన గత ప్రభుత్వ విధానాలనే కొనసాగిస్తూ “గాంధేయ సోషలిజం” అంటూ జనతాపార్టీ సాగిస్తున్న వాగాడంబరం

భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి శ్రీచండ్ర రాజేశ్వరరావు విమర్శ

న్యూఢిల్లీ నవంబరు 17

జనతాపార్టీ ఆర్థిక విధాన ప్రకటన వాగాడంబరంతో కూడుకుని స్వావలంబనకు చిచ్చుపెట్టేదిగా, ప్రభుత్వ రంగాన్ని కుదించేదిగా వుందని, ఇది గత ప్రభుత్వంవలె మిశ్రమ ఆర్థిక వ్యవస్థ పేరిట గుత్తవర్గాల దోపిడీ కొనసాగింపుకే తోడ్పడుతుందని భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

“గాంధేయ సోషలిజం” పేరుతో కొన్ని ప్రకారంభక వివాదాల మాటున జనతా ప్రభుత్వంకూడా గత ప్రభుత్వ అప్రతిష్ఠాకర విధానాలనే కొనసాగిస్తున్నదని ఆయన విమర్శించారు.

శ్రీ రాజేశ్వరరావు ప్రకటన పూర్తి పాఠం ఇలా వుంది :

సుదీర్ఘ చర్చల అనంతరం, జనతాపార్టీ రూపొందించిన ఆర్థిక ప్రకటన, ప్రజలను తికమక పెట్టే కొన్ని వివాదాలతోపాటు పార్టీలోని విభిన్న అభిప్రాయాల కలగూరగంప. దేశంలోని అత్యంత తక్షణ సమస్యలు నిరుద్యోగం, పేదరికం, పెరుగుతున్న ధరలను యీ ప్రకటన పరిష్కరిస్తుందని చెప్పడం అసంబద్ధోచితం. అందుకు విరుద్ధంగా, అటువంటి విధానాన్ని అమలు జరపడంవల్ల పైన తెలిపిన సమస్యలుమరింత తీవ్రతరం కావడం అటుంచి, స్వాతంత్ర్యానంతర సంవత్సరాల్లో మనం నిర్మించుకున్న ఆర్థిక వ్యవస్థలోనూ, అంతంత మాత్రపు స్వావలంబన కూడా ఉత్తమై పోతుంది.

దీని వెనుకనున్న సిద్ధాంతం “పెట్టుబడిదారీ సిద్ధాంతమూ కాదూ, కమ్యూనిస్టుసిద్ధాంతమూ కాదు” “గాంధియన్ సోషలిజం” అనిచెప్పడం వాగాడంబరం తప్ప వేరుకాదు. గుత్త పెట్టుబడిదారీ సంస్థలు, వివిధ రూపాలలో వున్న భూస్వామ్య విధానం పెత్తనానికి, అదే విధంగా మనదేశంలో సామ్రాజ్య వాదుల దోపిడీకి స్వస్తి చెప్పాలని తీవ్రంగా కోరుతున్న ప్రజలను గంద్రగోళపరిచేందుకు మాత్రమే ఉద్దేశించబడింది.

ఇది గుత్తపెట్టుబడిదారీ సంస్థల అభివృద్ధికి సహాయపడి, మనదేశ ఆర్థిక వ్యవస్థకే ప్రమాదకరంగా తయారైన కాంగ్రెస్ ముందుకు తెచ్చిన పాత మిశ్రమ ఆర్థిక వ్యవస్థ అభిప్రాయాన్ని, ప్రమాదకరమైన ఋజువైన ప్రపంచబ్యాంకు విధానాలను కొన్నింటిని ఆమోదించి,యీ పత్రంలో ప్రకటించారు. ఆ రెండు విధానాలకు తేడా ఏమి అంటే, జనతాపార్టీ నిర్దేశించిన యీ కలగూరగంప విధానం, మరింత త్వరితగతిని, దేశాన్ని అదే ప్రమాదకర పరిస్థితికి తీసుకు వెడుతుంది.

సోషలిజం—పెట్టుబడిదారీ విధానాల సహజీవనంపొసగదు

నిరుద్యోగం, పేదరికం, ద్రవ్యోల్బణం, సమస్యలు సోషలిస్టు దేశాలలో మాత్రమే పరిష్కరింపబడి, అక్కడి ప్రజల జీవన ప్రమాణాలు నిరవధికంగా పెరుగుతున్న వాస్తవాన్ని ఎవరూ కాదనలేరు. అన్నివిధాల సాంకేతిక నైపుణ్యం అభివృద్ధి, అపారమైన సంపద వున్న సంపన్న పెట్టుబడిదారీ దేశాలు కాని, లేక మిశ్రమ ఆర్థిక విధానం పేరు క్రింద పెట్టుబడిదారీ అభివృద్ధి పంథాను ఎంపిక చేసుకున్న మన దేశం వంటి వర్ధమాన దేశాలు కాని యీ విషయంలో విజయవంతం కాలేదు. సోషలిజం గుత్తపెట్టుబడిదారీ సంస్థలతో, భూస్వాములతోనూ, అభివృద్ధి చెందుతున్న బ్లాక్‌మార్కెటును. సహజీవనం నెరపలేదు

బహుళజాతి సంస్థలకు పూర్తి అవకాశం

ఈ విషయమై జనతాపార్టీ విధాన ప్రకటన ప్రతిపాదన ఏమిటి : మన దేశ ఆర్థిక వ్యవస్థలోకి, బహుళజాతి సంస్థలు మరింత ఎక్కువగా చొచ్చుకు రావడానికి అనేక అవకాశాలు కలిగించారు. వినియోగ వస్తువుల పరిశ్రమలలో ప్రభుత్వ రంగం ప్రవేశించకుండా నిరోధించబడింది: అడ్డు కొట్టబడింది కూడా.

చిన్నతరహా పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు ఉత్పత్తి చేయగల పారిశ్రామిక రంగంలో కొత్తగా పెద్దయెత్తున పెట్టుబడి పెట్టే సంస్థలను అనుమతించమని ప్రకటించారు. అదే విధంగా, చేనేత, చెప్పులు సబ్బులు వగైరాలు అటువంటి యితర రంగాలలో పది సంవత్సరాలలో చిన్నతరహా పరిశ్రమలు, చేతివృత్తులకు, ప్రోత్సాహకరంగా, క్రమేణ సంఘటిత రంగాన్ని తొలగిస్తామని కూడా ప్రకటించారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించే పేరుతోనే

(మిగతా 3 వ పేజీలో)

హైద్రాబాద్‌లో సచివాలయంముందు అప్రెంటిస్‌ల పికెటింగ్, పికెటింగ్‌దార్లను వ్యాన్‌లలోకి ఎక్కిస్తున్న పోలీసులు

విభజన వాదం- విశాలాంధ్ర నినాదం

జనతాలో భిన్నస్వరాలు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, నవంబరు 17

పరిపాలనా సౌలభ్యానికిచిన్నరాష్ట్రాలే నయమంటూ జయప్రకాశ్ ఇటీవల చేసిన ప్రకటన గురించి రాష్ట్ర జనతా పార్టీ అధ్యక్షుడి పత్రికా గోష్ఠిలో మూడు గొంతులు రెండు రకాలుగా పలికాయి,

1972నాటి తమ ఆందోళనల్లో మార్పు లేదని (ఆంధ్రప్రదేశ్‌ను రెండుగా విభజించాలని) శ్రీ తెన్నేటి విశ్వనాథం. శ్రీ సత్యనారాయణరెడ్డి దృఢంగా ప్రకటించారు. పత్రికా గోష్ఠిలో వీరితో సహా పాల్గొన్న జనతా నాయకులు శ్రీమతి లక్ష్మీకాంతమ్మ మాత్రం." విశాలాంధ్ర నా నినాదం" అని వారిద్దరు చెప్పినంత దృఢంగానూ ప్రకటించారు.

చేనేత పరిశ్రమసమస్యలపై దక్షిణాది మంత్రులచర్చలు

హైద్రాబాద్‌లో సమావేశం ప్రారంభం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, నవంబరు 17

ఉత్పత్తి, మార్కెటింగు సమస్యలతో పాటు చేనేత పరిశ్రమపై ఆధారపడిన కుటుంబాల విశాలమైన ఉపాధి అవకాశాలపై కేంద్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదికను అందచేయ్యాలని దక్షిణాది రాష్ట్రాల చేనేత శాఖల మంత్రుల సమావేశం నేడిక్కడ ప్రారంభమైంది.

చేనేత పరిశ్రమ ఎదుర్కొంటూవున్నవలు తీవ్ర సమస్యలను చర్చించడానికి రెండు రోజులపాటు కొనసాగే ఈ సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు అధ్యక్షతవహించారు.

ప్రకాశం భవన్‌లో జరుగుతున్న ఈ సమావేశంలో దక్షిణాది రాష్ట్రాలలో చేనేత శాఖలను నిర్వహిస్తున్న మంత్రులు శ్రీ పి. కె. వాసుదేవన్ నాయర్ (కేరళ) శ్రీ వీరప్పమొయిలీ, (కర్నాటక) శ్రీ ఆర్. వి. జెక్ (మహారాష్ట్ర) సమావేశ కన్వీనర్ ఆంధ్రప్రదేశ్ చేనేత శాఖమంత్రి శ్రీ కె. వి. కేశవులు పాల్గొంటున్నారు.

పుదుచ్చేరి, గోవా, తమిళనాడు నుండి చేనేత పరిశ్రమకు సంబంధించిన వున్నతాధికారులు పాల్గొంటున్నారు. వ్యవసాయంతరువాత రెండవ పెద్ద వృత్తి అవకాశం కలిగించే సాంప్రదాయ సిద్ధమయిన చేనేత పరిశ్రమ యెదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తీవ్ర ప్రయత్నాలు జరపాల్సిన అవసరం వుందని ముఖ్యమంత్రి శ్రీవెంగళరావు తెలిపారు,

లక్షలాది ప్రజల జీవనోపాధి అయిన ఈ పరిశ్రమ అభివృద్ధికి కాయకష్టుల కృషి జరపాలని ఆయన నొక్కి చెప్పారు.

తొలుత దక్షిణాది రాష్ట్రాల చేనేత మంత్రుల కమిటీ కన్వీనరు రాష్ట్ర చేనేత మంత్రి శ్రీ కె. వి. కేశవులు స్వాగతం పలుకుతూ సమావేశ ప్రాముఖ్యతను వివరించారు.

దేశంలో సగానికిపైగా ఈ పరిశ్రమ నెలకొని వున్న దక్షిణాది రాష్ట్రాల చేనేత మంత్రుల సమావేశాల్లో 5 వది అయిన ఈ సమావేశంలో 25 శాతం సబ్సిడీ రేటుతో నూలు సరఫరా, ధోవతులు, చీరలతో బాటు కంట్రోలు వస్త్రాలఉత్పత్తిని అంతా చేనేత రంగానికి కేటాయించాలని, అంతర్ రాష్ట్ర వుత్పత్తుల విక్రయంలోని అనవసరపు పోటీనివారణకుజాతీయవిక్రయసంస్థఏర్పాటు మొదలైన అంశాలపై చర్చ ప్రారంభమైంది. కేరళ పరిశ్రమలశాఖమంత్రి శ్రీ కె. కె. వాసుదేవన్ నాయర్ ఉదయం సమావేశంలో చర్చలను నిర్వహించారు. మహారాష్ట్ర సహకార శాఖ మంత్రిఆర్.వి.జెక్ చర్చను ప్రారంభిస్తూ, రకాలలో రిజర్వేషన్ (రిజర్వేషన్ ఆఫ్ వెరైటీస్) విషయంలో కొన్ని మార్గదర్శకాలను కేటాయించాలని సూచించారు.

కర్నాటక చిన్నతరహా శాఖ మంత్రి శ్రీ వీరప్పమొయిలీ ప్రసంగిస్తూ“మాస్టర్ వీవర్లను” వదిలేసి, బలహీనవర్గాలలో అతి బలహీనులైన చేనేత కార్మికులకు ఈ పరిశ్రమ అభివృద్ధికి ఒక పథకం రూపొందించాలని సూచించారు సబ్సిడీ ధరలకు నూలు సరఫరా చేయించగలిగితే నూలు ధరలపై అదుపు సాధ్యమౌతుందని, సరైన విక్రయ యంత్రాంగం లేకుండా కేవలం “రిబేటు” పద్ధతులతో న్యాయం చేకూరదని ఆయన అన్నారు.

తమిళనాడు చేనేత శాఖ సహాయ కార్యదర్శి శ్రీ కె. వెంకటేశన్, పుదుచ్చేరి కో-ఆపరేటివ్ సొసైటీల సహాయ రిజిస్ట్రార్ శ్రీ యస్. శివప్రకాశన్. గోవా పరిశ్రమల శాఖ కార్యదర్శి డా. జె సి. అల్మోదా కూడా ప్రసంగించారు.

రిక్విజిషన్ సమర్పణ తిరిగి వాయిదా

న్యూఢిల్లీ, నవంబరు 17

కాంగ్రెసుపార్టీ మాజీ అధ్యక్షురాలి ఎన్నికకు ప్రత్యేక ఏ.ఐ.సి.సి. సమావేశం జరపాలని కోరే రిక్విజిషన్ నోటీసు సమర్పణను యీరోజు మధ్యాహ్నం అనేకసార్లు రిక్విజిషనిస్టులు వాయిదావేశారు,

రిక్విజిషన్ నోటీసు సమర్పించవలసిన సమయాన్ని వివిధ పరిణామాల దృష్ట్యా యీ విధంగా వాయిదా వేయటం జరిగింది.

నోటీసును స్వీకరించేందుకు గురువారం మధ్యాహ్నం శ్రీ కమలాపతి త్రిపాఠి వద్దకు వెళ్ళిన రిక్విజిషనిస్టులలో ఒకరైన శ్రీ వసంతసాఠే వట్టి చేతులతో తిరిగి వచ్చారు,

తర్వాత ఆయన విలేకరులతో మాట్లాడుతూ యీరోజు సాయంత్రం కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీమతి ఇందిరాగాంధీల మధ్య జరగవలసిన సమావేశం కొరకు ఎదురు చూస్తున్నామని శ్రీ సాఠే అన్నారు. శ్రీమతి గాంధీని కాంగ్రెసు అధ్యక్షురాలుగా చేయాలని యీ రిక్విజిషనిస్టులు భావిస్తున్నారు.

అయితే శ్రీ సాఠే చెప్పినట్లు శ్రీమతి గాంధీని కలుసుకునే కార్యక్రమమేదీ శ్రీ బ్రహ్మానందరెడ్డికి లేదని కాంగ్రెసు అధ్యక్షుని సన్నిహిత వర్గాలు తెలిపాయి.

అలాగే శ్రీ త్రిపాఠి కూడా శ్రీ రెడ్డి — శ్రీమతి గాంధీల సమావేశం గురించి తన కేమీ తెలియదన్నారు.

ఇందిరాగాంధీకి మరో ఇరువురు రాష్ట్రమంత్రుల తోడ్పాటు

హైదరాబాద్, నవంబరు 17

ఇరువురు మంత్రులతో సహా ఐదుగురు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నిన్న ఇక్కడ ఒక ప్రకటనలో శ్రీమతి ఇందిరాగాంధీనాయకత్వంపట్ల 'సంపూర్ణ విశ్వాసాన్ని' ప్రకటిస్తూ, ఎట్టి పరిస్థితులలోనూ ఆమెతో పాటే వుంటామని ప్రకటించారు.

ఈ ప్రకటనపై సంతకాలు చేసినవారు గృహ నిర్మాణశాఖామంత్రి శ్రీ ఎ. ధర్మారెడ్డి, (వరంగల్), గ్రామీణాభివృద్ధిమంత్రి శ్రీపరకాల శేషావతారం(పశ్చిమగోదావరి), తెలంగాణా ప్రణాళికాభివృద్ధి కమిటీచైర్మన్ శ్రీ సి. జగన్నాధరావు (మెదక్), హైద్రాబాద్ అర్బన్ డవలప్‌మెంట్ అధారిటీ చైర్మన్ శ్రీమతిసరోజినీపుల్లారెడ్డి, హైద్రాబాద్‌నగర సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీఎస్. ఆర్. వెంకటేశం.

మరో ఇరువురి మంత్రుల శ్రీ కోదాటి రాజమల్లు శ్రీ టి. అంజయ్య ఇదివరకే ఇటువంటి ప్రకటన చేసివున్నారు.

శ్రీ ధర్మారెడ్డి, శ్రీ జగన్నాధరావు అసమ్మతి వర్గమంత్రుల శిబిరంలో వున్నారు.

శ్రీమతి ఇందిరాగాంధీ జాతీయ నాయకురాలని కాంగ్రెస్‌లో ఆమె ప్రశ్నించ వీలులేని నాయకురాలని వారు ఆ ప్రకటనలో తెలిపారు.



దిగువసీలేరు జలవిద్యుత్ కేంద్రం మూడవయూనిట్‌కు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు 13 వ తేదీన ప్రారంభోత్సవం చేసిన దృశ్యం. విద్యుత్ శాఖామంత్రి శ్రీ జి. రాజారాం, విద్యుత్‌బోర్డు చైర్మన్ శ్రీ వాస్ల తాతారావు బి. హెచ్. ఇ. యల్. చైర్మన్ శ్రీ రాఘవన్‌ను కూడా వేదికపై చూడవచ్చు.

భారత దౌత్య కార్యాలయాలపై దాడుల నివారణకు నిఘా: శ్రీ వాజ్‌పాయ్ హామీ

న్యూఢిల్లీ, నవంబర్ 17

విదేశాలలో భారతదౌత్య కార్యాలయాలపై దాడుల్లో ప్రమేయంగలవారి కార్యకలాపాలకు సంబంధించి గట్టి నిఘా వేసేందుకు హోం మంత్రిత్వశాఖ ప్రత్యేక విభాగాన్ని ఏర్పరచింది.

వీరిముఠాను ఎదుర్కొనడానికై అంతర్జాతీయ గూఢచారిసంస్థ ఇంటర్ పోల్‌ను భారత ప్రభుత్వం సంప్రదించిందని విదేశాంగమంత్రి శ్రీ వాజ్‌పాయ్ నేడు లోక్‌సభకు చెప్పారు. విదేశాల్లోని ఈ ఘటనలకు సంబంధించిన వ్యక్తులపై చర్యలకు మన దేశంలో కూడా తగిన ఏర్పాట్లు చేశామన్నారు విదేశాల్లో భారత కార్యాలయాల వద్ద భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేశాం. అక్కడ భారతీయసిబ్బంది ఆందోళన ఎదుటపోగా రెట్టించిన పట్టుదలతో విధి నిర్వహణ చేస్తున్నారన్నారు.

ఆనందమార్గ్‌ను నిషేధించాలంటూ కొందరు అత్యున్నతస్థాయి వ్యక్తులు ప్రభుత్వంపై వత్తిడి తెస్తున్నారన్న విషయాన్ని ఆయన నిరాకరించారు. తగిన సాక్ష్యాధారాలు లేకుండా ఏ సంస్థనూ నిషేధించబోమన్న హామీపై శ్రీ జెత్మలానీ కోరగా వాజ్‌పాయ్ ఇలా చెప్పారు :

“సాధారణంగా ఏ సంస్థనైనా నిషేధించటం ప్రభుత్వానికి ఇష్టం వుండదు. అంతకంటే ప్రజల తోడ్పాటుతో రాజకీయంగా పోరాడుతుంది. ఆనందమార్గ్‌కు సంబంధించినంత వరకు ఆ ప్రశ్న హోంమంత్రిని అడగాలి”

ఈ దాడుల్లో అత్యధికం కామన్‌వెల్తు దేశాల్లోనే జరగటం కాకతాళీయమా లేక దానికి లోతైనదింకా ఏమయినా ఉందా అని డాక్టర్ సయద్ మహమ్మద్ (కాం) అడిగారు. సమగ్ర విచారణ జరగగలదని శ్రీ వాజ్‌పాయ్ అన్నారు.

ఆనందమార్గ్ అధినేత సర్కార్‌పై కేసు కోర్టులో వున్నది కనుక ప్రభుత్వం జోక్యం చేసుకోలేదని, హింసాకాండ నిరసనలకు లొంగేది లేదని భారత దౌత్య కార్యాలయాల ముందు ప్రదర్శనలు చేసే వారికి చెప్పా అన్నారు,

ఇండియాహౌస్ వద్ద నిరసన ప్రదర్శన

లండన్ నవంబర్ 17

హత్యానేరానికి భారత్‌లో యావజ్జీవకారాగారశిక్ష అనుభవిస్తున్న ఆనంద్‌మార్గ్ అధినేత పి. ఆర్. సర్కార్ విడుదలను డిమాండ్‌చేస్తూ బ్రిటన్‌లోని ఆనంద మార్గీయులు ఇక్కడి ఇండియాహౌస్ ముందు మంగళవారం ప్రదర్శన జరిపారు.

భారత హైకమిషనర్ శ్రీ ఎన్. జి. గోరే కు ఉద్దేశించిన లేఖను ప్రదర్శకులు హైకమిషన్ అధికారికి అందజేశారు.

అనంతరం అమెరికాలో జన్మించిన ఆచార్య భరద్వాజ్ విలేకరులతో మాట్లాడారు. సర్కార్‌కు న్యాయం చేకూర్చడానికి,ఆనంద మార్గ ఉద్యమం అణచివేతపై దర్యాప్తుకూ “ప్రపంచ వ్యాప్తంగా సాగుతున్న ఉద్యమం”లో ఇది భాగమన్నారు, విదేశాలలో భారతీయసిబ్బందిపై జరిగిన హత్యాకాండతో ఆనందమార్గ్ సంబంధం లేదన్నారు.

వచ్చేఎన్నికల్లో రాష్ట్రవిభజన నినాదం కాదు : రాష్ట్ర జనతాపార్టీ అధ్యక్షులు ప్రకటన

హైదరాబాదు, నవంబరు 17

రానున్న అసెంబ్లీ ఎన్నికలలో రాష్ట్ర విభజన తమ నినాదం కాబోదని రాష్ట్ర జనతా అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం నేడిక్కడ అన్నారు.

“దక్షిణాదిన నియంతృత్వం ఉంటుందా ఉండదా : అనేదే సమస్య, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్రల్లో ఎమర్జెన్సీ అవశేషాలు పోవాలన్నారు.

ఐదేళ్ళ పదవీకాలం పూర్తయి నప్పటికీ జనతా శాసనసభ్యులు రాజీనామా చేయనవసరంలేదని శ్రీ తెన్నేటి సమర్థించారు.

ఐదేళ్ళ పదవీకాలం ముగిసినందున వెంగళరావు ప్రభుత్వం కొనసాగడానికి వీలులేదన్న జనతాపార్టీ నినాదం అమలుకు రాష్ట్ర జనతా శాసనసభ్యులు ముందుగా రాజీనామాచేసి ఆదర్శప్రాయులుగా నిలవాలన్నసూచనకు ఆయన విముఖత చూపారు. జనతా శాసనసభ్యులు ప్రయోజనకరమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు కనుక రాజీనామాలు అవసరంలేదు అని పత్రికా గోష్ఠిలో ఆయన చెప్పారు.

పైగా ఆ పదవీకాలం ముగియడానికి చివరిలో ఉన్నాం. పదవీకాలం ఇంకా ఎక్కువగా ఉంటే అది వేరే సమస్యగా ఉండేదని సమర్థించారు.

ఆ నెల 23 న తలపెట్టిన బంద్ సన్నాహాల గురించి వివరించేందుకు ఆయన పత్రికాగోష్ఠి ఏర్పాటు చేశారు, దీనికి శ్రీమతి లక్ష్మీకాంతమ్మ, శ్రీ సత్యనారాయణరెడ్డి హాజరయ్యారు.

“గాంధీజీ ఆశయాల ఆచరణకు వారసులుగా కొనసాగుతున్న మేము బంద్‌ను ప్రశాంతంగా నిర్వహిస్తాం, బంద్‌లో పాల్గొనాలని ఎవ్వరినీ బలవంతం చేయం. షట్టర్లు మూసివేయాలని ఆరోజు దుకాణదార్లను కూడా బలవంతం చేయకూడదని కార్యకర్తలకు తెలియజేశాం” అని శ్రీ విశ్వనాథం వివరించారు.

ఆస్పత్రులు, పాల సంపణీ, నీటి సరఫరా, మందుల షాపులు తదితర అత్యవసర సర్వీసులను బంద్ నుండిమినహాయించామన్నారు

వెంగళరావు ప్రభుత్వం రాజీనామా చేయాలని ఆందోళన జరిపేవారు, మీ కేంద్ర నాయకత్వం నియమించిన విమద్‌లాల్ కమిషన్ కార్యక్రమం త్వరగా జరపాలని ఆందోళన చేయరెందుకని : అని ప్రశ్నించగా, “మా నాయకులు శ్రీ అయ్యపురెడ్డి, శ్రీరాములు కేంద్రహోంమంత్రితో ఈవిషయమై ఇటీవలనే చర్చ జరిపారు ఏమిచేయాలన్న విషయం కేంద్ర నాయకత్వ పరిశీలనలో ఉంది “అని శ్రీమతి లక్ష్మీకాంతమ్మ సమాధాన మిచ్చారు.

రాష్ట్రాల విభజనపై జయప్రకాశ్‌నారాయణ్ ఇటీవల చేసిన ప్రకటనను ప్రస్తావించగా “1972 నాటి నా ఆలోచన (ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం లో మార్పులేదు అని శ్రీ తెన్నేటి విశాలాంధ్ర నా నినాదం” అని శ్రీమతి లక్ష్మీకాంతమ్మ సమాధానమిచ్చారు

ఏమైనప్పటికీ వచ్చే ఎన్నికల్లో ప్రత్యేక రాష్ట్రం మా నినాదం కాదు. అత్యవసర పరిస్థితి అత్యాచారాలు కొనసాగింపు సమస్య ప్రధానమని ఇద్దరు నాయకులూ తెలిపారు.

శ్రీలంక రూపాయి విలువ తగ్గింపు

కొలంబో, నవంబరు 17

తమ మారకద్రవ్యం రూపాయి విలువను 85 శాతం తగ్గిస్తున్నట్లు శ్రీలంక ప్రభుత్వం ప్రకటించింది,

యునైటెడ్ నేషనల్ పార్టీ నూతన ప్రభుత్వ ప్రథమ బడ్జెటును సమర్పిస్తూ ఆర్థికమంత్రి రోన్నిడిమెల్ గతంలోలాగా ఇక రెండు కొంతరల పద్ధతి వుండబోదని, మార్కెట్ ఒడిదుడుకులు, దేశ చెల్లింపుల నిల్వనుబట్టి విలువ మారుతూ వుంటుందని చెప్పారు.

కొత్తరేటు అమెరికా డాలరు 1కి 16 రూపాయలు వుంటుంది.

హక్కుల తీర్మాన సవరణపై లోక్‌సభలో వాగ్వివాదం

న్యూఢిల్లీ, నవంబరు 17

మాజీ ప్రధానమంత్రి శ్రీ ఇందిరాగాంధీపై లోకసభలో జనతా సభ్యుడు శ్రీ మధులిమాయే ప్రతిపాదించిన సభా హక్కుల ఉల్లంఘన, సభ ధిక్కారణ తీర్మానానికి ప్రతిపాదించిన మూడు సవరణలలో ఒకదానికి యివ్వవలసిన స్థానంపై యీరోజు లోకసభలో గంటసేపు తీవ్రమైన తర్జన, భర్జనలు, వాగ్వివాదాలు జరిగాయి.

ఆరు నెలల లోపు తీర్పు చెప్పవలసిందిగా సభా హక్కుల కమిటీకి తీర్మానాన్ని నివేదించాలని శ్రీ లిమాయే తీర్మానం కోరుతోంది. దానిపై మరో జనతాసభ్యుడు శ్రీ గౌరీశంకర్‌రాయ్ ఒకసవరణలో ప్రస్తుత పార్లమెంటు సమావేశాలు ముగిసేవరకు శ్రీమతి గాంధికి జైలుశిక్ష విధించాలని ప్రతిపాదించారు.

దీనిపై కాంగ్రెసు సభ్యులు శ్రీ సి. ఎం. స్టీఫెన్ మాట్లాడుతూ శ్రీ రాయ్ సవరణ ఏ మాత్రం క్రమంగా లేదన్నారు. ఈ సవరణ పూర్తిగా శ్రీ లిమాయే తీర్మానాన్ని తిరస్కరించినట్లుగా వున్నదని, అందువల్ల దానిని ప్రత్యామ్నాయ తీర్మానంగా పరిగణించాలని శ్రీ స్టీఫెన్ అన్నారు.

శ్రీ స్టీఫెన్ వాదనలపై అనేకమంది సభ్యుల అభిప్రాయాలను విన్న స్పీకర్ రేపటికి తన రూలింగ్‌ను వాయిదా వేసుకున్నారు.

గంటసేపు వాదనల అనంతరం తేలిందేమిటంటే శ్రీమతి గాంధి తన వైఖరిని వివరించేందుకు అవకాశం కల్పించేందుకుగాను హక్కుల కమిటీకి తీర్మానాన్ని నివేదించాలనే అభిప్రాయంతో జనతా సభ్యులున్నారు. మాజీ ప్రధానమంత్రి చేసిన నేరం స్పష్టంగావున్నందున సభయేనేరుగా ఆమెను శిక్షించవచ్చునవిమంత్రులు శ్రీరాజనారాయణ శ్రీ బిజూపట్నాయక్‌లు అన్నప్పటికి శ్రీలిమాయే తీర్మానాన్ని ఆమోదించటమే బాగుంటుందనే అభిప్రాయాన్ని వారు చివరికి వ్యక్తం చేశారు. ఆ విధంగా చేస్తే శ్రీమతి గాంధీ తన వైఖరిని వివరించే అవకాశం కల్పించినట్లు అవుతుందని మంత్రులతోపాటు మరి కొందరు జనతా సభ్యులు అన్నారు.

తన సవరణను ఉపసంహరించుకుంటానని సూచనప్రాయంగా వ్యక్తం చేసిన శ్రీ రాయ్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసేందుకు స్పీకర్ అనుమతివ్వాలని కోరారు

కృష్ణాజలాల ఒప్పందంపై ప్రతిపక్షాలకు ముఖ్యమంత్రి వివరణ

(విశాలాంధ్రవిలేకరి)

హైదరాబాదు, నవంబరు 17

మద్రాసు నగరానికి మంచినీటి సరఫరాకై కృష్ణాజలాల మళ్ళింపు గూర్చి యితర రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకున్నఒప్పందాన్ని నేటి సాయంత్రం సచివాలయంలో ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకులకు వివరించారు

దాదాపు గంటసేపు సాగిన ఈ సమావేశానికి కమ్యూనిస్టుపార్టీ తరఫున శ్రీ వై. వి. కృష్ణారావు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ జనతాపార్టీ తరఫున శ్రీ అయ్యపరెడ్డి, రిపబ్లిక్ పార్టీ తరఫున శ్రీమతి ఈశ్వరీబాయి హాజరయ్యారు.

ఒప్పందం వివరాలతోపాటు ప్రతిపక్ష నాయకుల అనుమానాలను కూడా సమావేశానికి హాజరైన అడ్వొకేట్ జనరల్ [illegible] ఇంజనీర్లు [illegible] సమావేశానంతరం ముఖ్యమంత్రి విలేకరులకు తెలిపారు

క్యాబినెట్ ఆమోదం అనంతరంమాత్రమే ఒప్పందం వివరాలను బహిరంగ పరచాల్సి వుంటుందని శ్రీ వెంగళరావు తెలిపారు. ఈ నెల 25వ తేదీన జరిగే కాబినెట్ సమావేశంలో ఆమోదానికై ఒప్పందాన్ని ప్రవేశ పెడతామని చెప్పారు.

ప్రతిపక్ష నాయకులు ఒప్పందానికి సంతృప్తి వెలిబుచ్చారా అన్న ప్రశ్నకు “అది వారు వెల్లడించాల్సిన విషయమని” ముఖ్యమంత్రి బదులు చెప్పారు.

సమావేశానంతరం శ్రీ అయ్యపరెడ్డి మాట్లాడుతూ, ఒప్పందంవివరాలను, అందువల్ల ఏర్పడే పరిణామాలను ఇంకా పూర్తిగా అధ్యయనం చేయనందున ఈ దశలో దానిపై ఎలాంటి వ్యాఖ్య చేయటం సమంజసం కాదని భావిస్తున్నట్లు చెప్పారు.

ఢిల్లీకి ముఖ్యమంత్రి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు నవంబరు 17

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు రేపు ఉదయం ఢిల్లీ వెళుతున్నారు తిరిగి 19 వ తేదీ రాత్రికి నగరానికి చేరుకుంటారు.

విశాలాంధ్ర

1977 నవంబరు 18 శుక్రవారం

‘గాంధేయసోషలిజం’ ముసుగులో ప్రపంచబ్యాంకు ఆర్థిక విధానాలు

(1)

గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ అనుసరించిన మిశ్రమ ఆర్థిక విధానాన్నే కొనసాగించడానికి, ఈ మిశ్రమ ఆర్థిక విధానం పుణ్యమా అని జాతీయ సంపదలో అత్యధిక భాగాన్ని చేజిక్కించుకొన్న గుత్తపెట్టుబడిదారీ, భూస్వామ్య వర్గాలను మరింత పెంచి పోషించడానికి, పైపెచ్చు విదేశీ పెట్టుబడిదారులకు దేశ కవాటాలు తెరవడం ద్వారా, లోగడ ఏ కొంచెంగానైనా సాధించుకొన్న స్వావలంబనను అధోగతి పాల్జేయడానికి జనతా ప్రభుత్వం నడుంకట్టింది.

జనతాపార్టీ కార్యవర్గం ఇటీవల ప్రకటించిన ఆర్థిక విధాన ప్రకటన “గాంధేయ సోషలిజం” పేరుతో ప్రజలకు “అరచేతిలో స్వర్గం” చూపించడానికి ఉద్దేశించి తప్పితే నేడు దేశం ముందున్న ఏ ఒక్క సమస్యనూ పరిష్కరించేది కాదు.

“పెట్టుబడిదారీ విధానమూ కాదు కమ్యూనిస్టు విధానమూ కాదు మాది గాంధేయ సోషలిజం” అని తమ విధాన స్వభావం సారాంశం గురించి జనతాపార్టీ నాయకులు చెప్పుకున్నారు. జనతాపార్టీ వారి “గాంధేయ సోషలిజం”లో టాటా, బిర్లా, మొదలైన 20 మంది గుత్త పెట్టుబడిదారుల చేతుల్లో పోగుపడిన సంపద, దేశంలో ఏర్పడిన ఆర్థిక వ్యత్యాసాలు నిర్మూలింపబడతాయా? అందుకు వారు అవలంబించదలచిన కార్య విధానం ఏమైనా ఉందా? “గాంధేయ సోషలిజం” మాటున జనతాప్రభుత్వం గుత్త పెట్టుబడిదారీ విధానాన్ని యధావిధిగా కొనసాగించడానికే నిశ్చయించి దానిని ఈషణ్మాత్రం ముట్టుకోడానికి సంసిద్ధం కాలేదు. ఆస్తి హక్కును ప్రాథమిక హక్కుల జాబితానుండి తొలగిస్తామన్న జనతాపార్టీ ఎన్నికల వాగ్దానం ఎగిరిపోయింది.

జాతీయ సంపదలో అత్యధికభాగాన్ని కొద్దిమంది పెట్టుబడిదారులు చేజిక్కించుకొనే పెట్టుబడిదారీ అభివృద్ధి విధానంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగాన్ని, అధిక ధరలను, దారిద్ర్యాన్ని, ఆర్థిక అసమానతలను ఏ విధంగా పరిష్కరించలేకపోయిందో జనతా ప్రభుత్వం కూడా అదేవిధంగా పరిష్కరించలేదు సరికదా, ప్రపంచబ్యాంకు ఇన్నాళ్ళుగా భారత దేశంమీద రుద్దదలచిన అభివృద్ధి నిరోధక ఆర్థిక విధానాలనే యిప్పుడు అమలుపరచడానికి నిశ్చయించుకొన్నట్లు స్పష్టమవుతూంది. ఇది దేశానికి విపత్కరంగా పరిణమించబోతున్నది. దేశశ్రేయస్సు కోరే ప్రతిఒక్కరూ ఇది గమనించడం అవసరం.

మిశ్రమ ఆర్థిక విధానంలో భాగంగానైనప్పటికీ సోషలిస్టు దేశాల సహకారంతో ప్రభుత్వ రంగంలో భారీ, కీలక పరిశ్రమలను కాంగ్రెస్ ప్రభుత్వం నెలకొల్ప యత్నించింది. స్వతంత్ర ఆర్థిక వ్యవస్థకు ఒక పునాది ఏర్పడింది. ఆ మేరకు దేశ స్వావలంబనకు అవకాశం ఏర్పడింది. ప్రపంచ బ్యాంకు ఇందుకు పూర్తిగా వ్యతిరేకంగా భారతదేశంవంటి వ్యవసాయ దేశం భారీ, కీలక పరిశ్రమలను నెలకొల్పుకోవడం చాలా వ్యయప్రయాసలతో కూడుకొన్న విషయమని, అందుచే వ్యవసాయాన్ని, వ్యవసాయాధార పరిశ్రమలను, లఘు పరిశ్రమలను, మధ్యరకం పరిశ్రమను అభివృద్ధి చేసుకోవాలని నిరంతరం వత్తిడిచేస్తూ వచ్చింది. భారతదేశం తనకాళ్ళమీద తాను నిలబడగల్గే భారీ, కీలక పరిశ్రమలను అభివృద్ధి చేసుకోకుండా సామ్రాజ్యవాద దేశాలైన పశ్చిమ పెట్టుబడిదారీ దేశాల దయాదాక్షిణ్యాలు మీద భారతదేశం ఆధారపడి ఉండేటట్టు చేయడమే ప్రపంచ బ్యాంకు లక్ష్యం. అభివృద్ధి పొందిన పెట్టుబడిదారీదేశాలు, వర్ధమాన దేశాలన్నిటిపట్ల అనుసరించుతున్న ఆర్థిక నీతి ఇదే. వారి నయావలస దోపిడీకి అనువైన మార్గం ఇదే.

పైకి చెప్పకపోయినప్పటికీ ఈనాడు జనతాపార్టీ నాయకులు ప్రపంచబ్యాంకు ఆర్థిక విధానాలనే తెచ్చి “గాంధేయ సోషలిజం” ముసుగులో తమ ఆర్థిక విధాన ప్రకటనలో జొప్పించారు.

దేశ పారిశ్రామిక వ్యవస్థకు ప్రభుత్వ రంగంలో భారీ, కీలక పరిశ్రమల అభివృద్ధిని పునాదిగా చేయడానికిబదులు, వ్యవసాయాన్ని, చేతి పరిశ్రమలను, లఘు పరిశ్రమలను పునాదిగా చేయాలన్న పారిశ్రామిక వ్యూహరచన అంతర్యం ఇదే. అధునాతన సాంకేతిక నైపుణ్యంతో, వస్తూత్పత్తిని పెంచి ప్రజల నిత్యావసరవస్తువులను ప్రభుత్వరంగంలోనే చౌకగా, నాణ్యంగా తయారుచేసి ప్రజలకు అందించడానికి బదులు, వినిమయ వస్తూత్పత్తి పరిశ్రమలలోకి ప్రభుత్వరంగం విస్తరింప జేయకుండా చేయాలన్నదే జనతా ప్రభుత్వ ఆర్థిక విధాన ప్రకటన లక్ష్యం. ప్రజల నిత్యజీవితావసర వస్తువులు బట్టలు, మందులు, వనస్పతి, సిమెంటు, పంచదార తదితర పరిశ్రమలను జాతీయంచేసి, ఈ సరకుల ఉత్పత్తి పంపిణీలపై గుత్తపెట్టుబడిదారీ వర్గాల కబంధ హస్తాలను తొలగించాలన్న అత్యధిక సంఖ్యాక భారత ప్రజల ఆశలను అడియాసలు చేయడమే జనతా ప్రభుత్వలక్ష్యం.

జిమ్మీకార్టర్ నాలుగు ఖండాల పర్యటనను ఎగరగొట్టిన ఇంధనంబిల్లు

మారుతున్న ప్రపంచం

“నాకు కావాల్సిందల్లా మీకొంచెమే ఒక పెన్నీ లేదా మూడు లేదా నాలుగు నీకు కావలసిన గ్యాస్ అంతా యిస్తాను కొంచెం నా లాభాన్ని సహిస్తే చాలు”

అమెరికాలోని ఒక చోట ఉక్కు కార్మికుల సమావేశంలో ప్రసంగిస్తూ సెనెటర్ హోవార్డ్ మెట్జన్‌బామ్ యీ పాట పాడగా సెనెటర్ జెమ్స్ అబేరజెక్ దీనికి తాళం వేస్తూ గిటార్ వాయించాట్ట. ఎవరిమీద యీ పాట? ఎవరిని ఉద్దేశించి వ్యంగ్యంగా పాడింది అంటే అమెరికాలోని గుత్తపెట్టుబడిదారులకు చెందిన గ్యాస్ కంపెనీ వారిని ఉద్దేశించింది.

ఈ గ్యాస్ కంపెనీ వారు జరుపుతున్న దోపిడీని ఉద్దేశించింది. వీరిని ఏదో గ్యాస్ కంపెనీ అని మిన్నకుండలేము. అమెరికా ప్రభుత్వం యీనాడు ఇంధనంబిల్లు సమస్యతో తల్లకిందులై పోతున్నదంటే, చివరకు అమెరికా అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ తన నాలుగు ఖండాల, 24000 మైళ్ళ విదేశీ పర్యటన (మన భారతదేశం కూడా యిందులో వున్న విషయం పాఠకు లెరిగినదే.) అర్ధాంతరంగా వాయిదాపడిందంటే దీనికి ఎంతో ప్రాధాన్యత! మరి అడిగితే ప్రపంచవ్యాపిత ప్రాముఖ్యత వున్నట్లే. ఇంధనం బిల్లులో ప్రధానమైనది గానే యీ గ్యాస్ సంక్షోభాన్ని చెప్పవచ్చు.

అమెరికాలో అన్నింటి ఉపయోగాలతో పాటు గ్యాస్ ఉపయోగం కూడా విపరీతంగా పెరిగిపోయింది. వాడకం పెరిగి వనరులు తగ్గేటప్పటికి స్వలాభార్జనే ప్రధానంగా పెట్టుకున్న గుత్త కోటీశ్వరుల లోభం, లాభం కూడా పెరిగిపోతున్నాయి.

అందువల్ల వారు గ్యాస్ ధరను విపరీతంగా పెంచివేశారు. అన్నికంపెనీలు తమ ధరలను పెంచాయి. ఉదాహరణకు టెక్సాస్ రాష్ట్రంలో క్రిస్టల్ సిటీకి గ్యాస్ సరఫరా చేసే లా-వాక్ కంపెనీ గూడా ధరలు విపరీతంగా పెంచింది.

ఒక మామూలు కుటుంబానికి రెండు రోజులు వచ్చే వెయ్యి క్యూబిక్ అడుగుల గ్యాస్ ఖరీదు మొదట 36 సెంటుగా వుండింది. 1973 నుండి యిది పెరుగుతున్నది. ఈనాడు లా-వాక్ కంపెనీ యీనాడు వెయ్యి క్యూబిక్ అడుగుల గ్యాస్‌ధరను 2.05 డాలర్లకు పెంచింది. 1975 సంవత్సరంలో యీ కంపెనీ, క్రిస్టల్ సిటీ మున్సిపాలిటీతో చేసుకొన్న ఒప్పందం ముగిసింది. ఈనాడు యింకా ధర పెంచకపోతే గ్యాస్ సరఫరా చేసేది లేదని స్పష్టీకరించింది. మున్సిపాలిటీ అందుకు అంగీకరించలేదు. ఉభయులు సుప్రీమ్‌కోర్టువరకు వెళ్ళారు.

ఇదే పరిస్థితి యితర పట్టణాలలో కూడా వున్నది. కొన్నిచోట్ల అయితే, గ్యాస్‌కంపెనీవారు పైన చెప్పిన వెయ్యి క్యూబిక్ అడుగుల గ్యాస్ ధర 4 డాలర్లకు కూడా అమ్మిన ఘటనలున్నాయి.

ఈ సంక్షోభం ఎంత తీవ్ర స్థాయికి చేరుకొన్నదంటే లా-వాక్ కంపెనీ తన సరఫరాలు నిలుపుదల చేసిన కారణంగా ఏ సమయినా జరగవచ్చుననే భయంతో రక్షణ ఏర్పాట్లుకూడా చేసుకొన్నది. పైగా సన్నకారు కుటుంబాల వారు వారాలతరబడి అపక్వ ఆహారాన్నే భుజించవలసి వచ్చిందట. వేడినీళ్ళ స్నానం అన్నమాటే లేదట; యిప్పుడే యిలా వుంటే రానున్న శీతాకాలంలో ఎలా వుంటుందో వూహించలేమని అనేకమంది అంటున్నారు.

ఫెడరల్ కంట్రోలు; జిమ్మీ కార్టర్ పథకం

ఈ పరిస్థితి దృష్ట్యా అమెరికా అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ ఫెడరల్ కంట్రోలు పేరుతో ఒక పథకాన్ని రూపొందించింది. ఏమిటి దీనిలోని ప్రధాన అంశాలు? కొత్తగా కనిపెట్టబడిన గ్యాస్ ధరను 1.4 డాలర్లనుండి 1.75 డాలర్లకు పెంచటం. ఆయా రాష్ట్రాలలో గ్యాస్ అమ్మకాలపై కంట్రోలు ఉంచడం; అట్లాగే 1985 నాటికి యీ ధరను 3.30 డాలర్లకు పెంచడం. అలాగే హెచ్చింపబడిన పన్నుకు వినిమయదారులకు తిరిగి రిబేటుగా యివ్వడం మొదలయినవున్నాయి.

దీనితోపాటు కార్టర్ మరికొన్ని ప్రతిపాదనలు కూడా చేశారు, అదేమంటే, ఒక గ్యాలన్ ఇంధనంతో తక్కువ మైళ్ళు ప్రయాణం చేసే కార్లమీద పన్నును క్రమానుగతంగా తగ్గించడం. ఫ్యాక్టరీలు ఆయిల్, గ్యాస్ స్థానే అధికంగా బొగ్గును వినియోగించటం.

అయితే గుత్త పెట్టుబడిదారులు వీటికి అంగీకరించడం లేదు. ధరలపై కంట్రోళ్ళు కూడదంటున్నారు. 1985 నాటికి పెంచేధర యిప్పుడే పెంచమంటున్నారు. కంట్రోళ్లు విసర్జించాలంటున్నారు. మార్కెటు భరాయించే ధరలు నిర్ణయించడంలో తప్పులేదంటున్నారు. 1980తర్వాత గ్యాలన్ ఇంధనంతో ఎంతో 16 మైళ్ళకంటే యెక్కువ ప్రయాణం చేయని కార్లను రద్దు చేయాలంటున్నారు.

ఫెడరల్ కంట్రోలు విధించే ఇంధన బిల్లు అమెరికా పార్లమెంటులో ఒక సభ అయిన ప్రతినిధులసభలో కొన్ని సవరణలతో ఆమోదింపబడింది.

అయితే ఇది శాసనం కావాలంటే ఎగువ సభ అయిన సెనెటుకూడా ఆమోదించాలి. అటు ఎగువ సభలోనూ, యిటు దిగువసభలోనూ చర్చలు తీవ్రంగా జరిగాయి. జరుగుతున్నాయి.

ఈ చర్చల్లో ప్రాంతీయ దురభిమానాలు గూడా చోటు చేసుకుంటున్నాయి. ఆయిల్‌గ్యాస్ ఉత్పత్తి చేసే దక్షిణ రాష్ట్రాల ప్రతినిధులేమో అసలు కంట్రోళ్ళను విసర్జించాలని అంటుంటే గ్యాస్‌ను ఉపయోగించుకొనే వినిమయదార్ల రాష్ట్రాల ప్రతినిధులు కంట్రోళ్లు కావాలని అంటున్నారు.

సెనెటులో చర్చలు ఎంతో తీవ్రంగా జరుగుతున్నాయి. ఒక సందర్భంలో అయితే చర్చలు 37 గంటలు జరిగాయట. గడ్డం గీసుకొని స్నానం చేయడానికి రెండుగంటలు, తిండి తినడానికి ఒకగంట విరామం (బ్రేక్) మాత్రమే యిచ్చారట, కూర్చొని కూర్చొని నడుములు నీలిసినవారి సౌకర్యార్థం పడకలు కూడా తెచ్చారట.

అయినా సెనెటులో గుత్తపెట్టుబడిదారులే గెలిచారు. ధరల కంట్రోలు బిల్లుకు వ్యతిరేకంగా 50 ఓట్లు అనుకూలంగా 46 ఓట్లు వచ్చాయి. అయితే యుద్ధం జరుగుతూనే వుంది.

ప్రభుత్వ గణాంకశాస్త్రనిపుణుల ప్రకారం కంట్రోలు తీసివేస్తే వినిమయదారులనుండి వెయ్యికోట్ల డాలర్లు సాలీనా చెవులు పిండి వసూలు చేస్తారు.

ప్రతినిధులసభ, సెనెటుల మధ్య రాజీ బేరం కుదిర్చే యత్నాలు కూడా జరుగుతున్నాయి. మధ్యబేరం 2.03 డాలర్లు అని తెలుస్తూంది.

ఏమైనా గ్యాస్ పుణ్యమా అని జిమ్మీ కార్టర్‌కు ప్రస్తుతం నాలుగు ఖండాల పర్యటనా పోయే, 24000 మైళ్ళ విలాసయాత్ర వంటి ప్రపంచయాత్రా పోయే.

దక్షిణాఫ్రికాకు ఆయుధసరఫరాపైనిషేధం

ఎట్లాగయితేనేం చిట్టచివరకు పశ్చిమ పెట్టుబడిదారీదేశాలు ఒక మంచిపనిచేశాయి. జాత్యహంకార అల్పసంఖ్యాకవర్గ దక్షిణాఫ్రికా ప్రభుత్వానికి ఆయుధ సరఫరాపై ఆంక్షలు విధించాలన్న సోషలిస్టు దేశాల, వర్ధమానదేశాల ప్రతిపాదనలను ఐరాస భద్రతా సంఘంలో అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులు బలపరిచాయి. ఈ సమావేశానికి ముందు తిరస్కరించి, తిరిగి పునఃపరిశీలించి బలపరచడం అన్నది దక్షిణాఫ్రికా ప్రజల పోరాటానికి కొంత మేలు, బలం చేకూర్చగలదు.

అసలు యీ పని ఒక దశాబ్దం క్రితమే చేసి వుండవలసింది. ఈ నాడు వొర్స్టర్ ప్రభుత్వం కావాల్సిన సకల సంభారాన్ని పెట్టుబడిదారీ దేశాలనుండి పొందింది, ఆయుధాలు, మందుగుండు సామగ్రి వగైరా విషయాల్లో దక్షిణాఫ్రికా "స్వయం సమృద్ధిగా" వున్నది. 200 కోట్ల డాలర్ల వార్షిక సైనిక బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నది. 5 సంవత్సరాల క్రితంతో పోల్చి చూస్తే యిది 5 రెట్లు అధికం అన్నమాట.

అందుకే దక్షిణాఫ్రికా విదేశాంగ మంత్రి బోథా కోతలు కోశారు.

"అగ్రరాజ్యాలు మాతో తలపడాలంటే పెద్ద ఎత్తున మందీ మార్బలంతో రావాలి. ఇది చాలా వ్యయ ప్రయాసలతో కూడినది. నేను గొప్పలు చెప్పడంలేదు" అని ఆయన అన్నాడంటే తల దిమ్ము ఎంతవుందో అర్థం అవుతుంది.

ఇన్నాళ్ళ ఆంక్షలు విధింపక పోవడానికి అనేక కారణాలున్నాయి. దక్షిణాఫ్రికాలో బ్రిటన్ 500 కోట్ల డాలర్ల పెట్టుబడి పెట్టింది. అమెరికా 150 కోట్ల పెట్టుబడి పెట్టింది గత సంవత్సరం అమెరికా దక్షిణాఫ్రికాకు 150 కోట్ల డాలర్ల వస్తువుల ఎగుమతి చేసి, వజ్రాలు, ప్లాటినమ్, ఉక్కు వంటి విలువైన వస్తువులను, ఖనిజాలను 100 కోట్ల డాలర్ల మేరకు దిగుమతి చేసుకొన్నది. 350 అమెరికా కంపెనీలకు అక్కడ కర్మాగారాలు, లేదా కార్యాలయాలు ఉన్నాయి. ఫ్రాన్సు తదితర పెట్టుబడిదారీ దేశాలకుగూడా యిక్కడ విపరీతమైన పెట్టుబడులు ఉన్నాయి. చివరకు అణుబాంబుల తయారీ క్రమంలో పశ్చిమ జర్మనీనుండి ఇజ్రాయిల్ వరకు తోడ్పడుతున్నాయి.

పెట్టుబడులతోపాటు పెట్టుబడిదారీ దేశాలు కోట్ల డాలర్ల ఆయుధాలను కూడా, యిదివరకే దక్షిణాఫ్రికాకు సమకూర్చాయి.

ఆయుధ సరఫరాలపై భద్రతా సంఘం ఆంక్షలు గుణాత్మకమైన మార్పులు తీసుకురాకపోయినా నమీబియా, రొడీషియా, దక్షిణాఫ్రికా విముక్తి పోరాటసంస్థలకు, యోధులకు మనోధైర్యాన్ని, నైతికబలాన్ని కలుగచేయగలవనడంలో సందేహం లేదు.

—సారధి

మరిన్ని అధికారాలు కోరడమంటే ప్రత్యేక రాష్ట్రం కోరడం కాదు!

జమ్మూకాశ్మీర్ మంత్రి వెల్లడి

మద్రాసు, నవంబరు 17

రాష్ట్రాలకు మరిన్ని అధికారాలు కావాలని కోరడమంటే ప్రత్యేక దేశం కోరడం కాదని జమ్మూ, కాశ్మీర్ ఆర్థిక మంత్రి శ్రీ డి డి ఠాకూర్ నిన్న పేర్కొన్నారు.

సహకారంపై జరిగే సమావేశానికి హాజరయ్యేందుకు తిరువనంతపురం వెళుతూ శ్రీ ఠాకూర్ వేడిక్కన తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ యం. జి. రామచంద్రన్‌తో చర్చలు జరిపారు.

అనంతరం, శ్రీ ఠాకూర్ విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్ర స్వయం ప్రతిపత్తి సమస్యపై చర్చలు యిప్పటికే ప్రారంభమయ్యాయని, ఆ డిమాండ్ ఫెడరల్ వ్యవస్థను దెబ్బతీయదని పేర్కొన్నారు.

ఈ సమస్యపై త్వరలో సదస్సు జరుగుతుందని, ఈ సదస్సులో శ్రీ జయప్రకాశ్ నారాయణ్ కూడా ప్రసంగిస్తారని ఆయన తెలిపారు.

తన ప్రభుత్వం "ప్రజాభద్రత ఆర్డినెన్సు"ను ప్రకటించడానికి దారితీసిన పూర్వాపరాలను ఆయన వివరించారు. భద్రతతోపాటు మతపరమైన, ప్రాంతీయ సామరస్యం కొనసాగేట్లు రాష్ట్ర ప్రభుత్వం చూడాల్సివుందని ఆయన తెలిపారు.

అవసరమయిన రక్షణను కల్పించడం జరిగిందని, రాజకీయ ప్రయోజనాలకు ఈ ఆర్డినెన్సును రాష్ట్రం వినియోగించబోదని ఆయన పేర్కొన్నారు.

తమిళనాడు పర్యటనకు షేక్ అబ్దుల్లాకు ఆహ్వానం

తమిళనాడులో పర్యటించ వలసిందిగా కోరుతూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ యం. జి. రామచంద్రన్ జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ షేక్ అబ్దుల్లాను ఆహ్వానించారు.

20 మంది సభ్యులు గల తమిళనాడు శాసనసభ కమిటీ నిన్న శ్రీనగర్‌లో శ్రీ అబ్దుల్లాను కలుసుకుని పై ఆహ్వానం అందజేసింది.

డిప్యూటీ స్పీకర్ శ్రీ తిరునవుక్కరసు నాయకత్వాన లెజిస్లేటివ్ అష్యూరెన్సుల కమిటీ తమిళనాడు ప్రజల శుభాకాంక్షలు తెలిపినట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రకటన నేడు తెలిపింది.

త్వరలోనే రైల్వేబోర్డు పునర్వ్యవస్థీకరణ చర్యలు

న్యూఢిల్లీ, నవంబరు 16

రైల్వే బోర్డు పునర్వ్యవస్థీకరణ, అధికారాలను తగ్గించడానికి సంబంధించి త్వరలోనే పార్లమెంటులో ప్రకటన చేయడం జరుగుతుందని రైల్వేమంత్రి శ్రీ మధుదండవతే నేడు రాజ్యసభలో తెలిపారు.

ఇటీవల జరిగిన ప్రమాదాలపై జరిగిన చర్చలకు సమాధానమిస్తూ ఆయన పై విషయం తెలిపారు.

పునర్వ్యవస్థీకరణ, అధికారాల తగ్గింపు ప్రతిపాదనలు రైల్వే సర్వీసు, పరిపాలనా సామర్థ్యాన్ని పెంపు చేయడానికి ఉద్దేశించబడ్డాయని ఆయన పేర్కొన్నారు.

దీనికి సంబంధించిన అన్ని వర్గాలకు యిప్పటికే తుదిరూప మివ్వడం జరిగిందని, ఈ సమావేశంలోనే వాటిని ప్రకటించటం జరుగుతుందని ఆయన తెలిపారు.

భవిష్యత్తులో సుదూర ప్రయాణం చేసే రైళ్ళలో అగడాలు వుండవని, రెండవ తరగతి భోగీలపైనే ప్రయాణీకులకు మొదటి తరగతి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని శ్రీ దండవతే తెలిపారు.

ప్రమాదాల నివారణకు అనేక దిశలలో అధికారులను పునర్వ్యవస్థీకరించడానికి తన మంత్రిత్వశాఖ ఉత్తర్వులు జారీ చేసిందని, దీనివల్ల మానవ వైఫల్యాలవల్ల ప్రమాదాలు జరగకుండా అధికారులు అప్రమత్తంగా వుండటానికి వీలు కలుగుతుందని ఆయన తెలిపారు.

మానవ వైఫల్యాలవల్ల జరిగే ప్రమాదాలు తగ్గించడానికి అనేక చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు.

వైద్యోద్యోగులచే హక్కుల దినం పాటింపు

విజయవాడ, నవంబరు 16

అఖిలభారత మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ జాతీయ కోఆర్డినేషన్ కమిటీ పిలుపుపై విజయవాడ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ నేడు ట్రేడ్ యూనియన్ హక్కుల దినాన్ని పాటించింది.

పారిశ్రామిక వివాదాల చట్టానికి కేంద్ర ప్రభుత్వం తేనున్న మార్పులలో "పరిశ్రమ" అన్న నిర్వచనంలో హాస్పిటల్‌కూడా చేర్చాలని డిమాండ్ చేస్తూ ప్రదర్శన జరిపారు. అనంతరం బ్రాంచి అధ్యక్షులు శ్రీ పిల్లంకి సుబ్బారావు అధ్యక్షతన సభ జరిగింది. ఉపాధ్యక్షులు శ్రీ బి పాపారావు, కార్యదర్శి శ్రీ బి గురుమూర్తి, సహాయ కార్యదర్శి శ్రీ కె యస్. యస్. రాజు ప్రసంగించారు.

రాజ్యాంగ సవరణలపై సి. పి. పి. సమీక్ష

న్యూఢిల్లీ, నవంబరు 17

రాజ్యాంగ సవరణపై జనతా ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ (సి.పి.పి) సమీక్షను నిన్న ప్రారంభించింది.

డా. సయ్యిద్ మొహమ్మద్, శ్రీ విఠల్ గాడ్గిల్ తయారుచేసిన దానిపై ఆధారంగా ఈ రోజంతా చర్చలు జరపవచ్చునని భావించబడుతోంది.

కాంగ్రెస్ ముందున్న వివిధ ప్రతిపాదనలపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ, కార్యవర్గం రెండు చర్చలు జరుపుతున్నది.

రాజ్యసభలో రాజ్యాంగ సవరణల ఆమోదానికి కాంగ్రెస్‌పార్టీ తోడ్పాటు చాలా కీలకమైంది.

భారత్‌కు రు.96కోట్ల ఐ.డి.ఎ.రుణం

న్యూఢిల్లీ, నవంబరు 17

రు. 194 కోట్ల వ్యయం అంచనాతో అమలు జరుపుతున్న ఆహారధాన్యాలను నిల్వ చేసే రెండవ పథకానికి గాను భారత్‌కు ప్రపంచ బ్యాంకు అనుబంధ సంస్థ అంతర్జాతీయ అభివృద్ధి సంఘం (ఐ డి ఎ) రు 96 కోట్ల మేరకు రుణాన్ని మంజూరు చేస్తుంది.

ఆహారధాన్యాలను నిల్వచేసే శక్తిని పెంచడానికి పంపిణీని మెరుగుపరచడానికి ఉద్దేశించిన ఈ పథకంలో 16 రాష్ట్రాలలో 30 లక్షల టన్నుల మేరకు అదనంగా ఆహారధాన్యాల నిల్వచేసే సౌకర్యాలు కల్పించడం, ఆరు గ్రామీణ ధాన్యసేకరణ కేంద్రాలు తెరవడం, పథకానికి శిక్షణ వగైరాలున్నాయని ఒక ప్రపంచ బ్యాంకు ప్రకటన తెలిపింది. ఈ పథకం 1981 నాటికి పూర్తి కావాల్సి వుంది.

తగినంత నిల్వచేసుకునే సౌకర్యాలు లేక భారత్ ఆహారధాన్యాల విషయంలో నష్టపోతూందని సమర్థవంతమైన నిల్వచేసే ఏర్పాట్లు రవాణా సౌకర్యాలు కల్పించడం అవసరమని ప్రపంచ బ్యాంకు ప్రకటన పేర్కొంది.

భారత ప్రభుత్వానికి ఐ డి ఏ ఇచ్చే యీ రుణం కాలపరిమితి 50 సంవత్సరాలు, యీ రుణంపై వడ్డీ వుండదు. రుణాన్ని 20 ఏళ్ళలో చెల్లించే షరతుతో తిరిగి భారత ఆహారసంస్థ (ఎఫ్. సి. ఐ) కి యిస్తారు.

ధనం, జ్ఞానార్జనకు అందరికీ స్వేచ్ఛ

శ్రీ మొరార్జీ భావన

న్యూఢిల్లీ, నవంబరు 17

"ఎవరయినా ఎంతయినా సంపాయించుకోవచ్చు. ఎవరు ఎంతైనా జ్ఞానార్జన చేయవచ్చు. ప్రభుత్వం పాలించవచ్చు. కాని దీనికి ఇతరులను వాడుకోవచ్చునని ప్రజలు భావించరాదు" అని ప్రధాని శ్రీ మొరార్జీ అన్నారు.

సకల మానవ సమాజానికి ధర్మకర్తగా ప్రవర్తించాలని "జాకీర్ హుసేన్ స్మారక ప్రసంగం"లో నిన్న యిక్కడ ఆయన తెలిపారు.

పరిపాలకులు నుండే ధర్మకర్తృత్వం ప్రారంభం కావాలి. అధికారం దుర్వినియోగమయితే దేశానికి చేటు తప్పదన్నారు. అధికార కేంద్రీకరణ నియంతృత్వానికి దారితీస్తుంది. కనుక అన్ని స్థాయిల్లో వికేంద్రీకరణ అవసరం.

ఆర్థిక వ్యవస్థలో పొదుపు అవసరం. అందరూ కోరికలను అతిగా పెంచుకోరాదు. సంపన్న దేశాల ఆర్థిక వ్యవస్థలో దురాశ ఎక్కువైంది అన్నారు.

లేఖలు

గన్నవరం పోస్టాఫీసు భవనం పట్టణం మధ్యలో నిర్మించాలి

మహాశయా,

12వేల జనాభాగలిగి తాలూకాకేంద్రంగా వుండి దినదినం పెరుగుతున్న పట్టణం గన్నవరం. ఈ పట్టణంలో పోస్టల్ డిపార్టుమెంటువారు టెలిఫోన్ ఎక్స్ఛేంజి భవనాన్ని పట్టణ మధ్యలో నిర్మించటం హర్షదాయకంగా వున్నా ప్రజలందరికీ నిత్యావసరంగా వుండే పోస్టాఫీసుభవనాన్ని ఎక్కడో ఊరిబయట ట్రంక్‌రోడ్‌కు ఒక కిలో మీటరు దూరంగా నిర్మించటానికి పూనుకోవటం దూరదృష్టి లోపం.

పోస్టాఫీసు భవన నిర్మాణానికి మూడు లక్షల రూపాయిలు వ్యయం చేస్తున్న అధికారులు పట్టణ ప్రజలందరికీ అందుబాటులో వుండునట్లు ట్రంక్‌రోడ్‌కు దగ్గరలో ఇరవై వేల రూపాయిలతో స్థలాన్ని సేకరించడం సులభం సాధ్యం. అన్ని కార్యాలయాలకు పట్టణ ప్రజలందరికీ అందుబాటులో వుండటమే గాక పోస్టల్ శాఖ దిన వారీ ఖర్చు ఎంతో కలిసివస్తుంది. రాబడి పెరుగుతుంది.

గాన తంతి తపాలా శాఖవారు వెంటనే ఈ విషయాన్ని పరిశీలించి వారి నిర్వహణ వ్యయం తగ్గించుకొని రాబడి పెంచుకోవటానికి, ప్రజలందరికీ అందుబాటులో వుండటానికి వీలుగా ట్రంకు రోడ్డు దగ్గరలో మరొక స్థలాన్ని వెంటనే సేకరించి పోస్టాఫీసు భవనాన్ని నిర్మించాలనికోరుచున్నాము.

ఇట్లు,
భాషా సుభాన్
ఉప సర్పంచ్, గ్రామ పంచాయితీ.
గన్నవరం

లెక్చరర్ల నియామకానికై విజ్ఞప్తి

మహాశయా!

గత జూలై నెలలో జమ్మలమడుగు పరీక్ష కేంద్రంలో జరిగిన కొన్ని అవాంఛనీయ సంఘటనల కారణంగా పరీక్షల పర్యవేక్షణ అధికారులుగా వెళ్ళినవారు పోరుమామిళ్ళ ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్లు కొంతమందిని సస్పెండ్ చేశారు. ఈ ఘటన జరిగి మూడు మాసాలు గడిచినప్పటికి ఇంతవరకు వారి స్థానంలో లెక్చరర్లను ప్రభుత్వం నియమించలేదు. పరీక్షలు దగ్గర పడుతున్నవి. పాఠాలు చెప్పేవారు లేరు. ఫలితంగా విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. వేసవి సెలవుల అనంతరం ఇంతవరకు ఒక్క ప్రాక్టికల్‌కూడా జరగలేదంటే అతిశయోక్తి కాదు.

సస్పెండ్ అయిన టీచర్లు కొంతకాలం తరగతులకు హాజరయ్యారు. అయితేపాఠాలు మాత్రం చెప్పలేదు.

ఈ పరిస్థితులలో విద్యార్థులు ఎంతో ఆందోళన చెందుతున్నారు.

అందుచేత ప్రభుత్వం వెంటనే ఈ విషయాన్ని గమనించి లెక్చరర్లను నియమించాలని కళాశాల విద్యార్థులమైన మేము కోరుతున్నాం. లేకపోయినట్లయితే ప్రత్యక్ష కార్యాచరణను చేపట్టవలసి వస్తుందని అందుకు పూర్తిగా ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వుంటుందని తెలియజేస్తున్నాం.

ఇట్లు
విద్యార్థి బృందం
పోరుమామిళ్ళ

అవనిగడ్డ నుండి తిరుపతికి ఆర్.టి.సి. బస్సు అవశ్యకత

మహాశయా,

కృష్ణాజిల్లాతాలూకాలలోకెల్ల పెద్దతాలూకా దివి తాలూకా. అవనిగడ్డ గ్రామం దివి తాలూకా కేంద్రం. అవనిగడ్డనుండి హైదరాబాద్‌కు బస్సు సౌకర్యము గలదు కాని అవనిగడ్డ నుండి తిరుపతికి వెళ్ళు యాత్రికులకు బస్సు సౌకర్యము లేదు.

అవనిగడ్డ సమితిలో సుమారు డెబ్బది గ్రామాలు కలవు. ఈ పరిసర గ్రామాల ప్రజలు తిరుపతి దేవస్థానమునకు వెళ్ళవలయునన్న అటు మచిలీపట్నంగాని, ఇటు విజయవాడగాని వెళ్ళవలసినదే.

కొన్ని లక్షలమంది ప్రజల సౌకర్యం దృష్ట్యా అవనిగడ్డనుండి తిరుపతి వెళ్లుటకు బస్సు సౌకర్యమును కల్పించవలసినదిగా ఆర్ టి. సి. ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేయుచున్నాను.

ఇట్లు,
మండలి వెంకటరంగారావు,
ఉపాధ్యక్షులు, హోమియోపతిక్ కల్చరల్ అసోసియేషన్, ఉయ్యూరు.

బెంగాల్‌లో సినిమా పోస్టర్ సెన్సార్ కమిటి

కలకత్తా, నవంబరు 17

పశ్చిమబెంగాల్ ప్రభుత్వం సినిమా పోస్టర్ సెన్సార్ కమిటీని ఏర్పాటు చేసినట్లు శ్రీ బుద్ధదేవ్ భట్టాచార్య నిన్న ఇక్కడ పత్రికలవారికి తెలిపారు.

పగలు కూడా సూపర్ బజార్ మెడికల్ యూనిట్

విజయవాడ, నవంబరు 16

సూర్యారావుపేట రామచంద్రరావుపేటలో రాత్రిపూట పనిచేస్తున్న మెడికల్‌యూనిట్ పగలు పూట కూడా పనిచేస్తున్నదని విజయకృష్ణ సూపర్ బజార్ మానేజింగు డైరక్టరు శ్రీ కె. సూర్యారావు ఒక ప్రకటనలో తెలిపారు.

రు. లక్ష అమ్మకం

ఈ దీపావళికి దాదాపు లక్ష రూపాయల విలువైన మందుగుండు సామగ్రిని అమ్మినట్లు ఆయన తెలిపారు.

25 ఏళ్ళక్రితం-నేడు

విశాలాంధ్ర

మంగళవారం, నవం 18, 1952

నందికొండ సమస్యపై ఆంధ్రులలో అభిప్రాయ భేదం లేదు

శ్రీ సంజీవరెడ్డి స్పష్టీకరణ

జగ్గయ్యపేట, నవంబరు 16

తెలుగుదేశంలోనే ప్రవహించే నదులలోని ప్రతి నీటిచుక్కా ఆంధ్రలోనే వినియోగించాలి. ఇది సామాన్య న్యాయం. ప్రజాభిప్రాయం దృఢంగా వున్నప్పుడు కృష్ణా జలాలను దక్షిణాదికి తరలించడం ఎవరితరంకాదు అంటూ నేడిక్కడ జరిగిన నందికొండ ప్రాజక్టు మహాసభలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు తమ అధ్యక్షోపన్యాసంలో ఉద్ఘాటించారు.

తంజావూరు కౌల్దార్ల బిల్లు

శ్రీ చండ్ర రాజేశ్వరరావు సూచన

మద్రాసు, నవంబరు 17

తంజావూరు కౌలుదార్ల చట్టాన్ని యథాతథంగా ఆంధ్రదేశానికి వర్తింపచేసినందువల్ల ఎక్కువ ప్రయోజనం వుండదు. దానిలో తగు మార్పులుచేసి ఆంధ్ర ప్రాంతాలకు కూడా వర్తింపచేయాలి అని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ చండ్ర రాజేశ్వరరావుగారు యీవేళ మద్రాసు కౌన్సిల్‌లో ప్రసంగిస్తూ స్పష్టం చేశారు.



డొంకరాయివద్ద సంభవించిన లారీప్రమాదంలో మృతులు. వారి స్నేహితులను ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, ఎక్సైజ్ మంత్రి శ్రీ రాజారాం పరామర్శించిన దృశ్యం.

ఇటీవల గౌహతిలో జరిగిన అయిదవ జాతీయ జూనియర్ కబాడీ పోటీలలో గెలుపొందిన ఆంధ్రా జట్టు: కూర్చున్నవారు, (ఎడమనుండి కుడికి) వై. భగవాన్‌దాస్ (కోచ్) జి ప్రభాకరరావు (కార్యదర్శి) యం. సాంబయ్య (మేనేజర్) కె. రామకృష్ణ (కెప్టెన్). నిలబడినవారు (ఎడమనుండి కుడికి) ప్రావిన్స్, కె నాగేశ్వరరావు యం. ఉమాశంకర్‌బాబు, వై రవీంద్రుడు, కె వేణుగోపాలరావు, సి. హెచ్. పద్మరాజు, వి.వి. రమణమూర్తి, పి ఎస్ ఎన్. వర్మ, ముజీ సిహెచ్ ఎస్. ఆర్. ప్రసాద్.

భారత్ క్రికెట్ జట్టు గెలుపు

సిడ్నీ, నవంబరు 17

ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్న భారత క్రికెట్ జట్టుమరో గెలుపుసాధించింది నిన్న గ్రిఫెత్‌లో జరిగిన ఒకరోజు పోటీలో దక్షిణ న్యూసౌత్ వేల్స్ జట్టును భారత్ జట్టు ఏడు వికెట్ల తేడాతో ఓడించింది.

న్యూసౌత్ వేల్స్ జట్టు ఏడు వికెట్లకు 128 పరుగులుచేసి డిక్లేర్ చేసింది. భారత జట్టు మూడు వికెట్లకు 140 పరుగులు చేసింది భారత జట్టులోని సురేందర్ అమరనాథ్ 58 నాటౌట్ విశ్వనాథ్ 40 పరుగులు చేశారు.

పాక్ కబాడీ జట్టుకు ప్రభుత్వ అనుమతి

చండీఘర్, నవంబరు 17

వచ్చేడిసెంబరు చివరివారంలో అమృతసర్‌లోజరుగనున్న ఉత్సవాలలోపాల్గొనడానికి పాకిస్తాన్ కబాడీ జట్టుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి యిచ్చింది

పాక్ జట్టు అమృతసర్‌లో జరిగే మ్యాచ్ లతో బాటు జలంధర్ లూధియానా, రాష్ట్రంలోని యితర ప్రాంతాలలో జరిగే ఎగ్జిబిషన్ మ్యాచ్‌లలో కూడా పాల్గొంటుందని పంజాబ్ క్రీడల మంత్రి శ్రీ సుఖదేవ్‌సింగ్ ధిల్లాన్ యిక్కడ వెల్లడించారు.

పాకిస్తాన్ హాకీ జట్టుకు కూడా త్వరలో అనుమతి యివ్వవలసిందిగా రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని కోరినట్లు ఆయన తెలిపారు.

కాకినాడలో పోలీసుల క్రీడా ఉత్సవాలు

కాకినాడ, నవంబరు 16

కాకినాడలో వార్షిక పోలీసుల క్రీడా ఉత్సవాలు యిటీవల యిక్కడ పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సభలో కలెక్టర్ శ్రీ ఎస్ నారాయణన్ ప్రసంగిస్తూ క్రీడలను ప్రోత్సహించడానికి ప్రత్యేక కృషి చేయాలన్నారు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీఅనంతశయనరెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీమతి గిరిజా అనంతశయనరెడ్డి విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. అదనపు పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎ. వెంకటరావు స్వాగతం చెప్పారు

సివిల్ పోలీసుల వ్యక్తిగత ఛాంపియన్ షిప్‌ను శ్రీ బాషా, సాయుధ రిజర్వ్ దళాల వ్యక్తిగత ఛాంపియన్ షిప్‌ను శ్రీ డి. రామచంద్రరావులు గెలుచుకున్నారు. సివిల్ పోలీసు టీమ్ ఛాంపియన్ షిప్‌ను రాజమండ్రి సబ్ డివిజన్, సాయుధరిజర్వ్ టీమ్ ఛాంపియన్ షిప్‌ను రాజమండ్రి మొబైల్ రిజర్వ్ పోలీసు జట్టు గెలుచుకున్నాయి

పి అండ్ టి ఇంటర్ డివిజనల్ అథ్లెటిక్ పోటీలు

కాకినాడలో ఈ నెల 4 నుండి 6 వరకు పి అండ్ టి ఇంటర్ డివిజనల్ అథ్లెటిక్, సాంస్కృతిక పోటీలు జరిగాయి ఈ పోటీలలో శ్రీకాకుళం, విశాఖపట్నం తూర్పుగోదావరి జిల్లాకు చెందిన దాదాపు 250 మంది అధికారులు పాల్గొన్నారు.

కాకినాడ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టరు యం. ఆర్ శర్మ గెలుపొందినవారికి బహుమతులు పంచిపెట్టారు.

ఒంగోలులో పోలీసు క్రీడోత్సవాలు

ఒంగోలు నవంబరు 16

ప్రకాశంజిల్లా పోలీసు క్రీడల వారోత్సవాలతో పాటు ఆంధ్రప్రదేశ్ అవతరణ 21వ వార్షికోత్సవ దినం ఈనెల 12న జరిగింది "పోలీసులు- ప్రజా సంబంధాలు" అన్న విషయంపై సదస్సు ఏర్పాటుచేశారు సదస్సుకు జిల్లా జడ్జి శ్రీ జి. రాధాకృష్ణారావు అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సమాజంలో పోలీసుల పాత్ర ప్రముఖమైందని, మంచి సంస్థగా రూపొందేందుకుగాను ప్రజలనుండి విమర్శలను, ఆహ్వానించాలని ఆయన అన్నారు. నేర పరిశోధన త్వరితంగా సమర్థవంతంగా జరగాలని, ఆధారాలను తెలిపేందుకు ప్రజలు వెనుకాడవద్దని విజ్ఞప్తి చేస్తూ పోలీసు శాఖకు కలిగించే సౌకర్యాలపట్ల అసంతృప్తి వెలిబుచ్చారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ వైద్యనాథ అయ్యర్ ప్రసంగిస్తూ పోలీసు, రెవిన్యూ శాఖలు నిత్య జీవిత రాష్ట్ర పరిపాలన క్రమంలో ప్రముఖపాత్రవహిస్తున్నాయన్నారు. నేరాలు పెరిగిపోతున్నాయని, వాటిని అరికట్టేందుకు ప్రజల సహకారాన్ని ఆయన అర్థించారు. డాక్టర్ రామానంద శాస్త్రి శ్రీ కె. అంకబాబు సదస్సులో పాల్గొన్నారు. ఎస్. పి. ప్రశాంతకుమార్ వందన సమర్పణ చేశారు. (వి. వి.)

గుంటూరుజిల్లా క్రీడాకారులకు సన్మానం

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, నవంబరు 17

8 వ అఖిలభారత గ్రామీణ ఆటలపోటీలు అక్టోబరు 29 నుండి నవంబరు 2 వరకు ఢిల్లీలో జరిగినవి. ఈ సందర్భంగా బాస్కెట్ బాల్, బాలుర స్త్రీల విభాగాలలోనూ అథెలెటిక్స్ బాలుర, బాలికల విభాగములలో విజయం సాధించిన గుంటూరుజిల్లా క్రీడాకారులను ఈ నెల 9 వ తేదీన జిల్లా స్పోర్ట్సు కౌన్సిల్ ఆధ్వర్యమున అభినందనసభ గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో జరిగింది.

జిల్లా స్పోర్ట్సు కౌన్సిల్ అధ్యక్షులు జిల్లా కలెక్టరు శ్రీ జి. ఆర్. కమలనాథన్ అధ్యక్షత వహించారు

జిల్లా విద్యాశాఖాధికారి స్పోర్ట్సు కౌన్సిల్ గౌరవ కార్యదర్శి ప్రసంగించారు.

అథెలెటిక్స్ కోచ్ శ్రీ యం. రంగారావు విజయం సాధించిన క్రీడాకారులు, క్రీడాకారిణులను పరిచయంచేశారు.

ఈ క్రీడాకారులు క్రీడాకారిణీలకు జె కె ప్లాస్టిక్స్ కంపెనీ ప్రొప్రయిటర్ శ్రీ జె కిషోరు బాబు 1116 రూపాయల విరాళ మిచ్చారు.

శ్రీ రాజశేఖరరెడ్డి జె కె. సి కళాశాల గుంటూరు విద్యార్థి బాస్కెట్ బాల్ బాలురవిభాగంలో స్వర్ణపతకం గెలుచుకున్నారు. అదే కళాశాలకు చెందినవిద్యార్థినిలు కుమారి శారద, కుమారి భవాని, కుమారి వెంకటరత్నమాంబలు బాస్కెట్ బాల్ బాలికల విభాగంలో విజయంసాధించి రజితపతకములను గెలుపొందారు. అథెలెటిక్స్‌లో అయోలా పబ్లిక్ స్కూలు విద్యార్థి శ్రీ కె. శంకర్రావు 100. 200 మీటర్ల పరుగుపందెంలో 2 రజితపతకములు సంపాదించారు.

బాలికల విభాగంలో పేరేచర్ల హైస్కూలు విద్యార్థిని కుమారి ఎ హెచ్. విజయలక్ష్మి హైజంప్‌లో ద్వితీయ స్థానం సంపాదించి నూతన రికార్డు ఏర్పరచి రజిత పతకాన్ని సంపాదించారు.

కుమారి కె సుగుణ 300 మీటర్లపరుగు పందెంలో 3 వ స్థానములో ఎన్నికై కాంస్య పతకాన్ని, 4×400 మీటర్ల రిలే పరుగు పందెంలో కాంస్యపతకాన్ని సంపాదించారు.

గుంటూరుజిల్లా స్పోర్ట్సు కౌన్సిల్ కార్యదర్శి శ్రీ జి గోపీచంద్ వందన సమర్పణ కావించారు.

ప్రెస్ క్లబ్ అధ్వర్యాన డిసెంబరు 6నుండి పోటీలు

విజయవాడ, నవంబర్ 16

విజయవాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యాన విజయవాడలోని పత్రికలలో పనిచేసే ఉద్యోగుల క్రీడల పోటీలు అనివార్య కారణాలవల్ల వాయిదా పడాయి. ఈ పోటీలు తిరిగి డిసెంబరు 6 వ తేదీ నుండి ప్రారంభమవుతాయి. పాల్గొనదలచిన వారు ఈ నెల 30 వరకు ఎంట్రీలను పంపవచ్చు.

జనతాపార్టీ ఆర్థిక విధానంపై కమ్యూనిస్టుపార్టీ నిశిత విమర్శ

[1 వ పేజీ తరువాయి]

యిర్వేస్ని ప్రకటించారు ఈ పది సంవత్సరాల కాలంలో నిరుద్యోగులంతా ఏమి చేయాలి.

నిరుద్యోగ నిర్మూలనకు సూచనలు

ఇదంతా తీవ్రంగా అమలు జరిపేందుకే ఉద్దేశింపబడిందా అని నాకు తీవ్రమైన సందేహం కలుగుతున్నది. ఎవరైనా గడియారాన్ని వెనక్కు తిప్పగలరా. గుత్త పెట్టుబడిదారి సంస్థలను రద్దుపరచడం పెద్ద యెత్తున దేశాన్ని పారిశ్రామిక వంతమొనర్చేసంధానాను కొనసాగించడం, సోషలిస్టు దేశాలతో పలే వినిమయ సరుకులు ఉత్పత్తి సరుకులకు, దేశీయ మార్కెటు విస్తృత మయేందుకు వీలుగా ప్రజల జీవన ప్రమాణాలను అభివృద్ధి పరచడం నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ఉత్తమ మార్గం

భూసంస్కరణల అమలు ఆవశ్యకత

గ్రామీణ పేదల సమస్యల విషయంలో, భూసంస్కరణల చట్టాలను చిత్తశుద్ధితో అమలు జరపనిదే, వారి పరిస్థితి బాగుపడదు భూ సంస్కరణలను మూడు సంవత్సరాలలో అమలు జరుపుతామనీ, రికార్డులు పూర్తి చెయ్యడానికి రెండు సంవత్సరాలు, భూ సంస్కరణల అమలుకు ఒక్క సంవత్సరం పడుతుందని జనతా పార్టీ ఆర్థిక విధాన ప్రకటనలో తెలియజేశారు. గ్రామీణపేదలు తమ సంఘటిత ఉద్యమాలద్వారా సాధించుకున్న భూములు, తదితర ప్రయోజనాలను యీ కాలంలో తీవ్ర నిరంకుశంగా తయారైన భూస్వాములు లాగివేసు కుంటున్న విషయం సభ్యులకు విదితమే ఈ పరిస్థితుల్లో జనతా పార్టీ ప్రతిపాదన భూసంస్కరణల సమస్యను పక్కదారి పట్టించేందుకు చివరకు భూసంస్కరణలకు స్వస్తి చెప్పేందుకు మాత్రమే తోడ్పడుతుంది.

బూటకపు కేటాయింపు

తమ విధానంలో వ్యవసాయాభివృద్ధి కీలక సమస్యలనీ, ప్రణాళికా వ్యయంలో 40 శాతం వ్యవసాయం అభివృద్ధికి కేటాయింపబడుతుందనీ జనతా పార్టీ విధాన ప్రకటనలో తెలియజేసింది. రైతాంగాన్ని మభ్య పెట్టేందుకు ప్రదర్శించే అంకెల గారడీతప్ప యిది మరేమీ కాదని స్పష్టంగా ప్రకటించవలసి వుంది వాస్తవానికి గ్రామీణ ప్రాంతాలలో విద్యుచ్ఛక్తి, రోడ్ల అభివృద్ధికి అయ్యే వ్యయాన్ని కూడా వ్యవసాయాభివృద్ధికై కేటాయించిన మొత్తంలో చేర్చారు. కాంగ్రెస్ పరిపాలనలో జరిగినట్లుగానే, యీ విధానంవల్ల, భూస్వాములు, కులక్‌లు మాత్రమే లాభపడతారు తప్ప, సామాన్య రైతాంగానికి దీని వల్ల ఎట్టి ప్రయోజనం కలగదన్నది వాస్తవం

ప్రణాళికకు రూపాయి వనరులు పెంచే విషయంలో నిర్దిష్టంగా ఏమీ చెప్పలేదు. వాస్తవంలో, మన ఆర్థికాభివృద్ధిలో పెద్ద యిబ్బంది కరమయిన అంశాలలో యిది ఒకటి అందువల్ల ఎక్కువగా వున్న విదేశీమారకం నిధులను మనంవినియోగించుకోలేకపోతున్నాం అందుకు ప్రభుత్వ రంగ ఆర్థిక సంస్థల వనరులను సేకరించడంద్వారా వాటి డబ్బుపూర్తిగా వినియోగించుకోవడం ద్వారా గ్రామ పట్టణ ప్రాంతాల ధనికులపై పన్నులు విధించడం ద్వారాను వనరులను సేకరించవలసి వుంది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలవలెనే, జనతా ప్రభుత్వం కూడా ఆ ధనికవర్గాలపైపన్నులు విధించేందుకు అంగీకరించదు. గతకాంగ్రెస్ ప్రభుత్వాలవలెనే జనతా ప్రభుత్వం కూడా సామాన్య ప్రజలపైనే భారం వెయ్యాలని తలపోస్తుంది

తుది విశ్లేషణలో, ఏఅభివృద్ధికర చర్యలు అమలుజరపాలన్నా రాజకీయ అధికారంపై అది ఆధారపడి వుంటుంది అభివృద్ధి విరోధక స్వార్థపరశక్తుల ఒత్తిడులకు ఎక్కువగా లొంగుబాటు ప్రదర్శించే జనతాపార్టీ ప్రభుత్వం, ఆర్థికవిధాన ప్రకటనలో ప్రకటించిన అంతంత మాత్రపు ప్రజానుకూల చర్యలను కూడా అమలు జరుపుతుందను కోవడం సందేహాస్పదమే. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మన అనుభవం అది. జనతా ప్రభుత్వ హయాంలో కూడా అనుభవం దానికి భిన్నంగా వుండబోదు.

ప్రజా కవి మఖ్దూం 70 వ జన్మదినోత్సవానికి రాజధాని సన్నాహాలు

హైదరాబాద్, నవంబర్ 17

ప్రజాకవి కీ॥ శే॥ మఖ్దూం మొహియుద్దీన్ 70 వ జన్మదినోత్సవాలను (1978 ఫిబ్రవరి 4) పెద్దయెత్తున జరిపేందుకు రాజధాని పౌరులు సన్నాహాలు జరుపుతున్నారు

హైదరాబాద్ పౌరులసమావేశం మంగళవారం ఉర్దూ హాలులో శ్రీ గోపాలరావు ఎక్బోటె అధ్యక్షతనజరిగింది

"మఖ్దూం 70వ జన్మదినోత్సవ కమిటీ" అధ్యక్షులుగా శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా శ్రీ గోపాలరావు ఎక్బోటె ఎన్నికయ్యారు. కోశాధికారి శ్రీరమేష్ లాహోటీ, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ రాజ్ బహదూర్ గౌడ్, శ్రీ కె ఎల్. మహేంద్ర.

ఉపాధ్యక్షులలో వివిధ రంగాలకు చెందిన పుర ప్రముఖులున్నారు

ఫిబ్రవరి 4 వ తేదీన బహిరంగసభ, రాత్రి సాంస్కృతిక ఉత్సవం జరుగుతాయి, 5 వ తేదీన సాహిత్య సమ్మేళనం, ముషాయిరా నిర్వహిస్తారు.

శ్రీ పి నరసారెడ్డి అధ్యక్షతన, శ్రీ రమేష్‌లాహోటీ కన్వీనర్‌గా సావనీర్ కమిటీ ఏర్పడింది.

సెమినార్ కమిటీకి డాక్టర్ పి. నారాయణ రెడ్డి అధ్యక్షులు, డాక్టర్ హాస్నేన్ షహీద్ కన్వీనర్

మఖ్దూం స్మారక సంచికకు సంపాదక వర్గం డాక్టర్ సయ్యద్ అలమ్ ఖుంద్‌మీరీ. డాక్టర్ పూనమ్‌చంద్ సనోడియా డాక్టర్ దాశరధి రంగాచార్య, శ్రీమతి ఫాతిమా ఆలం అలీఖాన్.

సాంస్కృతిక సంఘం ఛైర్మన్ శ్రీ బాదిత్ చంద్ అన్నా, కన్వీనర్ డాక్టర్ జీనత్ సజీదా.

ముషాయిరా కమిటీ ఛైర్మన్ శ్రీ ఆబిద్ అలీఖాన్, కన్వీనర్ శ్రీ అక్తర్ హసన్.

ఉర్దూ హాల్లో ఉండే మఖ్దూం జన్మదినోత్సవ కార్యాలయానికి ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాసలాహోటి ఆఫీసు ఇన్ ఛార్జి శ్రీ మహ్మద్ యూసఫ్.

గిరిజనుల సత్యాగ్రహం 9 వ రోజుకు చేరిక

చింతపల్లిలో

చింతపల్లి, నవంబరు 17

విశాఖజిల్లా చింతపల్లి తాలూకాఫీసు ముందు గిరిజనులు జరుపుతున్న సత్యాగ్రహం నిన్నటికి 9 వ రోజుకు చేరుకొన్నది.

ఈనెల 8 వ తేదీనుండి నిరాహారదీక్ష జరుపుతున్న తాలూకా గిరిజన రైతుసంఘం కార్యదర్శి శ్రీ సాగిన వీరన్న పడాల్ ప్రాణాన్ని కాపాడాలని నినాదాలు యిస్తూ రెండు వేల మంది గిరిజనులు సత్యాగ్రహ శిబిరానికి వచ్చారు

శ్రీ వీరన్నపడాల్ ఆరోగ్య పరిస్థితి క్షీణించి ప్రమాదకర పరిస్థితుల్లో వున్నారు.

శ్రీయుతులు కంకిపాటి రాజారావు, జాని యెర్ మల్లుపడాల్, సాగిన లక్ష్మణరావు, వీరన్నపడాల్‌ల నిరాహారదీక్ష నిన్నటికి 4 వ రోజుకు చేరుకుంది నిన్న మరో 5 గురు మహిళలు, 38 మంది పురుషులు నిరాహారదీక్షలో చేరారు

శాసన సభ్యులు, జిల్లా రైతుసంఘం ఉపాధ్యక్షులు శ్రీ పి. సన్యాసిరావు ఒక ప్రకటనలో శ్రీ వీరన్నపడాల్ ఆరోగ్య పరిస్థితి క్షీణిస్తున్నందున, ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

గిరిజనుల సమస్యలను వెంటనే పరిష్కరించుట ద్వారా శ్రీ వీరన్నపడాల్ ప్రాణాలను కాపాడాలని కోరుతూ చింతపల్లి సమితిలోని పలువురు సర్పంచ్‌లు విశాఖజిల్లా కలెక్టర్‌కు టెలిగ్రాంలు పంపారు.

అమెరికా బాటలో చైనా

అంతర్జాతీయ కార్మిక సంస్థనుండి వైదొలగాలని నిర్ణయం

జెనీవా, నవంబరు 16

ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థ అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐ ఎల్. ఓ) నుండి అమెరికా వైదొలగిన తర్వాత చైనా కూడా ఉపసంహరించుకోవాలని నిర్ణయించుకుంది. ఐ ఎల్. ఓ లో సభ్యత్వాన్ని తాత్కాలికంగా సస్పెండ్ చేసుకోవాలని సభ్యత్వ రుసుం బకాయిలు చెల్లించరాదని చైనా నిర్ణయించుకున్నట్లు గత శుక్రవారం ఇంటర్నేషనల్ లేబర్ ఆఫీస్ డైరెక్టర్ జనరల్ ఫ్రాన్సిస్ బ్లాంచర్డ్ ప్రకటించారు.

జార్జమిన్ నాయకత్వాన గల ఎ ఎఫ్ ఎల్ సి. ఐ ఓ మితవాదుల వత్తిడికి లొంగి ఐ ఎల్. ఓ. నుండి అమెరికా వైదొలగిన విషయం పాఠకులకు విదితమే. గత అనేక సంవత్సరాలుగా ఐ. ఎల్. ఓ కార్యక్రమాలను విధ్వంసం చేయడానికి అమెరికా ప్రతినిధులు చేయాల్సిందంతా చేశారు. అభివృద్ధి విరోధకవర్గాల ప్రయోజనాలకు అనుగుణమైన విధానాన్ని అనుసరించనందుకు, అమెరికా మాట విననందుకు అమెరికా ప్రతినిధులు ఐ ఎల్.ఓ పై దాడి చేశారు.

అమెరికా నడయించిన మార్గాన్నే నడుస్తున్న చైనాకూడా తను చెల్లించాల్సిన 98 లక్షల డాలర్ల సభ్యత్వ బకాయిలను చెల్లించలేదని ఐ ఎల్ ఓ అధికారి ఒకరు చెప్పారు. (పి.ఎన్.ఎస్)

ఎమిరైట్స్ మంత్రిని చంపిన వ్యక్తికి ఉరి

అబుదాబీ నవంబరు 16

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ విదేశాంగ సహాయ మంత్రిని గత నెలలో హత్యచేసిన వ్యక్తిని ఈరోజు ఉదయం ఉరితీశారు.

సమ్మెకు కార్మికులు సన్నద్ధమై వుండాలి

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ పిలుపు

సింగరేణి, నవంబర్ 17

1976-77 సంవత్సరానికి లాభ నష్టాలతో నిమిత్తం లేకుండా 8 33 శాతం బోనసు యివ్వాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఈ నెల 8 న మేనేజిమెంటుకు సమ్మె నోటీసు యిచ్చింది సమ్మె పిలుపు అందగానే దాని అమలుకు సిద్ధంగా వుండాలని కార్మికులకు విజ్ఞప్తి చేసింది.

కార్మికులకు ప్రోత్సాహ బోనసు యివ్వాలనీ, లాడీసు కార్మికులకు సౌకర్యాలు కల్పించాలనీ, కార్మికు లందరికీ తగిన సౌకర్యాలతో ఇండ్ల సౌకర్యం వుండాలని. 190.240 మస్టర్లు వున్న వారందరిని పర్మనెంటు చేయాలని, రు. 100 గల కార్మికులందరికి కేటగిరి ఒకటి యివ్వాలని, కార్మికుల పిల్లలకు ఉద్యోగ సౌకర్యాలు కల్పించాలని, 1976 ఏప్రిల్ 24 న జరిగిన ట్రేడ్స్‌మన్ అగ్రిమెంటు మార్చాలని, లారీ డ్రైవరకు కేటగిరి 6, ప్రోత్సాహక బోనస్ తదితర సౌకర్యాలు కల్పించాలని మైనింగు స్టాఫ్‌కు ఇంక్రిమెంట్లు, ఇతర సౌకర్యాలు కల్పించాలని. ఆసుపత్రిలోని కార్మికుల సమస్యలు పరిష్కరిస్తూ ఆసుపత్రిలో సౌకర్యాలు పెంచాలని. కార్మికు లందరికీ యూనిఫారం ఉచితంగా యివ్వాలని. అనుకూలించబట్టి బొగ్గు సప్లయి చేయాలని, సర్వేస్ కార్మికులందరికీ సిక్‌లీవు డబ్బు రూపేణా యివ్వాలని, రోజూ అప్పుతికి హాజరవటం మాన్పించాలని, క్లరికల్ స్టాఫ్, వాచ్ మెన్‌లు, ఓవర్ సీర్స్, డ్రాఫ్ట్స్‌మెన్, టెండరింగ్ ట్రామింగ్, పంపు డ్రైవర్లు, పెంటర్ వర్క్‌షాపు కార్మికులు, ఏరియల్ రోప్, సి. యస్. పి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని. డిస్‌మిస్, పని మానివేసిన కార్మికులను తిరిగి పనుల్లోకి తీసుకోవాలని, గ్రాట్యుటీ పేమెంటు నెలరోజులలోగా యివ్వాలని. 190 మస్టర్ల విధానం రద్దు చేయాలని మేనేజిమెంటుకు అందజేసిన నోటీసులో తెలిపింది.

ఈ డిమాండ్లను ఆమోదించనిచో సమ్మె వల్ల ఏర్పడే పరిస్థితికి మేనేజిమెంటుదే పూర్తి బాధ్యత అవుతుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. కొమరయ్య ఒక ప్రకటనలో తెలియచేశారు.

అనకాపల్లిలో మున్సిపల్ కార్మికుల రిలే నిరాహారదీక్ష

అనకాపల్లి, నవంబరు 17

తమ కోర్కెల సాధనకై అనకాపల్లి మున్సిపల్ కార్మికులు నిన్న రిలే నిరాహార దీక్ష ప్రారంభించారు. నిరాహారదీక్షలు మూడు రోజులు కొనసాగుతాయి.

ఆదనంగా పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని, కార్మికులకు అనుకూలమైన, సరైన ఉత్తర్వులు చేయాలని, కార్మికులకు పనిముట్లను సరఫరా చేయాలని మరికొన్ని డిమాండ్ల సాధనకై మున్సిపల్ కార్మికులు ఆందోళన చేస్తున్నారు.

తెలుపు ఆయింట్‌మెంట
బి-టెక్స్
తామర, దురద, మరుపులకు
బి-టెక్స్

రు 6000/- నగదు & బహుమతులు గెలవండి. ఎంట్రీఫీలేదు

74 గల నమూనా

11	26	23	14
21	16	17	20
18	19	22	15
24	13	12	25

మొదటి బహుమతి: 7రోజులు శ్రీనగర్‌కు రానుపోను విమానయానం. లేక 2500. నగదు 2 వ బహుమతి: (1) టేపు రికార్డరు. 3వ బహుమతి: 250 లేక ఎక్కువ. అమెరికన్ డిజైన్ చీరెలు లేక జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్ సగం ధరకే. 1, 2 బహుమతులు దేనికి సంబంధం లేని దానికి యివ్వబడును. మిగతా వాటికి 3వ బహుమతి ప్రమోటర్ల నిర్ణయమే చివరిది. ముగింపు29.11.77 నమూనాలోలాగా 16 గళ్ళకిని 10 నుండి 25 వరకు అంకెలలో ఒకటి ఒకసారి మాత్రమే ఉపయోగించి ఎటుకూడినా మొత్తం 70 వచ్చేటు పూర్తి చేయండి విజేతలకు తెలుపబడును. వారు ప్యాకింగ్ పి చెల్లించాలి. మొదట చేరిన ఎంట్రీకి 101 నగదు. ప్రమోటర్ల నిర్ణయమే చివరిది, చట్టబద్ధమైనది.

NAVEEN TEXTILES (V V)
1035, Manak Pura, New Delhi - 110005.

కీటకముల బారినుండి పంటల రక్షణకై రైతుల మొట్టమొదటి ఎంపిక.
"ఆల్‌టాక్స్" బ్రాండు
కీటక సంహారిణులు (పెస్టిసైడ్ ఫార్ములేషన్స్)

మీ పంట పూర్తిగా మీ ఇంటి చేర్చటానికి మేమిచ్చే అమోఘమైన సాధనం.
కార్బరిల్ 50% డబ్ల్యు.డి పి., డి డి టి. 50% డబ్ల్యు డి పి., బి ఎచ్ సి. 50% డబ్ల్యు.డి.పి. ఎన్‌డోసల్ఫాన్ 35 ఇ.సి., మలాథియాన్ 50 ఇ.సి. మున్నగునవి
alltox ఇండీక్స్
2, ఉద్యోగ నగర్, ఎస్. వి. రోడ్, గోరేగావ్ (పశ్చిమం), బొంబాయి-400062.
indo advertising/77/4/T
సంప్రదించండి: మెస్సర్స్ మహలక్ష్మి ఎంటర్‌ప్రైజెస్
26-1-90, ఓల్డ్ క్లబ్ రోడ్, కొత్తపేట, గుంటూరు-522001
ఫోన్స్. 22039, 24128

నాటకరంగ సేవలోనే కన్నుమూసిన ప్రముఖనటుడు బండారు రామారావు

ధనిశెట్టి సుబ్బారావు

(విశాలాంధ్ర విలేకరి)

ఆంధ్రదేశంలో ఆంధ్ర నాటకరంగ ఉద్ధరణకు ఎందరో మహానుభావులు కృషి చేశారు. అందుకోసం వారి ఆస్తిపాస్తులను పోగొట్టుకున్నారు. మరి కొంతమంది వారి వృత్తులను వదులుకొని నాటకరంగానికే అంకితమయ్యారు.

కొందరు దానిని వృత్తిగా పెట్టుకుని జీవిస్తున్నారు ఇలా కొన్ని కులాలవారు, మతాలవారూ కూడా నాటకకళలో తరించినా హరిజనుల ప్రవేశం నాటక కళలో అంతగా కనిపించదు నాటకరంగస్థలంమీద పేరుతెచ్చుకున్న కొద్దిమంది హరిజనులలో వారిలో ప్రముఖుడు బండారు రామారావు అని చెప్పక తప్పదు.

రామారావుగారి తండ్రి సుబ్బయ్యగారు యక్షగాన ప్రదర్శనలలో ఆరితేరినవారు. తండ్రిగారి యక్షగానం "హరిశ్చంద్ర"లో ప్రప్రథమంగా చిన్నతనంలో లోహితాశ్యుని పాత్ర ధరించడంద్వారా నాటకరంగంలో ప్రవేశించారు. ఎలిమెంటరీ స్కూలులో ఐదవ తరగతి చదివే సమయంలో లక్కరాజు రామయ్యపంతులుగారు ఎక్కువ ఉత్సాహాన్నిచ్చి నాటకాలలో పాత్రలు ధరింప చేశారు.

తరువాత శ్రీ షబ్బీర్‌పంతులుగారు స్కూలు వార్షికోత్సవ నాటకమైన "కృష్ణతులాభారం"లో నారదపాత్ర "రామదాసు"లో కబీర్‌పాత్ర ఓర్పుతో నేర్పి నాటక రంగస్థలంమీద ఒక స్థిరమైన స్థానాన్ని కల్పించారు.

ఒంగోలు మునిసిపల్ హైస్కూలులో చదువుకునే రోజుల్లో "పాండవవిజయం"లో శ్రీకృష్ణ పాత్రను ధరించారు. తరువాత ఒంగోలు గవర్నమెంటు ట్రయినింగు స్కూలులోచేరి శ్రీ రామానాట్యమండలిని స్థాపించారు ట్రయినింగు పూర్తి అయిన పిదప కొద్దికాలం ఉపాధ్యాయ వృత్తి కూడా చేశారు.



ఉపాధ్యాయ వృత్తి చేస్తూ నాటకాలకు ప్రాధాన్యత యిస్తూ వుండేవారు.

ఆ తరువాత దుద్దుకూరు బాలమిత్ర నాటక సమాజంలో చేరి శ్రీ చివుకుల సోమ సుందరం పంతులుగారివద్ద వివిధ నాటకాల్లో ప్రధానపాత్రలు ధరించారు.

వాటిలో ముఖ్యమైనవి. "గంగావతరణం"లో నారదుడు, "కృష్ణలీలలు"లో కృష్ణుడు, "తెలుగుతల్లి"లో నాగేశ్వరరావు, "హరిశ్చంద్ర"లో హరిశ్చంద్రుడు. కొంతకాలం సురభి సమాజంలో పాత్రలు ధరించి ప్రత్యేక గౌరవాన్ని సంపాదించారు.

రామారావుగారు ఆయా నాటకాల్లో పాత్రలను అద్భుతంగా అభినయించినా, ఈ నాటికి ఎక్కువ పేరు ప్రతిష్టలను తీసుకుని వచ్చినది హరిశ్చంద్రపాత్ర.

ఆ పాత్రలో గతంలో ఎందరెందరో ప్రఖ్యాతి వహించినా, ఎవరి బాణీ వారిది హరిశ్చంద్ర పాత్రకు ప్రాణంపోశారు రామారావు 'కటికి నాటికి కాలసర్పముసకున్ గైకోలు కాలించుటన్' అని తుది వీడ్కోలును లోహితుని కిచ్చే సన్నివేశంలో ఆకస్మాత్తుగా ఆ మంగళ వాక్యాన్ని పలికినప్పుడు హృదయాలు ద్రవించేవి.

కాటికావరిగా. కాటోబ్రహ్మ రాక్షస... అనే పద్యం ఆలాపిస్తూ వుంటే బీభత్సమయిన శ్మశాన వాటిక కళ్ళకు కట్టినట్లుండేది.

మృతి చెందిన లోహితుని వంక చూచి తల్లిదండ్రులు మయిన మాకు ఇన్ని విపత్తు వదలడానికి బదులుగా ఇలా శవాకృతిలో గుండెలపై పవళిస్తావనుకోలేదు. అంటూ 'ఎందుకీ గాఢ నిద్ర లేచి రార ....' అనే పద్యాన్ని అభినయిస్తుంటే ప్రేక్షకులు కన్నీరు కార్చేవారు.

అలాగే స్వామి సేవాపరాయణుడుగా తనకు రావలసిన బియ్యం, వస్త్రం చెల్లించనిదే శవ దహనం చేయడానికి వీలులేదని చంద్రమతిని వారించి ఆమె నుద్దేశించి "కదలు కదలుమా" కాదు నీ యబ్బ సొమ్మా" అని కఠినంగా పలికేటప్పుడూ, "ధరమౌ ఏమ్యెదలో" అని మంగళ సూత్రాన్ని ఉద్దేశించి పద్యం చదివేటప్పుడూ, "మాయామేయ జగంబె నిత్యమని సంభావించి మోహంబునన్ నాదు యిల్లాలని. నాదు పుత్రుడని' పద్యం పాడేటప్పుడూ హృదయాలు ద్రవిస్తాయి.

ఈ విధంగా బండారు రామారావుగారు హరిశ్చంద్ర పాత్రను పూర్తిగా అర్థం చేసుకుని అకుంఠిత దీక్షతో కృషిచేసి, ఆ పాత్రలో జీవించి అఖిలాంధ్ర ప్రజా హృదయాలలో నిలచిపోయారు.

గుంటూరుజిల్లా నాటక కళా పరిషత్ చేరుకుపల్లిలో జరిగినప్పుడు "కృష్ణ రాయబారం"లో కృష్ణుని పాత్రకు జడ్జీలుగా ఉన్న మాధవపెద్ది జానకిరామగారల ద్వారా ప్రథమ బహుమతిని అందుకున్నారు.

గుంటూరు శ్రీరామ నవమి ఉత్సవాలలో శ్రీరాముని పాత్రకు ప్రథమ బహుమతిని అందుకున్నారు.

హరిశ్చంద్ర పాత్రకు పొన్నూరులో కొండవీటి వెంకటకవిగారి ద్వారా సింహతలాటాన్ని అందుకున్నారు.

రామారావుగారు "బొబ్బిలి యుద్ధం"లో వెంగళరాయుడు, విజయరామరాజు పాత్రలను కూడా సమర్థంగా పోషించేవారు.

వినుకొండ నాటక ప్రదర్శనలో జాషువా గారిచే 'నట చూడామణి' బిరుదునూ, స్థానం వారిచే "నటశేఖర" బిరుదునూ అందుకున్నారు.

నెల్లూరు శ్రీ రామా నాట్యమండలిని స్థాపించి బావమరిది శేఖర రమణ అండదండలతోను, మిత్రుల సహకారంతోను ఆంధ్ర దేశమంతటా నాటకాలను ప్రదర్శిస్తుండే వారు.

తమ జీవితంలో వెలుగును ప్రసాదించిన శ్రీ యస్ డి. సకురుద్దీన్, తబలిస్టు ఆగ్రహం గారిని మరవ లేనంటాడు బండారు

మన రాజధాని నగరమైన హైదరాబాద్ పట్టణంలో ఆంధ్రప్రదేశ్ హరిజన మహాసభలు 1976 సంవత్సరంలో జరిగినప్పుడు రామారావు గారిని సన్మానించారు.

రామారావు నాటకాలేగాక వాలీబాల్‌గాక చెడుగుడు, బ్యాడ్‌మెంటన్‌లో మంచి నైపుణ్యం గల క్రీడాకారుడు కూడా,

రామారావుగారి జన్మస్థలం ప్రకాశం జిల్లా అద్దంకి తే 12 8 1932 న జన్మించారు. 5.11-77న మరణించారు. వీరికి యిద్దరు భార్యలు. రెండవ భార్య బండారు సుశీల (రంగస్థల నటి] తల్లి, కుమారుడు. కుమార్తె లరు, వీరి తండ్రి సుబ్బయ్యగారు నెల రోజుల క్రితమే చనిపోయారు

[ఈ నెల 19 వ తేదీ అద్దంకిలో జరిగే బండారు రామారావు సంతాప సభ సందర్భంగా యీ వ్యాసాన్ని ప్రచురిస్తున్నాం]

ఉత్తరాది యూనివర్శిటీల్లో అల్లకల్లోలం : విద్యామంత్రి శ్రీ చుందర్ వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 16

బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌లలోని అనేక యూనివర్శిటీలలో తీవ్రమైన అల్లకల్లోలం సాగుతోందని విద్యామంత్రి శ్రీ పి. సి. చుందర్ నేడు రాజ్యసభలో చెప్పారు,

1977 మే నెలలో అందిన అంచనాల మేరకు ఈ సమాచార మిస్తున్నాం. ఢిల్లీ. అస్సాం, గుజరాత్, హిమాచల ప్రదేశ్. కేరళ, మహారాష్ట్ర, ఒరిస్సా యూనివర్శిటీలలో కూడా కొన్ని ఘటనలు జరిగాయి. కానీ అవి ఆందోళన కరమైనవిగావు. మిగతా రాష్ట్రాలలో పరిస్థితి దాదాపు సాధారణంగానే ఉందని శ్రీ ప్రకాష్‌వీర్ శాస్త్రి శ్రీ డి.యన్. ద్వివేదీలకు మంత్రి తెలిపారు.

విద్యార్థుల్లో అశాంతికి కారణం ఒకం విద్యావ్యవస్థకు వెలుపల ఉన్న సాంఘిక ఆర్థిక రాజకీయాంశాలు, మరొకటి యూనివర్శిటీలలోని పరిస్థితి అన్నారు,

నాన్‌ఫార్మల్ పద్ధతి

వయోజన విద్యా కార్యక్రమంతోపాటు నాన్‌ఫార్మల్ పద్ధతిని ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు శ్రీ చుందర్ తెలిపారు,

వచ్చే ప్రణాళికలో అక్షరాస్యత ఉద్యమానికి మరింత ప్రాధాన్యత ఉంటుందన్నాడు. వయోజన విద్యాబోధనకు నిరుద్యోగపట్టభద్రులను వినియోగిస్తే వారిసమస్య కూడా పరిష్కారమవుతుందని శ్రీ షాహి సూచించగా దాని బడ్జెట్ కేటాయింపు సమస్య ను ప్రణాళికాసంఘం ముందుంచుతామన్నారు.

ఆరవ ప్రణాళికపై చర్చలు

ఆరవ ప్రణాళిక (1978-83) పరిమాణాత్మక పరిధిని రూపొందించడంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో ప్రణాళికా సంఘం త్వరలో చర్చలు జరపనున్నది.

ప్రధాని మొరార్జీ నేడీ విషయాన్ని శ్రీ చిత్తరామకు తెలిపారు.

శరణార్థుల సమస్య

గతంలోని తూర్పు పాకిస్తాన్ నుండి వచ్చిన కుటుంబాలలో ఏవీ ఇకపై అండమాన్. నికోబార్ దీవుల్లో స్థిరపడబోవటంలేద. వర్క్స్, గృహ నిర్మాణ మంత్రి శ్రీ సికిందర్ భక్త రాజ్యసభలో తెలిపారు.

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ కల్యాణరాయ్ ప్రభృతులకు సమాధానమిస్తూ పశ్చిమ పాకిస్తాన్ శరణార్థులకు సౌకర్యం కల్పించిన తర్వాత తూర్పు పాకిస్తాన్ శరణార్థుల పట్ల వివక్షత చూపుతున్నారన్న ఆరోపణను నిరాకరించారు.

ఆనంద మార్గ్

ఆస్ట్రేలియా లోనూ ఇంకా అనేక దేశాలలోను హింసాకాండ జరిపిన యూనివర్సల్ ప్రౌటిస్టు ఫెడరేషన్‌కూ ఆనందమార్గ్‌కూ సంబంధాలు లేవన్న వార్తలను ప్రభుత్వం విశ్వసించటం లేదు

లోక్ సభలో హోం శాఖ స్టేట్ మంత్రి శ్రీ డి ఎల్. మండల్ నేడీ విషయాన్ని సమర్‌గుహకు తెలిపారు. వివిధ దేశాల్లో హింసాకాండను జైల్లోవున్న ఆనందమార్గ్ అధిపతి పి. ఆర్. సర్కార్ గానీ తాత్కాలిక కార్యదర్శి గానీ ఖండించిన విషయం ప్రభుత్వానికి తెలియదన్నారు.

జెండాసింగ్‌కు నివాళి

ప్రముఖ స్వాతంత్ర్య యోధుడు. లోక్ సభ మాజీ సభ్యుడయిన శ్రీ జెండాసింగ్‌కు లోక్‌సభ నేడు శ్రద్ధాంజలి ఘటించింది.

వార్ధక్యం పై పడినా ఆయన సభా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనే వారని స్పీకర్ హెగ్డే అన్నారు. సభ నిముషం మౌనం పాటించింది.

యు. జి. సి. అనుమతి

తిరుపతి, నవంబర్ 17

కడప, కర్నూలు, చిత్తూరు, నెల్లూరు, కావలిలో నూతన 5 పి.జి. సెంటర్లను నెలకొల్పేందుకు యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ అనుమతినిచ్చింది

సంవత్సరానికి ఒక్కో సెంటరుకు రు. 45 వేలు నాన్‌రికరింగ్ గ్రాంటును రు 19½ వేల రికరింగు గ్రాంటును యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ మంజూరు చేసింది

కాంగ్రెసు అధ్యక్షుని తొలగింపుకై రిక్విజిషన్ నోటీసు సమర్పణ నేడే

శ్రీమతి ఇందిరాగాంధి అనుయాయుల తరఫున కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 16

ఏ. ఐ. సి. సి. రిక్విజిషన్ సమావేశం జరపాలని కోరుతూ శ్రీమతి ఇందిరాగాంధి అనుయాయులు రేపు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బ్రహ్మానందరెడ్డికి రిక్విజిషన్ నోటీసును సమర్పిస్తారు.

ఈ విషయాన్ని కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ నేడిక్కడ ప్రకటించారు.

400 మందికి పైగా ఏ. ఐ. సి. సి. సభ్యులు సంతకాలు చేశారని చెప్పబడుతున్న యీ రిక్విజిషన్ నోటీసు కాంగ్రెసు నూతన అధ్యక్షుడిని ఎన్నుకునేందుకు ప్రత్యేక ఏ.ఐ.సి.సి. సమావేశం జరపాలని కోరుతూంది.

కాంగ్రెసు కార్యవర్గం ఏ.ఐ.సి.సి. సమావేశం జరపనట్లయితే రిక్విజిషనిస్టులు సమావేశాన్ని జరిపేందుకు శ్రీ కమలాపతి త్రిపాఠికి అధికారమిస్తుంది.

శ్రీమతి ఇందిరా గాంధీ ఇంటివద్ద రేపు నోటీసు సమర్పించటం జరుగుతుందని ప్రకటనను శ్రీ అర్స్ చేశారు.

కర్నాటక భవన్‌లో ఒక గంటసేపు మంతనాలు జరిపిన అనంతరం శ్రీ అర్స్ మరో 30 మంది రిక్విజిషనిస్టులతో కలిసి శ్రీమతి గాంధీ ఇంటికి వెళ్ళారు.

రేపు తానొక ప్రకటన చేస్తానని శ్రీ అర్స్ విలేకరులతో అన్నారు.

శ్రీమతి గాంధీతో చర్చలు జరుపుతానని శ్రీ రెడ్డి యింతవరకు తెల్పియ చేయనందున యీ చర్యకు తాము పాల్పడినట్లు యితర రిక్విజిషనిస్టులు తెలిపారు.

రిక్విజిషన్ నోటీసును ఉపసంహరించట్లయితే చర్చలు జరిపేది లేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి పట్టుబడుతున్నారు.

రిక్విజిషన్ నోటీసు ఉపసంహరణకు గతవారంలోనే శ్రీమతి గాంధి అనుమతి కోరిన శ్రీ అర్స్ చేసిన ప్రకటనవల్ల ఆశ్చర్యాన్ని కలిగించింది.

నోటీసు ఉపసంహరణపై శ్రీమతి గాంధి అనుమతి కోరిన అనంతరం శ్రీ అర్స్ హైదరాబాద్‌లో శ్రీమతి గాంధీ అనుయాయులతో చర్చలు జరిపారు. వారిలో ఇటీవల వరకు ఉత్తర ప్రదేశ్ గవర్నర్‌గా పని చేసిన శ్రీ చెన్నారెడ్డికూడా వున్నారు.

శ్రీరజనీపటేల్, శ్రీ చంద్రజిత్‌యాదవ్‌ల వంటి వారి నుండి వెనక్కి తగ్గవలసిందిగా శ్రీ అర్స్‌పై ఇటీవల వత్తిడి వచ్చింది.

అయితే చివరకు ఆయనపై శ్రీమతిగాంధి వత్తిడి పని చేసింది. నిన్న సాయంత్రం ఇక్కడకు వచ్చిన శ్రీ అర్స్ యిప్పటికి రెండుసార్లు శ్రీమతిగాంధీని కలుసుకున్నారు.

పార్టీని స్వాధీనం చేసుకునేందుకు అనకాళవాదులు, అభివృద్ధి నిరోధకులు కుట్ర పన్నుతున్నారని నిన్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మంత్రులిద్దరు చేసిన ప్రకటన శ్రీమతి గాంధి తీసుకున్న మొండి వైఖరిని తెలియ చేస్తున్నదని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

ఈ ప్రకటనచేసిన కార్మికశాఖ మంత్రి శ్రీ అంజయ్యయీవారంప్రారంభంలో శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకున్నారు

శ్రీమతి గాంధీతో ఎస్. కె. పాటిల్ భేటీ

సిండికేట్ నాయకులు శ్రీ యస్. కె. పాటిల్ ఈ రోజు రాత్రి శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకొని చర్చలు జరిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించ వలసిందిగా శ్రీమతి గాంధిని శ్రీఅంజయ్య,శ్రీరాజశేఖరు ఆహ్వానించిన విషయం పాఠకులకు విదితమే.

కర్నాటకలో హింసాయుత ఘటన అనంతరం శ్రీమతి గాంధి ఆంధ్రప్రదేశ్ పర్యటనను ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు రద్దు చేశారు.

వచ్చే సంవత్సరం ప్రారంభంలో జరుగనున్న కాంగ్రెసు పాలిత రాష్ట్రాల ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల ఎంపికలో శ్రీమతి గాంధీకి కీలకమైన పాత్ర యివ్వాలని, పార్లమెంటరీ బోర్డులోను, కార్యవర్గంలోను ముఖ్యమైన మార్పులు చేయాలని రిక్విజిషనిస్టులు కోరుతున్నారు.

ఈషరతులను యిప్పటికైనా అంగీకరిస్తే రేపు సాయంత్రం వీరు రిక్విజిషన్ నోటీసు యివ్వటాన్ని మానుకుంటారు.

వివరణకు శ్రీమతి గాంధీ తిరస్కృతి

రిక్విజిషన్ నోటీసుపై తన వైఖరిని వివరించేందుకు శ్రీమతి గాంధీ నిరాకరించారు.

"రిక్విజిషన్‌లో నాకేమీ ఆసక్తి లేదు. వారినే (రిక్విజిషనిస్టులను) అడగండి" అని విలేకరులతో అన్నారు.

తన ఇంటి ఆవరణనుండి విలేకరులను శ్రీమతి గాంధి దాదాపు బయటకు గెంటివేశారు. [illegible] వెళ్ళి [illegible] వార్త ఇవ్వ [illegible] వెళ్ళిపోవటం [illegible] అని అన్నారు

శ్రీ అర్స్ విలేకరులకు శ్రీమతి ఇందిరా గాంధి ఇంటివద్ద ముందు ప్రకటనను అందచేశారు.

ఈరోజు వుదయం శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకున్న మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వసంతరావు పాటిల్ రిక్విజిషన్ యత్నాన్ని విరమించుకోవలసిందిగా నచ్చ చెప్పేందుకు ప్రయత్నించారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ చావన్‌లను కూడా శ్రీ పాటిల్ కలుసుకున్నారు.

శ్రీ పాటిల్ జనతాపార్టీ అధ్యక్షులు శ్రీ చంద్రశేఖర్,రక్షణమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్, పెట్రోలియంశాఖమంత్రి శ్రీ బహుగుణలను కూడ కలుసుకున్నారు.

ఈ వారంలోపల పార్టీనాయకులు విభేదాలను పరిష్కరించు కోనట్లయితే మహారాష్ట్రలో కాంగ్రెసు పార్టీతన స్వంతవిధానాన్ని రూపొందించుకోవలసి వస్తుందని సోమవారంనాడు బొంబాయిలో శ్రీ పాటిల్ ప్రకటించారు.

రిక్విజిషన్ యత్నాన్ని బలపరుస్తున్న వారిలో శ్రీ వసంతసాథే శ్రీ ఎ. ఆర్. అంతులే, మిస్. సరోజ్‌కర్నాదే (మహారాష్ట్ర) దర్బార్‌సింగ్, బూటాసింగ్, (పంజాబ్) యస్. యం. ఖాన్. జాఫర్ షరీఫ్ (కర్నాటక) యస్. యస్. మహాపాత్ర (ఒరిస్సా), భగవత్ ఝా ఆజాద్, శ్రీమతి ప్రతిభాసింగ్ (బీహార్) పి. వి. నరసింహారావు, శ్రీ మల్లికార్జున్ (ఆంధ్రప్రదేశ్) ప్రణబ్‌కుమార్ ముఖర్జీ (పశ్చిమ బెంగాల్) వి. సి. శుక్లా (మధ్యప్రదేశ్) వున్నారు.

ఆర్‌ఎస్‌ఎస్‌ను విమర్శించిన ప్రొఫెసర్‌పై పగసాధింపు

లోక్‌సభలో సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, నవంబర్ 16

ఆర్. ఎస్. ఎస్. పై విమర్శలున్న గ్రంథం రచించిన ఢిల్లీ యూనివర్శిటీచరిత్ర విభాగం అధిపతి డాక్టర్ ఆర్. ఎస్. శర్మను రాజకీయ కారణాలతో సోవియట్ వెళ్ళే ప్రొఫెసర్ల జాబితాలో లేకుండా విరోధించారని డా|| వి.పి. దత్ నేడు లోక్‌సభలో విమర్శించారు.

విద్యావేత్తలు, మేధావులపై సాగుతున్న వేటలో ఇదొకభాగమన్నారు. పురాతన చరిత్రపై సోవియట్‌లో జరిగే సెమినార్‌కు వెళ్ళే భారత ప్రతినిధివర్గానికి శర్మ నాయకత్వం వహించవలసివుంది. ఆ మేరకు 1977 మార్చిలో భారత సోవియట్ సంయుక్త కమిషన్ నిర్ణయించింది. అసలు యిలా సెమినార్ జరపాలన్న భావన శ్రీ శర్మదేనన్నారు.

డాక్టర్ శర్మ ఏ అంశంపై పత్రం సమర్పిస్తారో తెలియజేయనందునఆర్థికమంత్రిత్వశాఖను సంప్రదించిన తర్వాత ఆయన పేరు కొట్టివేశామని విద్యామంత్రి శ్రీ పి. సి. చందర్ అన్నారు. ఆ సెమినార్‌కు ఏడుగురిని మాత్రమే పంపాలని ఆర్థిక శాఖతో సంప్రదించిన అనంతరం నిర్ణయించాం. ఆ మేరకు భారత చరిత్ర పరిశోధనా మండలి సూచించిన 9 పేర్లలో రెండింటిని తొలగించాం. హోం మంత్రిత్వశాఖ నుండి లేక మరోవ్యక్తినుండి వచ్చిన వత్తిడి వల్ల శర్మ పేరు తొలగించారనడం పొరపాటు. మా మంత్రిత్వ శాఖ కొన్ని పుస్తకాలను నిషేధించిందనటం కూడా సరికాదు. దర్యాప్తుకై కొన్ని గ్రంథాలు సమర్పించాం. ఇంతవరకూ ఏమీజరగలేదు అన్నారు.

మేమేం వేటాడటంలేదు. ఢిల్లీ యూనివర్సిటీలో 230 మంది టీచర్లను విచారణ లేకుండా నిర్బంధించినప్పుడు శ్రీ దత్ ఎక్కడున్నారు? ఏం చేస్తున్నారు? అని శ్రీ చందర్ ప్రశ్నించారు.

మలేరియా అదుపుకు గట్టి చర్యలు

శ్రీ రాజ్‌నారాయణ్ సూచన

న్యూఢిల్లీ, నవంబరు 16

మలేరియా అదుపుకు అధికంగా ఆధునిక క్రిమి సంహారక మందులపై ఆధారపడే దానికన్నా యితర గట్టి చర్యలు అనుసరించవలసిందిగా ఆరోగ్య మంత్రి శ్రీ రాజ్‌నారాయణ్ నేడు సూచించారు.

భారతవైద్య పరిశోధనా మండలి సహకారంతో భారత ఫార్మస్యూటికల్ ఉత్పత్తిదారుల సంస్థ "మలేరియా పరిశోధనలో ఇటీవల సాధించిన పురోగతి" అన్న అంశంపై ఏర్పాటు చేసిన రెండురోజుల గోష్ఠికి ప్రారంభోత్సవం చేస్తూ ఆయన పై విధంగా అన్నారు.

మలేరియా దోమలవున్న నీటిని వినియోగించడాన్ని నివారించాలని ఆయన సూచించారు.

మాజీ మంత్రుల సిబ్బందిపై దర్యాప్తు

లోక్‌సభలో శ్రీచరణ్‌సింగ్ వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 16

ఆదాయానికి మించి ఆస్తులు కలిగివున్నందుకు మాజీ మంత్రులకు చెందిన ముగ్గురు సిబ్బంది సభ్యులపై దర్యాప్తుకు ఏర్పాటు చేసినట్లు హోంమంత్రి శ్రీ చరణ్‌సింగ్ నేడు లోక్‌సభలో తెలిపారు.

శ్రీ జి. యం. బనత్‌వాలా ప్రశ్నకు సమాధానమిస్తూ, ఈ సభ్యులు మాజీ ప్రధాని మాజీ వాణిజ్య మంత్రి, మాజీ ఆర్థికమంత్రి సిబ్బందికి చెందిన వారని శ్రీ చరణ్‌సింగ్ తెలిపారు.

పూర్వపు కాంగ్రెస్ ప్రభుత్వంలో వివిధ మంత్రులు, స్టేట్ మంత్రులకు చెందిన కొంత మంది స్పెషల్ అసిస్టెంటు, ప్రయివేట్ కార్యదర్శులు యింకా ప్రభుత్వ సర్వీసులో వున్నారని, వారు తమ ఆదాయానికి మించి స్థిర, చరాస్తులేమైనా కలిగి వున్నారా? అని శ్రీ బనత్‌వాలా ప్రశ్నించారు.

అలాంటి ఏ ప్రభుత్వ ఉద్యోగికి సంబంధించి అయినా ఆదాయానికి మించి ఆస్తులు కలిగి వున్నట్లు నిర్దిష్టమైన సమాచారం అభ్యంగావున్నచోట్ల అవసరమైన దర్యాప్తు ఏర్పాటుచేయాలనినిర్ణయించిందని ఈ కేసులదర్యాప్తు పూర్తికాగానేచట్టాన్ని అనుసరించితగినచర్యలు తీసుకోవడం జరుగుతుందని శ్రీ చరణ్‌సింగ్ తెలిపారు.

ప్రభుత్వదృష్టికి మూడు కేసులు మాత్రమే వచ్చాయని. ఈమూడు కేసులలో దర్యాప్తుకు ఉత్తర్వు చేయటం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

తుపానువల్ల భారీనష్టాలకు గురైన తమిళనాడు,పుదుచ్చేరిలకుసాయం

లోక్‌సభలో కేంద్ర వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ భానుప్రతాప్ సింగ్ హామీ

న్యూఢిల్లీ, నవంబరు 16

ఇటీవల సంభవించిన తుపాను, భారీ వర్షాలవల్ల తీవ్రనష్టాలకు గురైన తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాలకు కేంద్రం పూర్తి సాయం అందచేస్తుందని వ్యవసాయ నీటి పారుదలశాఖ స్టేట్‌మంత్రి శ్రీ భాను ప్రతాప్‌సింగు నేడు లోక్‌సభకు హామీ యిచ్చారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ సి. రాజగోపాల్ నాయుడు, తదితర సభ్యులు లేవనెత్తిన ప్రశ్నపై సావధాన నోటీసుకు సమాధానమిస్తూ, ఆయన పై విధంగా అన్నారు.

ఎరీక్ష సమయంలో తమిళనాడు పట్ల కేంద్రం వివక్షతా వైఖరిని అవలంబిస్తున్నదన్న ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. కేంద్రం ఉత్తరాదిరాష్ట్రాలకు చేసినదానికన్నాతమిళనాడుకు ఎక్కువ సాయంచేస్తుందని ఆయన పేర్కొన్నారు. తీవ్రమైన ప్రకృతి వైపరీత్యాలపై రాజకీయాలు జొప్పించడానికి కాంగ్రెసు ప్రతిపక్షం ప్రయత్నిస్తున్నదని ఆయన విమర్శించారు.

తమిళనాడుకు సాయం చేసేందుకు కేంద్రం ఆదుర్దాపడలేదని శ్రీ యుతులు నాయుడు, జి. లక్కప్ప, కె. టి. కోసలాం (రాం) తదితర సభ్యులు తీవ్రఅసంతృప్తి వ్యక్తం చేశారు. గత 6 రోజులుగా రాష్ట్రం తీవ్రంగా తుపాను, భారీవర్షాలకు గురైనప్పటికి, ఒక్క కేంద్ర మంత్రి కూడా ఆ రాష్ట్రంలో పర్యటించలేదని వారు పేర్కొన్నారు.

తమిళనాడుకు ముగ్గురు మంత్రులు

కేంద్ర మంత్రులు శ్రీయుతులు పి. రామచంద్రన్, హెచ్. యన్. బహుగుణ, మధుదండావతెలు వచ్చే 24 గంటలలో తమిళనాడుకు బయలుదేరి వెళ్ళనున్నారని, నష్టాన్ని అంచనావేసే నిమిత్తం కేంద్రం ఒక అధికార బృందాన్నికూడా పంపుతున్నదని శ్రీ భానుప్రతాప్‌సింగ్ తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో కేంద్ర బృందం చర్చలు జరిపిన అనంతరం ఇచ్చే సహాయ మొత్తాన్ని నిర్ణయించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

జనతా ఆస్పత్రికి 'సిరిస్' విరాళం

విజయవాడ నవంబరు 16

సంవత్సరం క్రిందటే ఏర్పడి విజయవాడ పట్టణంలో పేద ప్రజలకు సేవచేస్తున్న జనతా ఆస్పత్రి కృషిని ప్రశంసిస్తూ "సిరిస్" కంపెనీ రు. 500 ల విలువచేసే మందులను విరాళంగా అందచేసింది.

ఇటీవల జరిగిన ఆస్పత్రి వార్షికోత్సవం సందర్భంగా ప్రకటించిన విరాళాన్ని మందుల రూపంలో పేదప్రజల వినియోగార్థం కంపెనీ అందచేసింది. ఆస్పత్రి మరింతగా అభివృద్ధి చెంది పేదలకు సేవలను అందచేయాలనేఆకాంక్షను కంపెనీ వ్యక్తంచేసింది, ఆస్పత్రిని నిర్వహిస్తున్న డాక్టర్లు శ్రీ టి. వి. యస్. రాజు, శ్రీ రామ్‌ప్రసాద్‌లు చేస్తున్నకృషికి తమ తోడ్పాటును వ్యక్తం చేసింది.



హైదరాబాద్‌లోని గోషామహల్ స్టేడియంలో ఈ నెల 12వ తేదీ అగ్నిప్రమాదానికి గురైన బొంబాయి సర్కస్ గుడారం

గన్నవరం శిక్షణా తరగతుల నుండి ఉపాధ్యాయుల వాకౌట్

వాగ్దానాలు అమలు జరపనందుకు నిరసనగా

(విశాలాంధ్ర విలేకరి)

గన్నవరం, నవంబరు 17

కృష్ణాజిల్లా గన్నవరంలో యీ నెల 15 నుండి 20 వరకు జరుగుతున్న ఉపాధ్యాయ శిక్షణా తరగతులనుండి ఉపాధ్యాయులు నిన్న వాకౌట్ చేశారు.

గతంలో యిదే శిక్షణా తరగతులు నిర్వహించబడినప్పుడు చేసిన వాగ్దానాలు నెరవేర్చలేదని, ప్రస్తుతం తప్పకుండా టి.ఏ. డి.ఏ. చెల్లించాలని ఉపాధ్యాయ ప్రతినిధులు డిమాండ్ చేయగా అధికారులు తమ నిస్సహాయ స్థితిని తెలియ జేశారు. దానిపై ఆంధ్రప్రదేశ్ ఎలిమెంటరీ టీచర్స్ ఫెడరేషన్, యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్, టీచర్స్ ఫెడరేషన్, జాతీయఉపాధ్యాయపరిషత్, గన్నవరం సమితి శాఖల నాయకులపిలుపుపై ప్రభుత్వనిర్లక్ష్యవైఖరికి నిరసనగా ఉపాధ్యాయులు వాకౌట్ చేశారు.

ఇందులో 30 మంది ఉపాధ్యాయినులు కూడా వున్నారు.

పై అధికారులకు ఉపాధ్యాయులు తమ సంతకాలతో మహజరుకూడా పంపారు.

ఈ శిక్షణా తరగతులను రాష్ట్ర వ్యాపితంగా విద్యాశాఖ వారు నిర్వహించటం జరుగు తున్నది.

నూతన పద్ధతులలోవిద్యాబోధన, తద్వారా విద్యాభివృద్ధి దీని లక్ష్యం. ఈ తరగతుల నిర్వహించేప్పుడు 5 కి. మీ లోపు దూరం వారికి సెంటర్లు ఏర్పాటు చేయాల్సి వుంది. కానీ గన్నవరం సమితిలో గన్నవరం సెంటరుకు 25, 30 కి.మీ నుండి కూడా 150 మంది టీచర్లను రప్పించారు. అందులో 30 మంది ఉపాధ్యాయినులు కూడా వున్నారు.

1975లో జరిపినప్పుడు యింతే దూరం నుండి వచ్చిన టీచర్లకు ప్రయాణభత్యాలను యిప్పించాలని క్లాసులు జరిగే రోజుల్లోనే అధికారులను కోరటం జరిగింది, ఆనాడు అధికారులు టి. ఏ, డి, ఏ, యిప్పించే ఏర్పాట్లు చేస్తామని వాగ్దానంచేశారు, కాని అది నెరవేరకపోవటంతో ఉపాధ్యాయులు యిప్పుడీ ఐక్య కార్యాచరణకు పూనుకున్నారు.

గుంటూరులో వైద్య ఉద్యోగుల ప్రదర్శన

గుంటూరు, నవంబరు 16

ఆల్‌ఇండియా మెడికల్ ఎంప్లాయీస్ పిలుపు ననుసరించి నిన్న ఉదయం గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రి వైద్య ఉద్యోగులు ఆస్పత్రి ముందు ప్రదర్శన జరిపారు.

అలానే బి. డి. హెచ్. ఆస్పత్రి వద్ద కూడా ఉద్యోగులు ప్రదర్శన జరిపారు ఈ సందర్భంగా యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీ యం. రామమోహనరావు ఉద్యోగుల కోర్కెలు వివరించి వాటి పరిష్కారానికి సమైక్యం కావాల్సిన ఆవశ్యకతను వివరించారు.

సాయంత్రం దాదాపు 520 మంది వైద్యోద్యోగులు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రివద్ద నుండి యూనియన్ పతాకాలు చేబూని ఉమెన్స్ కాలేజి. నూనెల బజార్ కాన్వెంట్ ఆస్పత్రి, రైల్వే స్టేషన్ మీదుగా ప్రదర్శన జరిపారు.

అనంతరం జరిగిన సమావేశంలో గుంటూరు సిటీ బ్రాంచి యూనియన్ అధ్యక్షులు శ్రీ వి. కోటేశ్వరరావు ప్రదర్శన ప్రాముఖ్యత వివరించారు. బ్రాంచి కార్యదర్శి శ్రీ కె. శేషారావు ఉద్యోగుల అపరిష్కృతసమస్యలపై ఆస్పత్రి సూపరింటెండెంట్‌తో జరిపినచర్చలసంప్రదింపులనువివరించారు.

ట్రేడ్ యూనియన్ హక్కులు పునరుద్ధరించాలని, మూడు జతల యూనిఫారం యివ్వాలని, మూడు షిఫ్టుల పని పద్ధతి ప్రవేశ పెట్టాలని, అదనపు సిబ్బందిని నియమించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

దోపిడీదార్ల సమాచారం తెలిపిన వారికి బహుమతి

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, నవంబరు 16

పట్టణంలో దోపిడీదారులను పట్టుకొన్న వారికి, పట్టుకునేందుకు సహకరించే వారికి పోలీసుశాఖ నగదు బహుమతి యివ్వనున్నది.

కృష్ణాజిల్లా యస్. పి. శ్రీ యస్. వీరనారాయణరెడ్డి నేడిక్కడ యీ విషయాన్ని ప్రకటించారు. తనకు ఉపకరించే సమాచారం అందించే వారికి "మంచి" బహుమతిని యివ్వగలమని చెప్పారు.

పట్టణంలో గస్తీ కార్యక్రమాన్ని అమలు పరుస్తున్న తీరును వివరించారు. కొన్ని ముఖ్యమైన కాలనీలలో పోలీసు పికెట్లను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు.

పట్టణంలో గతరాత్రికూడా పోలీసుపహరా పెద్దఎత్తున కొనసాగింది. దోపిడీ జరిగినట్లు ఎలాంటి వార్తలు అందలేదు.

దొంగతనాలు జరిగినట్లు పట్టణంలో పుకార్లు వ్యాపిస్తున్నాయి. పత్రికా విలేకరులకు కొందరు ఫోన్లలో తెలియచేస్తున్నారు. పోలీసు అధికార్ల దృష్టికి యీ విషయాన్ని తెలియచేయగా వారు దర్యాప్తు జరిపించగా అవి నిరాధారమని వెల్లడైయింది.

ఏ. సి. కళాశాల విద్యార్థుల సమ్మె కొనసాగింపు

గుంటూరు, నవంబరు 16

స్థానిక ఏ. సి. కళాశాల విద్యార్థుల సమ్మె నేడు రెండవరోజుకూడా కొనసాగింది.

విద్యార్థుల సమ్మెకు సంఘీభావంగా కళాశాల లా విభాగం విద్యార్థులుకూడా నేడుసమ్మె చేశారు. (వి. ఏ.)

రు. 15 వేల నిధికి హుజూరు నగర్ తాలూకా పార్టీ నిర్ణయం

హుజూరునగర్ నవంబరు 15

హుజూరు నగరు తాలూకాలో కమ్యూనిస్టు పార్టీకి ఈ సంవత్సరానికి 15 000 రూపాయిల పార్టీనిధిని వసూలు చేయాలని ఇటీవల సమావేశమైన తాలూకా కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గం నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని అమలు చేయుటకు తాలూకాలో 12 కేంద్రాలలో పార్టీ సభ్యుల జనరల్‌బాడీ సమావేశాలు జరిపి పార్టీని స్వయం పోషకంగా వుంచవలసిన రాజకీయ ప్రాధాన్యతను వివరించటానికి ఈ సమావేశంలోనే నిర్ణయాలు తీసుకోబడినవి.

పై మేరకు ఈ నెల 4వ తేదీన వెలిదండ గ్రామంలో 90మందిపార్టీ సభ్యులతో జరిగిన జనరల్‌బాడీ సమావేశానికిజిల్లాపార్టీనాయకులు శ్రీ దొడ్డా నర్సయ్య హాజరయ్యారు. 25మందితో జరిగిన బూరుగడ్డ జనరల్ బాడీకి తాలూకా పార్టీ కార్యదర్శి శ్రీ చింతలపూడి రాములు హాజరయ్యారు. 5వ తేదీన కంచిబండలో 90 మందితో జరిగిన జనరల్ బాడీకి శ్రీ దొడ్డా నర్సయ్య హాజరుకాగా, హుజూరునగరు పట్టణంలో జరిగిన సమావేశానికి జిల్లా పార్టీ నాయకులు శ్రీపి. రాంకోటేశ్వరరావుతాలూకా పార్టీకార్యదర్శి శ్రీదొడ్డా నారాయణరావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో దాదాపు వంద మంది పార్టీసభ్యులు సానుభూతిపరులు పాల్గొన్నారు. వర్ధాపురం, దాచేపాడు తండల్లో వందమందితో జరిగిన మరో సమావేశానికి తాలూకా పార్టీ సహాయ కార్యదర్శి శ్రీ పశ్య నారాయణరెడ్డి హాజరయ్యారు. గండేపల్లిలో జరిగిన మరో సమావేశానికిశ్రీపి రాంకోటేశ్వరరావు హాజరయ్యారు.

6వ తేదీన 50 మంది పార్టీ సభ్యులతో జరిగిన కోదాడు ప్రాంతీయ జనరల్‌బాడీకి తాలూకా పార్టీ కార్యదర్శి శ్రీ దొడ్డా నారాయణరావు హాజరుకాగా 100 మందితో శీతారాంపురంలో జరిగిన చిలుకూరుప్రాంతీయ జనరల్‌బాడీకి జిల్లా పార్టీ నాయకులు శ్రీ పి. రాంకోటేశ్వరరావు హాజరయ్యారు.

ఆయా జనరల్ బాడీ సమావేశాలలో తాలూకా, జిల్లా పార్టీ నాయకులచే జాతీయ సమితి రాష్ట్ర సమితి నిర్ణయాలను గురించి జాతీయ సత్యాగ్రహాన్ని జయప్రదం చేయవలసిన అవసరం గురించి, పార్టీకి అవసరమైన నిధులను సేకరించి పార్టీని స్వయం పోషకంగా వుంచవలసిన ప్రాధాన్యతను గురించి వివరించటం జరిగింది.

పట్టాలు వచ్చినా భూములు స్వాధీనం కాని స్థితి

మేళ్ళచెరువులోని హరిజనులకు డి. 24 6.1977 న పోరంబోకు భూములకు హుజూరునగరులోని తహశీలుదారు పట్టాలిచ్చారు. కాని ఆ భూములను ఇంతవరకు ఆ గ్రామ హరిజనులకు స్వాధీన పర్చలేదు. మేళ్ళచెరువు గ్రామ పట్వారీ గిర్దావరులు ఆ భూములు ఎవరికి వెళ్ళి ఈ భూములలో పోరంబోకులేదు అని అంటున్నారు. కావున అధికారులు ఈ హరిజనుల విషయంలో తక్షణమే తగుచర్యలు తీసుకుని ఆ భూములను హరిజనులకు స్వాధీన పరచాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఇందుకూరిపేటలో ఇస్కస్ స్థాపన

ఇందుకూరిపేట, నవంబరు 17

ఇందుకూరిపేటకు మద్రాసులోని సోవియట్ దౌత్య ప్రతినిధి టిషికిన్ వచ్చిన సందర్భంగా భారత్, సోవియట్ సాంస్కృతిక సంఘం శాఖను ఏర్పరచటం జరిగింది.

ఈ సందర్భంగా స్థానిక వెంకటేశ్వరా టాకీస్‌లో శ్రీ కె. పురుషోత్తమరావు అధ్యక్షతన జరిగిన సభకు వివిధ తరగతులకు చెందిన 5500 మంది హాజరయ్యారు.

సభలో టిషికిన్ ప్రసంగిస్తూ భారత, సోవియట్‌ల మైత్రి ప్రాముఖ్యతను, ఇటీవల సోవియట్ రాజ్యాంగానికి చేయబడిన మార్పులను వివరించారు.

అనంతరం ఇస్కస్ అధ్యక్షులుగా శ్రీ కె. పురుషోత్తమరావు, ఉపాధ్యక్షులుగా శ్రీ బొమ్మిరెడ్డి ముకుందరావు, శ్రీ ఎ. పంఢరీరెడ్డి, కార్యదర్శిగా శ్రీ బాపుర మధుసూదనరెడ్డిని మరో 9 మందిని కార్యవర్గ సభ్యులుగానూ సమావేశం ఎన్నుకుంది.

శ్రీ బి. సుబ్రహ్మణ్యం వందన సమర్పణ చేశారు.

రేచిని గ్రామంలో పశువులవ్యాధి

వందలాది పశువుల మృతి

ఆసిఫాబాద్ : నవంబర్ 16

అదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ తాలూకా రేచిని గ్రామంలో రెండు మాసాలనుండి ఎద్దు, ఆవులు, దున్నలు మరణిస్తున్నాయి ఒక్కొక్కటిగా మొదలవడం ప్రారంభించి ప్రస్తుతం రోజుకి 9 నుండి 10 వరకు పశువులు మరణిస్తున్నాయి. నేటికి దాదాపు 300కు మించి చనిపోయాయి.

ప్రభుత్వ పశువుల డాక్టరు వచ్చినా ఫలితము లేకపోయింది. ఒక్కొక్క ఇంటిలో 2 నుండి 4 వరకు దున్నే ఎద్దు చనిపోవుట వలన రైతులు తల్లడిల్లిపోతున్నారు. కావున ప్రభుత్వాధికారులు వెంటనే జోక్యం కలిగించుకొని విపరీతముగా నష్టపోయిన రైతులకు [illegible] అప్పులు [illegible] [illegible] కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ బి. [illegible] [illegible].

వివిధ ప్రాంతాల్లో బాలలదినోత్సవాలు

అనకాపల్లి, నవంబరు 16

విశాఖజిల్లా అనకాపల్లి "రామా బాలానంద సంఘం"వారు బాలల దినోత్సవం సందర్భంగా పట్టణ బాల బాలికలకు ఆటలు, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.

ఆటల పోటీలలో 60 మందికి చిత్రలేఖనంలో 12 మందికి ప్రథమ, ద్వితీయ, తృతీయ, ప్రత్యేక బహుమతు లివ్వబడ్డాయి.

14 వ తేది సాయంత్రం మున్సిపల్ హైస్కూలు ఆవరణలో జరిగిన యీ ఉత్సవంలో బాలల చిత్ర కళా ప్రదర్శన ఏర్పాటు చేయబడింది.

మున్సిపల్ కమీషనర్ శ్రీ వి. ఎస్. దేవర్ ముఖ్య అతిథిగా పాల్గొని, చిత్రకళా ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేశారు. సభకు బాలానంద సంఘం ఉపాధ్యక్షులు శ్రీకె. రామునాయుడు అధ్యక్షత వహించారు, మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎ. సత్యనారాయణ ప్రసంగించారు. బాలానంద సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ఎ. శర్మ నివేదిక నిచ్చారు. డా|| బి. హెచ్. వి. విశ్వనాథం విజేతలకు బహుమతి ప్రదానం చేశారు.

కావలిలో బాలల అందాల పోటీ

కావలిలో యీ నెల 13 న రోటరీ క్లబ్ ఆధ్వర్యాన అందాల బాలల పోటీలు నిర్వహించబడ్డాయి.

క్లబ్ అధ్యక్షులు శ్రీ, టి. రామకృష్ణ అధ్యక్షతన జరిగినసభలో బహుమతి ప్రదానం జరిగింది, మున్సిఫ్ మెజిస్ట్రేట్ శ్రీకె వి.ఎల్. నరసింహారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్రీ వై. బి.కె. మూర్తి క్లబ్ కార్యక్రమాలు వివరించారు సహాయ కార్యదర్శి శ్రీ టి. విజయకుమార్ వందన సమర్పణ చేశారు.

14 వ తేదీన కావలి విశ్వోదయ బాలుర పాఠశాలలో బాలల దినోత్సవం జరిగింది, బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎన్. ఆర్. కుమారస్వామి, విశ్వోదయ బాలికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని శ్రీమతి కె. భగిరధి పతాకావిష్కరణలు చేసి బాలల దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు.

తాలూకా సమాచార పౌర సంబంధ శాఖ వారు చలన చిత్ర ప్రదర్శనలను యేర్పాటు చేశారు.

మచిలీపట్నంలో

బాలల దినోత్సవం సందర్భంగా మచిలీపట్నంలో పోలీసు పెరేడ్ గ్రౌండ్సులో జరిగిన మార్చ్‌ఫాస్ట్‌కు విద్యా, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ ఎం.వి. కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రస్థాయి బాలల మహాసభ గుంటూరులో 1978 జనవరిలో జరుగుతుందన్నారు. డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంటు శ్రీ ఎస్. జోగారావు అధ్యక్షత వహించారు. జిల్లా పరిషత్ కార్యదర్శి శ్రీ వెంకటపతి రాజు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ టి. కోటేశ్వరరావు స్వాగతం చెప్పారు. శ్రీమతి పార్వతి జోగారావు బహుమతులు పంచిపెట్టారు.

బాలల అకాడమి కృషి ఫలితంగా యి ఉత్సవాలలో 3 వేలమంది పిల్లలు పాల్గొన్నారు. మచిలీపట్నానికి చెందిన వివిధ పాఠశాలల బాలబాలికలు వివిధ రకాల పోటీల పాల్గొన్నారు.

గవర్నమెంటు జనరల్ హాస్పిటల్ ఆధ్వర్యాన బాలల దినోత్సవం జరిగింది. మాజీ శాసనసభ్యులు శ్రీ [illegible]రావు అధ్యక్షతన జరిగిన సభలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు డా|| జె. యస్. రామకృష్ణమూర్తి, లేడీ యాంప్టిల్ కళాశాల ప్రిన్సిపాల్ కుమారి యస్. సుశీలాబాయి, జిల్లా మెడికల్ అండ్ హెల్తు ఆఫీసర్ డా|| పి. ప్రభాకరరావు, ఎన్. సి. సి. కమాండింగ్ ఆఫీసర్ మేజర్ యస్. ఆర్. రెడ్డి మాట్లాడారు.

ముందుగా డా|| వి. హనుమంతరావు (హాస్పిటల్ సూపరింటెండెంట్) స్వాగతం చెప్పారు. పిల్లల స్పెషలిస్టు డా|| యి. కృష్ణారావు వార్షిక నివేదిక చదివారు. శ్రీమతి యస్. ఆర్. రెడ్డి, శ్రీమతి పద్మావతీహనుమంతరావు బహుమతి ప్రదానం చేశారు. డా|| అశ్వనీకుమార్ వందన సమర్పణ చేశారు.

కాకినాడలో

కాకినాడలో యీనెల 14 న దినోత్సవం సందర్భంగా జరిగిన రంగ సభలో డా|| పి. యస్. మూ (గవర్నమెంటు జనరల్ హాస్పిట) పిల్లల ఆరోగ్య రక్షణపై నొక్కి చెప్పా

రంగరాయ మెడికల్ కళాశాల ప్రిన్సిపా డా|| టి. శ్రీనివాసన్ మాట్లాడుతూ పి తొలి రెండేళ్ళలో పెరుగుదల చాలా అవ మన్నారు. జిల్లా మహిళా, బాలల సం శాఖ అధికారి శ్రీమతి పి. రాజేశ్వరి కళాశాల నివేదిక చదివారు.

ఈ సందర్భంగా బాలల అకాడమీ ఆధ్వర్యాన బాలలకు జిల్లా స్థాయి సంగీత, పెయింటింగ్, వక్తృత్వ, వ్యాస ర గేయ రచన, నృత్య పోటీలు జరిగాయి. జిల్లా కలెక్టరు శ్రీ యస్. నారాయ విజేతలకు బహుమతు లిచ్చారు. ముం జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎన్. వి సింహం స్వాగతం చెప్పారు.

పాటల పోటీలు

బాలల దినోత్సవం సందర్భంగా దార, ప్రచారసంబంధాల శాఖవారు ఇక్కడ జరిపిన పాటల పోటీలలో కా లోని జిల్లా పరిషత్ ఓరియంటల్ హైస్కూ లుకు చెందిన కుమారి పి. సీత ప్ర బహుమతిని గెల్చుకుంది.

ద్వితీయ, తృతీయ బహుమతులను నగా డి. కొండయ్య, టి. సుశీల కున్నారు.

పోటీలను గానకళ సంపాదకులు శ్రీ శ్రీరామమూర్తి నిర్వహించారు.

జిల్లా ప్రజాసంబంధాల శాఖాధికారి పి. రామకృష్ణారావు స్వాగతం కారు.

ఆగ్నేయ రైల్వేలో 57 మంది ఉద్యోగులపై చర్యలు

కలకత్తా నవంబరు 17

గత సెప్టెంబరులో ముగిసిన మూడు మాసాలలో ఆగ్నేయ రైల్వేలోని శాఖ జరిపిన దాడులు, తన శాఖలో అనేక అవకతవకలకు పాల్పడుతున్న 57 మంది ఉద్యోగులను పటిసేసింది.

వీరిలో ఒకరిని సర్వీసు నుండి తొలగించటం, 5 గురి వేతనాలలో కోతవిధించటం. 26 మంది ఇంక్రిమెంట్లను నిలుపు చేయటం, 5 గురికి ప్రివిలేజిపాస్‌లను నిలుపు చేయటం. మరో 20 మందిపై వ్యక్తి క్రమశిక్షణా చర్యలు తీసుకోవటం జరిగిందని ఆగ్నేయ రైల్వే ప్రధాన ప్రజా సంబంధాల అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

మార్టేరులో అక్టోబరు విప్లవ వార్షికోత్సవం

మార్టేరు, నవంబరు 16

పశ్చిమ గోదావరి జిల్లా మార్టేరులోని శ్రీ వేణుగోపాల ఉన్నత పాఠశాలలో ఈనెల 14 న సోవియట్ విప్లవ వార్షికోత్సవ, నెహ్రూ జయంతి ఉత్సవ సభ సంయుక్తంగా జరిగాయి.

సోషలిస్టు ఎడ్యుకేషన్ సెంటర్ ఆధ్వర్యాన జరిగిన ఈ సభకు సత్యవరం గ్రామ సర్పంచ్ శ్రీ యస్. రామిరెడ్డి అధ్యక్షత వహించారు.

లొంగుత ఇస్కస్ కార్యదర్శి శ్రీ పి. రమణారావు స్వాగతం పలుకుతూ, సోవియట్ విప్లవ వార్షికోత్సవం, నెహ్రూ జయంతి ఉత్సవ ప్రాముఖ్యతను వివరించారు

భారత స్వాతంత్ర్య పోరాటంపై సోవియట్ విప్లవ ప్రభావం, నవభారత నిర్మాణంలో సోవియట్ కృషి అనే అంశాలపై శ్రీయుతులు వి. వీర్రాజు, బి. అప్పారావు, పి. రమణారావు, యం. అచ్యుతరామయ్య, వి. నర్సింహరాజు ప్రసంగించారు.

సోవియట్‌లో నెహ్రూ స్నేహ సహకారాలు అన్న అంశంపై జరిగిన వ్యాసరచన పోటీలో 30 మంది బాలబాలికలు పాల్గొన్నారు. విజేతలు 12 మందికి బహుమతుల నందచేయటం జరిగింది.

సభకు ముందు సోవియట్ సాహిత్యం, చిత్రాల ప్రదర్శన జరిగింది. ప్రతిభావంతులకు సభాధ్యక్షులు సోవియట్ సాహిత్యాన్ని బహూకరించారు.

సభికులకు [illegible] శ్రీ వి. వెంకటరెడ్డి వందన సమర్పణ చేశారు.

ఐదేళ్ళలో రు. 3,70 కోట్ల ఆదాయం నష్టం

న్యూఢిల్లీ, నవంబరు 1

1978 . 79 సంవత్సరం ప్రారంభించి ఐదు సంవత్సరాల మద్యపాన నిషేధాన్ని ప్రవేశ దంవల్ల దాదాపు రు. 3,700 కోట్ల ఆదాయం నష్టపోతామని రాజ్య సభకు నేడు తెలియజేయబడింది.

నాలుగు సంవత్సరాలకు మించని కాలంలో పూర్తి మద్య నిషేధాన్ని ప్రవేశ పెట్టేందుకు కాల పరిమితి కార్యక్రమాలను రూపొందించ వలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను కోర్ నట్లు విద్య, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టరు పి. సి. చందర్ నేడు లిఖిత పూర్వక సమాధానం తెలిపారు.

మద్యపాన నిషేధాన్ని ప్రవే పెటడంవల్ల [illegible] చేశారు. భక్తి చేసుకొనే [illegible] వ్యోగాలు కల్పించేందుకు ప్రభుత్వాలు ఏమి చర్యలు [illegible] పెట్టాయో లేక ఏమి చర్యలు తీసుకుంటాయి అని ఇప్పుడు చెప్పడం తొందరపాటు అవుతుందన్నారు. డి.

ఎయిర్ ఇండియా లాకౌటు

బొంబాయి, నవంబరు

ఎయిర్ ఇండియా ఇన్ ఫ్లైట్ డిపార్టుమెంటులో డిసెంబరు 2 లాకౌట్ అమలు జరుపుతామని నేడు జారీ చేసింది.

సీనియర్ చెక్ ఫ్లైట్ పైటుపర్సర్లు, అసిస్టెంటు ఫ్లైట్ ఎయిర్ హోస్టెస్‌లకు లాకౌటు వర్తిస్తుంది.

ఎయిర్ లైన్స్ మేనేజింగు శ్రీ కె. జి. అప్పుస్వామి మాట్లా లాకౌటువల్ల విమానాల సర్వీసులు తింటాయని, కొన్ని రంగాల్లో కొన్ని నిలిపి వేయాలని చెప్పారు.

బంగారం ధర పెరుగుదల

న్యూఢిల్లీ, నవంబర

బంగారంధర నేడు బులియన్ మార్కెట్ బాగా పెరిగిపోయింది. 10 గ్రాముల ధర ఎన్నడూలేని విధంగా రు. 690 కుంది. అది రు. 656 నుండి ఒకే 690కి పెరిగిపోయింది.

వచ్చే ఏడాదిలో రాజేశ్వరపురం చక్కెరఫ్యాక్టరీ క్రషింగ్ ప్రారంభం

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

ఖమ్మం, నవంబరు 16

ఖమ్మం తాలూకా రాజేశ్వరపురంలోని పాలేరు చక్కెర ఫ్యాక్టరీ 1978 డిసెంబరు నాటికి క్రషింగ్ ప్రారంభిస్తుందని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఇక్కడ చెప్పారు.

ఫ్యాక్టరీ నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం [illegible] జరిగిన ఒక [illegible] ప్రసంగిస్తూ రు. 7 కోట్లు వ్యయమయ్యే ఈ ప్రాజెక్టు నిర్మాణ కార్యక్రమాలు [illegible] కొనసాగుతున్నాయని [illegible] కార్పొరేషను ప్రకారం [illegible] ఆఫ్ హైదరాబాద్ మంజూరు చేసిన రు. 16 లక్షలు ఖమ్మం సహకార బ్యాంక్ మంజూరు చేసిన రు. 12 లక్షల రుణాలను ముఖ్యమంత్రి పంపిణీ చేశారు.

రు. 3/77 లక్షలు వ్యయమయ్యే రక్షిత మంచినీటి పథకానికి,ఆయనప్రారంభోత్సవం చేశారు. రు. 80 వేలు వ్యయమయ్యే సహకార గిడ్డంగికి శంకుస్థాపన చేశారు. [illegible] వర్కర్లకు కేంద్ర సహకార బ్యాంక్ మంజూరు చేసిన 21 [illegible] పంపిణీ చేశారు. సర్పంచ్ శ్రీ పి. సత్యనారాయణ స్వాగతం చెప్పారు.

ఖమ్మంలో మిర్చి మార్కెట్ యార్డుకు ప్రారంభోత్సవం

ఖమ్మంలో మిర్చి మార్కెట్ యార్డుకు ముఖ్యమంత్రి నిన్న ప్రారంభోత్సవం చేశారు. రు. 1.55 లక్షలు వ్యయమయ్యే [illegible] క్వార్టర్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

పార్లమెంట్ సభ్యులు శ్రీ జె కొండలరావు ఈ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహించారు. మార్కెటింగ్ శాఖమంత్రి శ్రీ కె. అచ్యుతరావు ప్రసంగిస్తూ తెలంగాణా ప్రాంతంలో ఈ మార్కెట్ యార్డ్ అత్యుత్తమమైన దన్నారు. మార్కెట్ కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు వి వీరయ్య, వి. వీరభద్రరావులు మంత్రులకు మెమొరాండం సమర్పించారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు [illegible] మార్గమధ్యంలో [illegible] గ్రామం [illegible] సాగర్ ఎడమ కాలువ కమాండ్ ఏరియా [illegible] ప్రాజెక్టును చూశారు. [illegible] రు. 30 వేలు ఖర్చుతో నిర్మించిన పంచాయతీ భవనానికి ప్రారంభోత్సవం చేశారు.

రూరల్ లైవ్‌స్టాక్ యూనిట్‌కు, [illegible] లైబ్రరీ యూనిట్‌కు శ్రీ వెంగళరావు శంకుస్థాపన చేశారు. నాగార్జున బ్యాంక్ మంజూరు చేసిన రు. 20 లక్షల రుణాలను ఖమ్మం తాలూకాలోని ఎనిమిది గ్రామాలకు చెందిన [illegible] వర్గాల [illegible] ముఖ్యమంత్రి పంపిణీ చేశారు. 1285 మందికి [illegible] 16 గ్రామాలలో భూమి పట్టాలను కూడా ఆయన పంపిణీ చేశారు.

హరిజనకాలనీకి శంకుస్థాపన

ఇదే గ్రామంలో హరిజన కాలనీలోని 21 ఇళ్ళ నిర్మాణానికి కూడా శ్రీ వెంగళరావు శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా నిర్మించబడుతున్న ఇలాంటి ఇళ్ళ నిర్మాణానికి ఒక్కొక్కదానికి ప్రభుత్వం 1 వెయ్యి, హౌసింగ్ బోర్డు రు. 2 వేలు సాయం [illegible] ప్రకటించారు. కమాండ్ ఏరియా అభివృద్ధి పథకం క్రింద వెంకటగిరి, [illegible] మండలంనుండి ఈ గ్రామానికి [illegible] రోడ్ల నిర్మాణం త్వరితంగా పూర్తి [illegible] ఆయన హామీ యిచ్చారు. [illegible] కమాండ్ ఏరియా అభివృద్ధికి రు. 1 కోటి [illegible] జరిగిందన్నారు. మార్కెటింగ్ శాఖమంత్రి శ్రీ అచ్యుతరావు [illegible] అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ జలగం కొండలరావు అధ్యక్షత వహించారు. శాసనసభ్యుడు శ్రీ [illegible] కాంతయ్య శ్రీ ఎ. రామారావు ప్రసంగించారు.

[illegible]నంపల్లి వాగుపై [illegible] శంకుస్థాపన

[illegible] నల్గొండ జిల్లాను [illegible] వాగుపై రు. 2 లక్షలతో [illegible] బ్రిడ్జికి శ్రీ వెంగళరావు శంకుస్థాపన చేశారు.

[illegible] శాఖమంత్రి శ్రీ [illegible] సభకు అధ్యక్షత వహించారు.

[illegible]బాలల దినోత్సవం

బాలలదినోత్సవం ఉత్సవాలసందర్భంగా [illegible]పట్టణంలో ఈనెల14నుండి 20వరకు [illegible] ఉత్సవం జరుగుతుంది. పిల్లలను [illegible] హైదరాబాద్ ఫిలిమ్స్ డివిజన్ [illegible] చేసిన చిత్రాలు "అన్ మోర్ [illegible]" "పంచతంత్ర" ప్రదర్శింపబడుతాయి.

సినిమాహాల్ ప్రారంభోత్సవం

రు. 5 లక్షల ఖర్చుతో సత్తుపల్లిలో నిర్మించిన శ్రీ వెంకటేశ్వర టాకీసు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నిన్న ప్రారంభోత్సవం చేశారు.

ఇందుకోసం రు. 2 లక్షలు రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి కార్పొరేషన్ ఆర్థిక సాయం అందజేసింది. సమాచార శాఖ డైరెక్టర్ శ్రీమతి రాజ్యలక్ష్మి పెండెకంటి ఆవిష్కరించారు. పార్లమెంట్ సభ్యులు శ్రీ జె. కొండలరావు అధ్యక్షత వహించారు. ప్రతి తాలూకాలో సినిమాహాలు నిర్మించేందుకు ప్రభుత్వం తగిన పద్ధతి అన్వేషిస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ ఎ. జగ్గారావు, శ్రీ జె అప్పారావు, శ్రీ కె.రామచంద్రరావు ప్రభృతులు స్వాగతం చెప్పారు.

రైతుల మెమొరాండం

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఖమ్మం జిల్లా పర్యటన సందర్భంగా 14 వ తేదీన నాగార్జున సాగర్ ఎడమకాలువ పని జరుగుతున్న తీరును పరిశీలించేందుకు వెళ్ళిన సందర్భంలో ఖమ్మం తాలూకా ముత్తగూడెం 109 వ మైలు వద్ద మెయిన్ కాలువకు ఒక తూము ఏర్పాటు చేయాలని ఆ గ్రామానికి చెందిన నాలుగు వందలమంది ప్రజలు తాలూకా కమ్యూనిస్టు సమితి నాయకులు శ్రీ వెంకటి రామకోటయ్య,శ్రీ మహమ్మద్ మౌలానా నాయకత్వాన ముఖ్యమంత్రికి మెమొరాండాన్ని సమర్పించారు.

ప్రజలు కోరినట్లు ఆ ప్రదేశంలో మెయిన్ కాలువకు తూము పెట్టించాల్సిందిగా తమ వెంటవున్న కెనాల్ చీఫ్ ఇంజనీరును ముఖ్యమంత్రి ఆదేశించారు.

ఈ తూము వల్ల ముత్తగూడెం ఏదులాపురం గ్రామాలో 2 వేల ఎకరాలు మాగాణి అవుతుంది.

[illegible]0 శాసనసభ స్థానాల్లో పోటీకి గ్రామాధికార్ల సంఘం నిర్ణయం

కడప, నవంబర్ 16

గ్రామాధికార్ల ప్రయోజనాల పరిరక్షణకు [illegible] వచ్చే శాసనసభ ఎన్నికలలో కనీసం [illegible] మంది అభ్యర్థులను నిలబెట్టాలని [illegible] గ్రామాధికార్ల సంఘం నిర్ణయించింది

ఈవారంలో జరిగిన సంఘం కార్యవర్గం [illegible] నిర్ణయించింది. గ్రామాధికార్లను [illegible] పరిగణించాలని కార్యవర్గం డిమాండ్ చేసింది.

"మేము ఏ పక్షం"

జ్యోతిర్మయిబాసు సందేహం

న్యూఢిల్లీ, నవంబరు 16

లోక్‌సభలో మార్క్సిస్టుపార్టీ గ్రూపు గుర్తింపు సంక్షోభానికి లోనయినట్లు ఆ గ్రూపు నాయకుడు శ్రీ జ్యోతిర్మయి బాసుకు నిన్న సందేహం వచ్చింది.

కాంగ్రెసు పార్టీ పాలకవర్గము [illegible] అడ్వర్టైజ్‌మెంట్లపై న్యాయశాఖ మంత్రి శ్రీ శాంతి భూషణ్ జవాబిస్తుండగా అనుబంధ ప్రశ్నలకై పట్టుబడి చేస్తున్న కొంతమంది అధికారపార్టీ సభ్యులను స్పీకర్ సముదాయించ ప్రయత్నిస్తూ యిలా అన్నారు.

జనతాపార్టీ సభ్యుల వైపు వేలు చూపించి అనుబంధ ప్రశ్నలు వేసేవారికి అధికార పక్ష సభ్యులకు మాత్రమే అవకాశం కల్పించబడి ప్రతిపక్ష సభ్యులకు కూడా అవకాశమివ్వాలి. అని కాంగ్రెస్ వారి వైపు వేలు చూపించి అన్నారు. ఈసందర్భంగా కాంగ్రెస్, జనతా పార్టీల వారికి మధ్యన కూర్చునివున్న మార్క్సిస్టుపార్టీగ్రూపును స్పీకర్ ప్రస్తావించలేదు.

వెంటనే జ్యోతిర్మయిబాసు లేచి అటు అధికార పక్షం కాదన్నారు యిటు ప్రతిపక్షం కాదన్నారు మరి మధ్యలో వున్న మేం ఎవరం పార్? అని ప్రశ్నించారు.

ఈ గుర్తింపు సంక్షోభాన్ని స్పీకర్ పరిష్కరించలేకపోయారు. "ఏమికాదనడం లేదండి, మీరు చాలాముఖ్యమైనవారు" అని మాత్రమే అన్నారు. దానితో సంతృప్తి పడని [illegible] శ్రీబాసు యింకేమీమాట్లాడకుండా కూర్చున్నారు.

తమిళనాడు తుపాను బాధితులకు కేంద్రసాయం

ప్రధానికి అఖిలపక్ష ప్రతినిధుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబర్ 17

తమిళనాడు తుపాను బాధిత ప్రాంతాలకు కేంద్రం భారీఎత్తున సాయం అందించాలని అక్కడినుండి వచ్చిన అఖిలపక్ష పార్లమెంటుసభ్యుల బృందం ప్రధాని శ్రీ మొరార్జీకి విజ్ఞప్తి చేసింది

రాష్ట్రప్రభుత్వం ఒక్కటే సహాయకార్యకలాపాలు చేపట్టలేనంత తీవ్రంగా నష్టం జరిగిందని తెలిపారు. ప్రతినిధివర్గంలో శ్రీయుతులు సి. సుబ్రహ్మణ్యం, యం. కళ్యాణసుందరం, కె.టి కోసలం,ఎస్.డి సోమసుందరం కుమారి అనందన్ వున్నారు.

కేంద్రం సాధ్యమైనంత సాయం చేయగలదని ప్రధాని హామీ ఇచ్చారు.

అంతకుముందే విషయమై ఆర్థికమంత్రి, రక్షణ మంత్రులను శ్రీ సోమసుందరం నాయకత్వాన అన్నా డి యం.కె. ప్రతినిధి వర్గం కలుసుకుంది

రాష్ట్రానికి అవసరమైననిధులు కల్పించగలమని ఆర్థిక మంత్రి శ్రీ పటేల్ హామీ ఇచ్చారు. సహాయ కార్యక్రమాల్లో రక్షణ సిబ్బంది పాల్గొన గలదని శ్రీ జగ్‌జీవన్‌రాం తెలిపారు

ఇంద్రజిత్ గుప్తా విజ్ఞప్తి

మద్రాసు, నవంబరు 17

ఇటీవల తమిళనాడులో సంభవించిన భీభత్సమయిన తుపాన్, వరదలకు గురైన వారికి సహాయంగా పోర్టు, డాక్ కార్మికులు ప్రత్యేకించి మద్రాసు ఓడరేవు కార్మికులు ఒకరోజు వేతనాన్ని విరాళంగా యివ్వవలసిందిగా అఖిల భారత పోర్టు అండ్ డాక్, వాటర్ ఫ్రంట్ వర్కర్సు ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ ఇంద్రజిత్ గుప్తా విజ్ఞప్తి చేశారు.

ఈ వరదల్లో చనిపోయిన వారిపట్ల ఆయన తన తీవ్రసంతాపం తెలియజేశారు ప్రకృతి శక్తుల ఫలితంగా మున్నెన్నడూ లేని విధంగా ఆస్తులు ప్రాణాలకు నష్టం వాటిల్లడం పట్ల శ్రీ గుప్తా తన ఆందోళనను ప్రకటిస్తూ ఒక ప్రకటన విడుదలచేశారు,

ప్రభుత్వం తీసుకునే సహాయ చర్యలకు తోడుగా దేశప్రజలు ప్రత్యేకించి కార్మిక వర్గం సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు,

మధు దండావతే మద్రాసు రాక

మద్రాసు, నవంబరు 17

రైల్వే శాఖ మంత్రి శ్రీ మధుదండావతే నేటి ఉదయం ఢిల్లీనుండి మద్రాసు వచ్చారు అనంతరం తమిళనాడు దక్షిణ రాష్ట్రాల్లో తుపాన్‌కు గురైన ప్రాంతాల పర్యవేక్షణ కొరకు విమానంలో తిరుచిరాపల్లి వెళ్ళారు.

దక్షిణ రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ ఆర్. ఎం. సాంబమూర్తి, రైల్వే అధికార్ల బృందం మంత్రిని అనుసరించారు. ఈ రోజు సాయంకాలానికి వారు మద్రాసుకు చేరుకో వచ్చునని భావిస్తున్నారు.

అధికారంలో వుండే నైతిక హక్కు అర్స్‌కు లేదు

-నిజలింగప్ప

బెంగుళూరు, నవంబరు 16

రాష్ట్రంలో శాంతి భద్రతను కాపాడలేని కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్‌కు ఇక ఏమాత్రం అధికారంలో కొనసాగే నైతిక హక్కు లేదని జనతా పార్టీ నాయకులు శ్రీ యస్. నిజలింగప్ప నేడిక్కడ అన్నారు.

ఆయన ఇక్కడ ఒక పత్రికా గోష్ఠిలో శ్రీ దేవరాజ్ అర్స్ మంత్రి వర్గాన్ని రద్దు చేయమని ఇదివరకే తాను ప్రధాని శ్రీ మొరార్జీదేశాయికి లేఖ వ్రాసినట్లు ఆయన తెలిపారు.

రాష్ట్రంలో పోలీసులు శాంతి భద్రతల పరిస్థితిని కాపాడగలిగిన పరిస్థితిలో లేరని, ఇది ఇటీవల రాష్ట్రంలో మాజీ ప్రధాని పర్యటన సందర్భంగా జరిగిన హింసాయుత ఘటనల వలన రుజువయిందని ఆయన అన్నారు.

ఈ విషయంలో చర్య తీసుకోవడానికి కొన్ని రాజ్యాంగ సంబంధమైన అంశాలను అనుసరించాల్సి వుందని ప్రధాని తనకు సమాధానం వ్రాసినప్పటికీ, "కేంద్రం ఈ విషయంలో విపరీతమైన జాప్యం" చేస్తున్నదని తాను భావిస్తున్నానని తెలిపారు

శ్రీ అర్స్‌మీద, ఆయన సహచరులమీద గల ఆరోపణలను గ్రోవర్ కమిషన్ విచారణ వెల్లడయ్యేంతవరకు కేంద్రం ఆగకూడదని ఆయన అన్నారు.

శ్రీమతిగాంధీ దావణగిరి పర్యటన సందర్భంగా పోలీసుల మితిమీరినచర్యలను తాను ప్రత్యక్షంగా చూశానని, పోలీసులు శాంతియుతంగా నల్లజండాల ప్రదర్శన జరుపుతున్నవారిని కొట్టారని అన్నారు.

అంతేగాకుండా అక్కడ కల్లోలాన్ని సృష్టించడానికి గూండాలను పిలిపించగా, పోలీసులు మౌన ప్రేక్షకుల్లా చూస్తూ వుండిపోయారని శ్రీ నిజలింగప్ప చెప్పారు.

అత్యవసరంగాని, [illegible] ప్రభుత్వం ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తున్నదని కూడా ఆయన ఆరోపించారు

గ్రోవర్ కమిషన్ విచారణలో దోషులుగా తేలిన వారిని కఠినంగా శిక్షించాలని భవిష్యత్‌లో ఇలాంటి అవినీతి కార్యకలాపాలు సాగకుండా చూడాల్సి వుందని అన్నారు.

"రాష్ట్రంలో మీరు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు అవినీతి లేదా ?" అని ఒక విలేకరి ప్రశ్నించగా "అంత ఎక్కువగా లేదు" అని ఆయన సమాధానం ఇచ్చారు.

రైతుల ప్రయోజనాలు కాపాడటానికి ముతక ఆహారధాన్యాలకు క్వింటాల్ రు 100 ధరను కేంద్రం నిర్ణయించాలని ఆయన కోరారు.

ముతక ఆహారధాన్యాలైన జొన్న,రాగికి కనీసం క్వింటాలు ధర రు. 100 వుండాలని, ప్రస్తుతమున్న గోధుమ కొనుగోలు ధర క్వింటాలు రు. 110 నుండి రు. 116కు పెంచాలని కూడా ఆయన కేంద్రాన్ని కోరారు.

బియ్యం క్వింటాల్ రు. 150 నుండి రు. 160 లోపుగా అమ్మడానికి వీలుగా ధాన్యం ధర క్వింటాలు రు. 100 నుండి రు. 105 లోపు నిర్ణయించాలని కూడా కోరారు.

సి.ఎస్.ఐ.ఆర్.పై ప్రభుత్వ నియంతృత్వమేమీ లేదు

పునర్వ్యవస్థీకరణను వ్యతిరేకించేవారే పేచీకోర్లని మొరార్జీ విమర్శ

న్యూఢిల్లీ, నవంబర్ 17

శాస్త్ర పారిశ్రామిక పరిశోధనామండలి [సి. ఎస్ ఐ ఆర్.] పునర్వ్యవస్థీకరణ విషయం లో ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తోందన్న విమర్శను ప్రధాని శ్రీ మొరార్జీ నిరాకరించారు

"ఏ నిర్ణయాన్ని నియంతృత్వంతో రుద్దే సమస్య లేదు. ఈ దేశంలో నియంతలా వ్యవహరించాలని మేమనుకోవటంలేదు" అని రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

సి. ఎస్ ఐ. ఆర్ కు సంబంధించి "పేచీకోర్లుగా" తాము వ్యవహరించడం లేదని దీని విషయంలో [illegible] వారే పేచీకోర్లని అన్నారు.

పునర్వ్యవస్థీకరణ ప్రతిపాదనలను సి ఎస్ ఐ ఆర్. గవర్నింగ్ బాడీ పరిశీలించింది. ప్రభుత్వ ప్రతిపాదనల ఉద్దేశాన్ని హర్షించింది. వినియోగదార్లకూ శాస్త్ర సంస్థలకూ మధ్య సంబంధాలుండాలని, దానివల్ల దేశం అవసరాలకు తగిన పరిశోధన సాగుతుందని అంగీకరించిందన్నారు

లేబరెటరీలు [illegible] వివిధ రంగాలకు ఉపయోగ పడుతున్న అంశాన్ని గవర్నింగ్ బాడీ దృష్టిలోకి తీసుకున్నది సి ఎస్ ఐ ఆర్. పరిధిలోనే తగు నిర్మాణాత్మక మార్పులు చేయాలని, లేబొరేటరీలు తమ లక్ష్యాలకు తగినంత బాధ్యతా యుతంగా పనిచేసేలా చూడాలని గవర్నింగ్ బాడీ భావించిందని శ్రీ మొరార్జీ దేశాయ్ చెప్పారు. నవంబరు 23 న జరగనున్న సొసైటి సమావేశంలో అంశాన్ని పరిశీలిస్తుందని చెప్పారు.

సైన్స్ అండ్ టెక్నాలజీ కమిటీ, ఇండియన్ అకాడమి ఆఫ్ సైన్సెస్‌వంటి సంస్థలను సంప్రదించాలని శ్రీ ఎస్. పి. నందా చేసిన సూచనను ప్రధాని తిరస్కరించారు. సి.ఎస్ ఐ ఆర్ ను ఏర్పరిచేటప్పుడు ప్రభుత్వం ఈ సంస్థలను సంప్రదించలేదని ఆయన అన్నారు. "ప్రభుత్వం తగు వ్యక్తులతో సంప్రదించింది. వారు కూడా శాస్త్రజ్ఞులు. వారి సలహాపైనే ప్రభుత్వం ఈ నిర్ధారణకు వచ్చింది" అని శ్రీ దేశాయ్ అన్నారు,

"నిర్ణయాన్ని ఎవరిపైనా రుద్దడంలేదు. దీన్ని పరిశీలించినది సి. ఎస్ ఐ. ఆర్. గవర్నింగ్‌బాడీ దీన్ని పరిశీలించింది. ఈ విషయంలో ఇతర సంస్థలతో ఎందుకు సంప్రదించాలో నాకు అర్థం కావడంలేదు" అని ప్రధాని చెప్పారు.

తలపెట్టిన పునర్నిర్మాణానికి తప్పు వ్యాఖ్యానం ఇవ్వడానికి కొందరు ప్రయత్నిస్తున్నారని ఆయన అన్నారు. "సి. ఎస్ ఐ ఆర్ ను రద్దుచేయడంలేదు.దాన్ని రద్దు చేసే సమస్యేలేదు, సగానికిపైగా లేబొరేటరీలు సి. ఎస్. ఐ. ఆర్. లోనే వుంటాయి, కొన్నింటిని అందుకు సంబంధించిన మంత్రిత్వశాఖలకు బదిలీచేయడం జరుగుతుంది" అని ప్రధాని చెప్పారు.

శ్రీ హెచ్. డి. మాలవీయా విమర్శకు ప్రధాని జవాబిస్తూ సి యస్ ఐ ఆర్ పునర్నిర్మాణంలో ఏ అంతర్జాతీయ సంస్థ సలహా యివ్వలేదన్నారు, వారు సూచనలు సలహా యివ్వరు, వారు సూచనలు చేయవచ్చు, వాటిని ఆమోదించడమా, తిరస్కరించడమా అన్నది మనం చేయవలసిన పని, ఈ విషయంలో అంతర్జాతీయ సంస్థ సలహా ప్రస్తావన మొదటిసారిగా వింటున్నాను అని అన్నారు.

ప్రభుత్వ నిర్ణయం తన స్వంత నిర్ధారణపై ఆధారపడిందే ఎవరైనా సలహా ఇవ్వవచ్చు. శ్రీ మాలవీయా నుంచి కూడా సలహా కోరుతున్నాను. అయితే ప్రభుత్వం తన స్వంత నిర్ణయం తీసుకుంటుంది అని చెప్పారు.

లంగర్ చుట్టల కార్మికుల నిరాహారదీక్ష

నెల్లూరు, నవంబరు 17

ఐ ఎన్, టి, యు సి. యూనియన్‌కు చెందిన 80 మంది లంగర్ చుట్టల ఫ్యాక్టరీ కార్మికులు నేడు రంగనాయకులు పేటలోని ఫ్యాక్టరీ ముందు మూకుమ్మడి నిరాహార దీక్ష ప్రారంభించారు.

తమ సమస్యల సాధనకై గత 45 రోజులుగా కార్మికులు ఆందోళన జరుపుతున్నారు. నెల రోజుల నుండి [illegible] రిలే నిరాహారదీక్షలు జరుపుతున్నారు.

కనీస వేతనాల ప్రకారం పూర్తిగా [illegible] 1976 సంవత్సరానికి బోనస్, గత మూడు సంవత్సరాలనుండి ఎరియర్సు, పండుగ సెలవులకు వేతనాలు, చెల్లించాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

శ్రీ ఎల్. వి. కృష్ణారెడ్డి అధ్యక్షతన నిన్న జరిగిన యూనియన్ జనరల్‌బాడీ సమావేశంలో నిరాహారదీక్ష జరపాలని నిర్ణయం తీసుకోబడింది.

శ్రీ ఎన్. వి. కృష్ణారెడ్డి, శ్రీ పి. రామకోటయ్య కార్మికుల న్యాయమైన పోరాటానికి తమ సంఘీభావాన్ని తెలియ చేశారు.

యూనియన్ అధ్యక్షులు శ్రీ ఎల్. వి. కృష్ణారెడ్డి నిరాహారదీక్ష శిబిరానికి ప్రారంభోత్సవం జరుపుతూ మార్క్సిస్టుపార్టీ, సి ఐ టి యు. మినహా మిగతా అన్ని పార్టీలు ట్రేడ్ యూనియన్లు కార్మికుల న్యాయమైన పోరాటాన్ని బలపరుస్తున్నాయని తెలిపారు.

లంగర్ చుట్టల కార్మికుల పోరాటం విజయవంతం కావాలని శ్రీ పి. రామకోటయ్య, శ్రీ కె. వి. రమణయ్య, శ్రీఎన్. వి. కృష్ణయ్య, శ్రీ బి. వెంకటయ్య, శ్రీ వి. రామరాజు, శ్రీ పి. ప్రకాశం ప్రభృతులు కోరారు.

మేనేజిమెంటుకు వత్తాసు నిచ్చే సి. ఐ.టి. యు. చర్య

నిరాహారదీక్షా శిబిరంవద్ద కార్మికుల నుద్దేశించి శ్రీ ఎల్. వి. కృష్ణారెడ్డి, శ్రీ పి. రామకోటయ్య ప్రసంగిస్తున్నప్పుడు "సి. ఐ టి యు. జిందాబాద్" "సి ఐ టి యు. ఒప్పందం జిందాబాద్" అంటూ ప్రదర్శన జరుపుకుంటూ సి. ఐ. టి. యు. కార్యకర్తలు రావడంతో [illegible] నెల్లూరు ప్రజలు ఆశ్చర్యచకితులయ్యారు.

కార్మికులు జరుపుతున్న న్యాయమైన పోరాటానికి వ్యతిరేకంగా సి. ఐ. టి,యు , మార్క్సిస్టుపార్టీ నాయకత్వం లంగర్‌చుట్టల కంపెనీ మేనేజిమెంటును బాహాటంగా బలపరచడాన్ని ప్రజలు అసహ్యించుకుంటున్నారు.

ఈ న్యాయమయిన కోర్కెల సాధనకై పోరాటం జరుపుతున్న ఐ యన్. టి. యు. సి. కార్మికులను రెచ్చగొట్టడానికే ఇది ఉద్దేశింపబడిందని భావిస్తున్నారు.

'రాజకీయ దురుద్దేశ్యంతో నిరాధార ఆరోపణలపై నా అరెస్టు'

ప్రభుత్వ రివిజన్ పిటిషన్‌కు ఇందిరాగాంధీ జవాబు

న్యూఢిల్లీ, నవంబర్ 17

తనను "నిరాధారంగా, దురుద్దేశంతో" అరెస్టు చేశారని, దీని "నోటి మాటగా గాని, వ్రాతా రూపంలో గాని [illegible] సాక్ష్యాధారాలు లేవు" అని మాజీ ప్రధాని శ్రీమతి గాంధీ అన్నారు

అక్టోబర్ 4 వ తేదీన తన విడుదలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం దాఖలు చేసిన రివిజన్ పిటిషన్ మేరకు ఢిల్లీ హైకోర్టు జారీ చేసిన నోటీసుకు ఆమె సమాధాన మిచ్చారు. తనను "పథకం ప్రకారం అప్రతిష్టపాల్జేసి, అవమానించడమే" దీని ఉద్దేశమని శ్రీమతి గాంధీ తెలిపారు.

తన గురించిన సమాచారాన్ని విశ్వసించేందుకు ఆధారాలున్నాయన్న వాదనను ఆమె నిరాకరించారు. తప్పుడు దాఖలు చేసిన ప్రథమ సమాచార నివేదిక (ఎఫ్ ఐ ఆర్)"నివేదిక'పై ఆధారపడినవనీ దాన్ని ఒకటి రెండుసార్లు [illegible] చెప్పారు.

భారత శిక్షాస్మృతిలో సెక్షన్ 120.బి, 1947 అవినీతి నిరోధక చట్టం సెక్షన్లు 5(2), 5 (1) (డి)గణనీయమైన నేరాలు సెక్షన్ 5 (2), సెక్షన్ 5 (1)(డి) క్రింద సి. బి, ఐ దాఖలు చేసిన కేసు మేరకు అక్టోబరు 3వ తేదీ సాయంత్రం ఆమెను అరెస్టు చేశారు,

అయినప్పటికీ, దరిమిలా ఆరోపించిన నేరాలు ఎన్నికల అవసరాలకోసం ఒక ప్రైవేటు కంపెనీకి చెందిన వాహనాలు సంపాయించటం, ఒక ఫ్రెంచి కంపెనీకి అక్రమంగా లాభం చేకూర్చేందుకు, కాంట్రాక్టు చేసుకోవటం

అరెస్టు చేసిన రాత్రి శ్రీమతి గాంధీని ఉత్తరఢిల్లీ పోలీసు ఆఫీసర్స్ మెస్‌లో ఉంచి మర్నాటి ఉదయం చీఫ్ మెట్రో పాలిటన్ మేజిస్ట్రేట్ శ్రీ ఆర్. దయాళ్ ముందుంచారు. శ్రీ దయాళ్ ఒక సుదీర్ఘమైన ఉత్తర్వులో ఆమెను విడుదల చేశారు [illegible] వ్రాతా రూపేణా కాని తన ముందెలాంటి సాక్ష్యాధారాలు ఉంచలేదని సి బి ఐ. చెప్పిన మేరకైనా ఆరోపణలకు తగిన ఆధారాలున్నాయని విశ్వసించడానికి వీల్లేకుండా వుందని శ్రీ దయాళ్ తెలిపారు.

కేంద్రానికి పిటిషన్ పెట్టే అధికారం లేదు

శ్రీమతి గాంధీ తన సమాధానం ప్రారంభంలో ఇలా తెలిపారు :

ప్రభుత్వ రివిజన్ పిటిషన్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 227 లోని సెక్షన్ 1973 శిక్షా స్మృతిలో సెక్షన్ 397, 482 కిందికిరాదు.

తనను ఢిల్లీరాష్ట్రంవారు అరెస్టు చేశారని చెప్పబడుతోంది కనుక భారత ప్రభుత్వం పిటిషనర్ కాలేదు. అందువల్ల రివిజన్ పిటిషన్‌పై కేవలం పబ్లిక్ ప్రాసిక్యూటర్ మాత్రమే సంతకంచేసి ఉండాల్సింది.

సాక్ష్యాధారాలు లేనందున తనను విడుదల చేస్తూ దయాళ్ యిచ్చిన ఉత్తర్వు ఒక్కటే సరైనది. ఈ ఉత్తర్వువల్ల దర్యాప్తు నిలిపి వేసినట్లు కాదని వాదించబడింది. దానికి శ్రీమతి గాంధీ యిలా జవాబిచ్చారు.

ప్రధాని, హోంమంత్రుల ప్రకటనలు అక్రమం

"అరెస్టు నిరాధారమయినదని మెజిస్ట్రేట్ యిచ్చిన ఉత్తర్వులో వెల్లడయిన అంశాలను కొట్టిపారవేసి రాజకీయ ప్రతిష్ట కాపాడు కునేందుకే" కేంద్రం పిటిషన పెట్టింది. దీనిపై ప్రధానమంత్రి, హోంమంత్రుల ప్రకటనలు [illegible] దీని వెనుకగల రాజకీయ దురుద్దేశం అవగత మవుతోంది. పిటిషన్ ముసుగులో మేజిస్ట్రేటును అప్రతిష్ట పాల్జేయడానికి, ఉత్తర్వుపై వ్యాఖ్యానాలుచేసి, ఈ గౌరవనీయమైన కోర్టును ప్రభావితం చేయడానికి వారు యత్నించారు

తగిన కేసును రూపొందించేందుకు కావలసిన వ్యవధి సి బి. ఐ. కి ఇవ్వలేదంటే దీనిలోని "కక్ష సాధింపూరితమైన రాజకీయ దురుద్దేశం' స్పష్టమవుతున్నాయి.

కేంద్ర హోం మంత్రి పత్రికలకు విడుదల చేసిన ఎఫ్ ఐ ఆర్. ను కూడా తన కివ్వలేదని శ్రీమతి గాంధీ ఫిర్యాదు చేశారు. గుజరాత్ సభల్లో ప్రసంగించేందుకు తాను వెళ్ళే ముందే అరెస్టు జరిపి తనను అప్రతిష్ట పాల్జేయడమే దీని మొత్తం ఉద్దేశం. విడుదల తర్వాత గుజరాత్‌లో తాను "బ్రహ్మాండమైన సభల్లో" ప్రసంగించానని ఆమె తెలిపారు.

ఎయిర్ ఇండియా భవనంలో టైం బాంబు

కౌలాలంపూర్, నవంబరు 16

కౌలాలంపూర్‌లోని ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ స్థానిక ఆఫీసు భవనంలో [illegible] చెందిన అంతర్జాతీయ [illegible] ముఠా టైంబాంబు పెట్టినందువల్ల అనేక అంతస్తులుగల ఆ భవనంలో కొంత భాగం దెబ్బతింది.

14 అంతస్తులుగల ఆ కార్యాలయంలో [illegible] బాత్‌రూమ్‌లో టైంబాంబు పెట్టారు, స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 9.32 గంటలకు, ఆ సమయం బాంబు 13 నిమిషాల ముందే పేలిపోయింది.

బాంబు పేలుడుకు మొత్తం బిల్డింగ్ అంతా కదిలిపోయింది, అందులో కొంత భాగం [illegible] జారిపోయింది. కిటికీ అద్దాలు, ప్రక్కనే వున్న [illegible] వాహనం [illegible] అయిపోయాయి.

ముగ్గురు పోలీసులు, ఎయిర్ ఇండియా ఆఫీసరుకు కొద్దిలో చావు తప్పింది. వీరిలో యిద్దరికి [illegible] ప్రదేశంలో [illegible], కొద్దిపాటి గాయాలు తగిలాయి.

నాగాలాండ్‌లో ఎన్నికల ప్రచారం ముగింపు

కోహిమా, నవంబరు 17

రేపటినుండి ఎన్నికలు జరుగనున్న నాగాలాండ్‌లో నిన్న మధ్యాహ్నానికి ఎన్నికల ప్రచార కార్యక్రమం ముగిసింది

మొత్తం ఏడు జిల్లాలలో 843 పోలింగ్ బూత్‌లలో దాదాపు 3 60 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకుంటారు.

ఎన్నికల రంగంలో మొత్తం 203 మంది అభ్యర్థులు వున్నారు. వారిలో యు.డి ఎఫ్. 59, కాంగ్రెసు 38, ఎన్.ఎన్. ఓ 31, ఇండిపెండెంట్లు 75, జనతాపార్టీ యు.డి.ఎఫ్ కు తోడ్పాటునిస్తున్నది. 11 నియోజక వర్గాల్లో ముఖాముఖి పోటీ. 24 నియోజక వర్గాల్లో ముక్కోణపు పోటీ, 24 నియోజక వర్గాల్లో బహుముఖ పోటీ జరుగుతుంది.

యథావిధిగా యూరియా సరఫరా

సోవియట్ హామీ

మాస్కో, నవంబరు 17

ఒప్పందంలో హామీ ఇచ్చిన మేరకు ఈ సంవత్సరం యూరియా సరఫరా చేస్తామని సోవియట్ ప్రభుత్వం భారతదేశానికి హామీ ఇచ్చింది.

సోవియట్ విదేశీ వాణిజ్య డిప్యూటి మంత్రి ఐ టి గ్రిషిన్‌తో భారత రాయబారి ఐ. కె. గుజ్రాల్ తన్నుకు సందర్భంగా ఈ హామీ పునరుద్ఘాటించబడింది

సోవియట్ యూనియన్ ఈ సంవత్సరం 2 20,000 టన్నుల యూరియా సరఫరా చేయవలసి వుంది.

కలాచాయు వేగవంతంగా ఈ సంవత్సరాంతంలోపు మొత్తం సరకు సరఫరా చేస్తామని సోవియట్ మంత్రి చెప్పారు.

శ్రీమతి గాంధీపై హక్కుల తీర్మానం ప్రతిపాదనకు లోక్‌సభ అనుమతి

న్యూఢిల్లీ, నవంబరు 16

మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీపై సభాహక్కుల తీర్మానాన్ని ప్రతిపాదించేందుకు లోకసభ నేడు జనతా సభ్యులు శ్రీమధులిమాయేకు అనుమతించింది.

శ్రీమతి గాంధీ దోషి అని సభా హక్కుల కమిటీ నిర్ధారించితే ఆమెను జైలుకు పంపించాలని శ్రీమధులిమాయే కోరారు.

"ప్రేక్షకుల గ్యాలరీనుండి కరపత్రాలు విసరటం లేక నినాదాలు చేయటం ద్వారా సభ హక్కులను ఉల్లంఘించిన వ్యక్తులకు జైలుశిక్ష విధించటంలో సభ ఎన్నడూ వెనుకాడలేదు అలాగే శ్రీమతి గాంధీకూడా నేరంచేస్తే జైలుకు పంపించవలసిందే" వేలాది మంది ప్రజలను దుర్భర పరిస్థితులలో వుంచటమే గాక యీ సభను తన అధీనంలో వుంచుకున్నారు." అని అన్నారు.

శ్రీమతి గాంధీ ప్రోద్బలంపై సి. బి. ఐ దాడులకు గురైన అధికారులు, మాజీ పరిశ్రమల మంత్రి శ్రీ టి. ఎ. పాయ్, వాణిజ్య మంత్రి శ్రీ డి పి. చటోపాధ్యాయ తదితరులిచ్చిన [illegible] పత్రికా వార్తల ఆధారంగా శ్రీ లిమాయే హక్కుల తీర్మానాన్ని ప్రతిపాదించారు. ఆరు నెలల లోపు నివేదిక సమర్పించాలనే ఆదేశాలతో హక్కుల కమిటీకి దీనిని నివేదించాలని కోరారు,

శ్రీమతిగాంధీపైనా, ఆమెప్రైవేట్ కార్యదర్శి శ్రీ ఆర్. కె. ధావన్‌పైనా, సి.బి.ఐ మాజీ అధిపతి శ్రీ డి. సేన్‌మీద విడివిడి హక్కులతీర్మానాలు సభముందు వున్నాయి.

సభలో నిన్నకొంత వాగ్వివాదం అనంతరం రెండు తీర్మానాలను స్వీకరించటంపై రూలింగ్‌ను వాయిదా వేసుకున్నస్పీకర్ ఈ రోజు ప్రశ్నోత్తరాలు ముగిసిన వెంటనే 222, 225 సభ నిబంధనల క్రింద యీ అంశాన్ని సభ ముందు వుంచుతున్నానని అన్నారు.

హక్కుల తీర్మానానికి సభ అనుమతి కోరే ముందు శ్రీ లిమాయే మాట్లాడుతూ సంజయ్‌గాంధీ మారుతికారు కంపెనీకిసంబంధించిన యంత్రాలు, కారు ప్రొటోటైప్ దిగుమతిపై తాను వేసిన ప్రశ్నలను లోక్‌సభ సెక్రటేరియేట్ స్వీకరించటం పైనా, తన ప్రశ్నకు అధికారులు సమాధానాన్ని సేకరించనీయకుండా నిరోధించటంపై నాలాంటి తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నట్లు చెప్పారు

దీనిపై మరో జనతా సభ్యుడు శ్రీకన్వర్‌లాల్ గుప్తా మాట్లాడుతూ లోక్‌సభ స్పీకర్ "సెక్రటేరియేట్ గతంలో ప్రధానమంత్రి సెక్రటేరియట్ అనుబంధంగా" చేయటం జరిగిందని, ఇటువంటి పరిస్థితి భారతదేశ పార్లమెంటు చరిత్రలో ఎన్నడూ ఏర్పడలేదన్నారు.

మజగాన్‌డాక్‌లో పోలీసు కాల్పులు

47 మందికి గాయాలు

బొంబాయి నవంబర 16

ఇక్కడి మజగాన్‌డాక్‌లో ఈ రోజు రెండు ప్రత్యర్థి గ్రూపుల మధ్య జరిగిన ఘర్షణల్లోను, పర్యవసానంగా పోలీసులు జరిపిన బాష్పవాయువు, లాఠీఛార్జీ, కాల్పుల్లో 47 మంది గాయపడ్డారు.

1976-77 సంవత్సరానికి సంబంధించిన బోనస్ సమస్యపై మజగావ్ డాక్ యాజమాన్యంతో చర్చలు జరపడానికి ఏ యూనియన్‌కు హక్కు వుందన్న సమస్యపై ప్రత్యర్థి యూనియన్లకు చెందిన దాదాపు 3 వేలమంది కార్మికుల మధ్య ఘర్షణ జరిగింది. ఫలితంగా యాజమాన్యం తాత్కాలికంగా డాకు మూసివేసి పోలీసులను పిలిపించింది.

ప్రత్యర్థి గ్రూపుల రాళ్ల విసరకంతల్లో 23 మంది పోలీసులు, ముగ్గురు డాక్ భద్రతా సిబ్బంది సభ్యులు గాయపడ్డారని పోలీసులు తెలిపారు, అప్పుడు పోలీసులు బాష్పవాయువు, లాఠీచార్జి ప్రయోగించారు, ఆ తర్వాత కాల్పులు జరిపారు,

కాల్పుల్లో గాయాలు తగిలిన 8 మందిని సమీప ఆస్పత్రిలో చేర్చారు లాఠీచార్జిలో 13 మంది కార్మికులు గాయపడ్డారు,

ఈ సందర్భంగా 29 మందిని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.

ఉన్ని కృష్ణన్ వివాహం

న్యూఢిల్లీ, నవంబర్ 17

కేరళకు చెందిన కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుడు శ్రీ కె. పి. ఉన్నికృష్ణన్ వివాహ ఆతిథ్య ఉత్సవానికి నిన్న ఇక్కడ రాష్ట్రపతి శ్రీనీలంసంజీవరెడ్డి,కాంగ్రెస్ అధ్యక్షులు కాసు బ్రహ్మానందరెడ్డి, అనేకమంది కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులతో హాజరైనారు.

ఆయన అమృతా కశ్యప్‌ను వివాహమాడారు.

సేఠీ కోరికపైనే నేషనల్ హెరాల్డ్ గ్రూపుకు రు. 8.30 లక్షల ఓవర్‌డ్రాఫ్టు

— షా కమిషన్ ముందు వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 17

మాజీ కేంద్రమంత్రి, కాంగ్రెస్ పార్టీ కోశాధికారిగా పనిచేసిన శ్రీ పి. సి. సేఠీ జాతీయంచేయబడిన ఒకబ్యాంకు ఛైర్మన్‌తో మాట్లాడిన దరిమిలా ఆ బ్యాంకు నేషనల్ హెరాల్డ్ దినపత్రిక ప్రచురణ కర్తలకు రు. 8 లక్షల 30 వేల ఓవర్ డ్రాఫ్టును మంజూరు చేసింది.

ఈ కేసును నేడు విచారణకు తీసుకున్న న్యాయమూర్తి జె. సి. షా ఈ లావాదేవీలో చాలా అంశాలు "అసాధారణమైనవి" అని వ్యాఖ్యానించారు,

"నిబంధనల పరిధిలో" అసోసియేటెడ్ జర్నల్సుకు సహాయం చేయవలసిందిగా తాను పంజాబ్ నేషనల్ బ్యాంకు ఛైర్మన్ శ్రీ టి. ఆర్. తులీని 'సాధారణంగా కోరాను" అని శ్రీ సేఠీ తన వాఙ్మూలంలో చెప్పారు.

అజ దొరకని ఇరువురు మారుతీ డైరెక్టర్లు

న్యూఢిల్లీ, నవంబరు 17

శ్రీ సంజయ్‌గాంధీకి చెందిన మారుతీ సంస్థలో ఇరువురు డైరెక్టర్ల ఆచూకి తెలియలేదని, అయితే వారెవరో నిర్ధారించడానికి, పెట్టుబడి ఎక్కడనుండి వచ్చిందో తెలుసుకొనేందుకు దర్యాప్తు జరగలేదని నిన్న షా కమిషన్‌కు తెలియచేయబడింది.

మారుతీ వ్యవహారాల గూర్చి విచారణ జరిపేందుకు ప్రత్యక్ష పన్నుల కేంద్రబోర్డు నుంచి ముందుగా అనుమతి పొందాలని తనకు ముందు పనిచేసిన అధికారి [illegible] నమోదుచేసి వున్నందున తాను విషయమై దర్యాప్తును కొనసాగించలేదని ఆదాయపు పన్ను విభాగపు డైరెక్టరు శ్రీ హరిహరలాల్ షా కమిషన్ ముందు తన వాఙ్మూలంలో తెలిపారు.

తనకుండి ఆదేశం వచ్చేవరకు మారుతీ వ్యవహారంలో దర్యాప్తు జరపవద్దని బోర్డు మాజీ ఛైర్మన్ శ్రీ యస్. ఆర్. మెహతా తనతో చెప్పారని శ్రీ హరిహరలాల్ చెప్పారు.

ఆయన జారీచేసిన ఇంజక్షన్ గూర్చి కమిషన్ ప్రశ్నించగా వ్యక్తిగత కేసుల గూర్చిన విచారణ పట్టికల్లో నిషిద్ధమని తాను భావించానని, ఏదిఏమైనా ఆ విషయం తిరిగి తనవద్దకు రాలేదని చెప్పారు.

రాజకీయ పగసాధింపు తలంపుతో సోదా

బజాజ్ గ్రూపు కంపెనీలపై జరిపిన సోదా కార్యక్రమాలు "రాజకీయ పగ సాధింపు"తో కూడినవని పారిశ్రామికవేత్త శ్రీ రామకృష్ణబజాజ్ నిన్న షా కమిషన్‌కు చెప్పారు,

'మా కుటుంబానికి ఆచార్య వినోబాభావే శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌లతో, సర్వోదయ ఉద్యమంతో సన్నిహిత సంబంధం" వున్నందున రాజకీయ పగ సాధింపుతప్ప, ఈ సోదా కార్యక్రమాలకు మరోకారణం కనిపించదని శ్రీబజాజ్ చెప్పారు.

ఈ సోదాలలో లెక్కచూపని ఆస్తిలేక సంపద ఏదీ బయటపడలేదు. అయితే ఆదాయపు పన్ను శాఖ అందుకు భిన్నంగా చెప్పించిందని అన్నారు.

గ్రోవర్ కమిషన్‌కు సి. బి. ఐ. సహాయం

బెంగుళూరు, నవంబరు 17

కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ పై తను విచారణ చేస్తున్న కేసు [illegible] సి. బి. ఐ. కి నివేదించడంలేదని అయితే విచారణ నిమిత్తం డి. ఐ. జి తో సహా సి. బి. ఐ కి చెందిన కొందరు పోలీసు అధికార్లను తీసుకుంటున్నానని శ్రీ ఎ. ఎన్. గ్రోవర్ ఏకసభ్య కమిషన్ నిన్న వివరించింది

తొమ్మిది ఆరోపణలు మినహా మిగతా వాటిని సి. బి. ఐ కి నివేదించాలని [illegible] కమిషన్‌కు సూచించినప్పుడు శ్రీ గ్రోవర్ పై వివరణ ఇచ్చారు.

ప్రాథమిక విచారణకూడా లేకుండా సి బి ఐ కి నివేదించడానికి ప్రభుత్వన్యాయవాది అభ్యంతరం చెప్పారు.

ప్రస్తుతం జరుగుతున్న విచారణ సమావేశం మరోవారం జరుగుతుంది. తదుపరి సమావేశం డిసెంబరు 6న ప్రారంభమవుతుందని న్యాయమూర్తి గ్రోవర్ ప్రకటించారు.

నెల్లూరులో మున్సిపల్ కార్మికుల నిరాహారదీక్ష

నెల్లూరు, నవంబరు 17

వేతనంతో శలవు, గ్రాట్యుటీ, పెన్షన్ చెల్లింపు తదితర ప్రభుత్వ ఉత్తర్వులను వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేస్తూ నెల్లూరుపట్టణ మున్సిపల్ కార్మికులు ఈరోజు మున్సిపల్ కార్యాలయం ముందు ఒకరోజు పాటు జరిగే నిరాహారదీక్ష ప్రారంభించారు.

నిరాహారదీక్షలో నెల్లూరు మున్సిపల్ కార్మికుల యూనియన్ కార్యదర్శి శ్రీ ఎం. రామచంద్రయ్య, సహాయ కార్యదర్శి, శ్రీ బి. పోలయ్య, ఉపాధ్యక్షులు వి. చిన్నయ్య, కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు ఏకుల పోలయ్య, జి. ధర్మయ్య, జె పోలయ్య, కాగా కొండయ్య, గున్నా పిచ్చయ్యలు పాల్గొన్నారు. వీరితో పాటు మొత్తం నిరాహారదీక్షలో 25 మంది పాల్గొన్నారు. వీరిలో 5 గురు మహిళలు కూడా వున్నారు.

యూనియన్ అధ్యక్షులు శ్రీ పి. రామకోటయ్య నిరాహారదీక్ష శిబిరం ప్రారంభించారు. యువజన సమాఖ్య నాయకులు శ్రీ వి. వెంకటయ్య, వి. రామరాజు పట్టణ కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ పి. ప్రకాశం, శ్రీ కె వి. రమణయ్య మున్సిపల్ కార్మికుల నిరాహారదీక్షకు తమ తోడ్పాటు ప్రకటించారు. (వి. వి.)

అందాల పోటీనుండి భారత సుందరి ఉపసంహరణ

లండన్, నవంబరు 17

లండన్‌లో ఈ రోజు జరుగుతున్న ప్రపంచ అందాల సుందరి పోటీ నుండి భారత సుందరి కుమారి వీణా ప్రకాష్ ఉపసంహరించుకున్నారు.

వర్ణ వివక్షతగల దక్షిణాఫ్రికానుండి ఒక సుందరి పోటీలో ఉన్నందుకు నిరసనగా ఆమె ఈ చర్య తీసుకున్నారు. లండన్‌లోని భారత హైకమిషన్‌ద్వారా భారత ప్రభుత్వం ఇచ్చిన సలహా మేరకు ఆమె ఈ నిర్ణయానికి వచ్చారు.

జనతా పార్టీతో మార్క్సిస్టుల పొత్తు: ముఖ్యమంత్రి వెంగళరావు విమర్శ

(విశాలాంధ్ర విలేకరి)

ఖమ్మం నవంబర్ 16

"మార్క్సిజమని చెప్పుకొంటు ప్రజాస్వామ్యానికి తిలోదకాలిచ్చి, తాను ఒంటరిగా ఎన్నికలలో పోటీ చేయడానికి పత్తాలేక పచ్చి అభివృద్ధి నిరోధక జనతా పార్టీతో కుమ్మక్కయిన శ్రీ సుందరయ్య, ఆయన మార్క్సిస్టుపార్టీ గంగలో కలిసిపోవడం తథ్యం" అని ఖమ్మం తాలూకా బచ్చోడు గ్రామంలో ఈనెల 14న జరిగిన సభలో ముఖ్యమంత్రి శ్రీ జె వెంగళరావు అన్నారు

"రాష్ట్రంలో కాంగ్రెస్ తిరిగి గెలుపొందడం ఖాయం" అని కూడా ఆయన దృఢవిశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

ప్రజాస్వామ్యంపై నమ్మకం లేని శ్రీ సుందరయ్య, ఆయన పార్టీ ఎన్ని పిల్లిమొగ్గలు వేసినా వారంతా గంగలో కలవడం ఖాయం ఎవరైనా పిచ్చిపిచ్చి చేష్టలు చేస్తే వాటని యిక సాగనివ్వం" అని శ్రీ వెంగళరావు అన్నారు. బెంగాల్‌లో సుందరయ్య పార్టీ అధికారంలోకి వచ్చి ఆరు మాసాలైనా తిరక్కముందే అరాచకం ప్రబలిపోయి శాంతి భద్రతలు లేకుండా పోయాయి. ఈ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సి సి సేన సత్యాగ్రహం ప్రారంభించారు. వారి పార్టీ పాలిస్తున్న తీరుచూసి యికనైనా ప్రజాస్వామ్యం గురించి మాట్లాడకుండా వుండాలని సుందరయ్యకు ఆయన సలహా యిచ్చారు

గ్రామీణప్రాంతాలలో, పట్టణ ప్రాంతాలలోని పేదప్రజలకు అన్ని విధాలా సహాయం చేయడానికి తమ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు అమలు పరుస్తుందని శ్రీ వెంగళరావు అన్నారు.

సభకు పార్లమెంట్ సభ్యులు శ్రీ జె. కొండలరావు అధ్యక్షత వహించారు ముఖ్యమంత్రి జిల్లాలో అధికార పూర్వకంగా పర్యటిస్తున్నప్పటికీ ఈ సభలో రుణాల పంపిణీ కార్యక్రమం ముగిసిన తర్వాత అధ్యక్షుడు సభను కాంగ్రెస్ వేదికగా ప్రకటించారు.

ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షులు శ్రీ ఆర్. భువన సుందరరెడ్డి స్వాగతం చెప్పారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వై. రంగారెడ్డి జిల్లా మార్కెటింగుసొసైటీ అధ్యక్షులు శ్రీ కొనర అనంతరెడ్డి జిల్లా కేంద్ర సహకారబ్యాంకు అధ్యక్షులు శ్రీయు సత్యం. హీరాలాల్ మోరియా, ఎస్. లక్ష్మీనరసయ్య శాసనసభ్యులు శ్రీ కె కాంతయ్య శ్రీ జితెం దరెడ్డి. ఖాదర్ అలీ కె భవనారాయణ ప్రసంగించారు. శ్రీ రుద్రదేవ్ వందన సమర్పణ చేశారు.

విజయవాడలో రెండవరోజు మున్సిపల్ కార్మికుల నిరశన

విజయవాడ, నవంబరు 17

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ అండ్ పంచాయితీ వర్కర్స్ ఫెడరేషన్ పిలుపుపై నేడు రెండవ రోజున యిక్కడ మున్సిపల్ కార్మికులు రిలే నిరాహారదీక్ష చేశారు

నేటినిరాహారదీక్షలో 31 మందిపాల్గొన్నారు మున్సిపల్ విజయవాడ ఎంప్లాయీస్ యూనియన్ సహాయ కార్యదర్శి శ్రీ భూపతి, ఎల్లారావు ఉపాధ్యక్షులు శ్రీ కొండా రంగయ్య, కోశాధికారి శ్రీ భూపతి నాగేశ్వరరావులు నేటి కార్యక్రమానికి నాయకత్వం వహించారు అధ్యక్షులు శ్రీ తుపాకుల సింహాచలం శిబిరాన్ని ప్రారంభించారు.



ప్రయత్నం చేయడంలో తప్పులేదు. విజయ గ్రూపులో చేరి లక్షల రూపాయలు గెలవండి!
6,00,000

65.90% బోనస్ ఇచ్చే 'విజయ' గ్రూపు పొదుపుకు చిహ్నం

అవును! మీ సొమ్ము సుగరిష్ఠ బోనస్‌తోసహా పువ్వుల్లో పెట్టి తిరిగిచెల్లిస్తాము. మా విజయ గ్రూపులో చేరండి. విలువైన బహుమతులు పొందండి.

అన్ని ప్రాంతములలో ఆకర్షణీయమైన కమీషనుపద్ధతిపై ఏజెంట్లు కావలెను.

వైశ్యాబ్యాంకువారి ఫిక్సెడ్ డిపాజిట్టురశీదు యిచ్చే ఏకైక సంస్థ.

విజయవాడ సేవింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్
ప్రకాశంరోడ్డు, విజయవాడ-520002

జాతీయ నదుల గ్రిడ్ పథకం పరిశీలన

రాజ్యసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 16

ఇరిగేషన్ శాఖకు చెందిన కెప్టెన్ దినష జె దస్తూర్ కేంద్ర జలాల కమిషన్‌తో సంప్రదించి సిద్ధంచేసిన జాతీయ నదుల గ్రిడ్ పథకాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని నేడు రాజ్యసభలో కేంద్ర వ్యవసాయ ఇరిగేషన్ శాఖ స్టేట్ మంత్రి శ్రీభానుప్రతాప్ సింగ్ తెలియ చేశారు.

డా॥ లోకేశ్ చంద్ర ప్రశ్నకు ఇచ్చిన లిఖిత పూర్వక సమాధానంలో వివరాలు ఇస్తూ ఈ పథకానికి రు. 15 కోట్లు వ్యయమవుతుందని అంచనా వేయబడిందని, ఈ పథకం క్రింద సెట్లజ్ నుండి చౌపుంజి వరకు హిమాలయాల కాల్వను 2300 మైళ్ళ పొడవు, 1000 అడుగుల వెడల్పు 30 అడుగుల లోతు సమానమైన స్థాయిలో పొడిగించవలసి వుందని చెప్పారు.

మతకలహాలసమస్యపై రాజ్యసభలో వివాదం: కాంగ్రెస్‌సభ్యుల వాకౌట్

న్యూఢిల్లీ, నవంబరు 16

దేశంలో సాధారణ శాంతిభద్రతల పరిస్థితి సంతృప్తికరంగా లేదని చెప్పేందుకు కారణాలు లేవు

దేశంలో మత కొట్లాటలు జరుగుతున్న దృష్ట్యా, శాంతిభద్రతలు అసంతృప్తికరంగా వున్నాయని అందుచేత దానిపై చర్చించవలసిందిగా రాజ్యసభలో ప్రవేశపెట్టిన సావధాన తీర్మానంపై హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ ధనిక్‌లాల్‌మండల్ సమాధానం చెబుతూ మొత్తంపై శాంతిభద్రతల పరిస్థితి సంతృప్తికరంగా వుందని ఒక ప్రకటనలో తెలిపారు. తీర్మానాన్ని శ్రీ పి. కె కుంజాచేన్ (మా) ప్రవేశపెట్టారు.

ప్రభుత్వం కొన్ని ప్రశ్నలకు సమాధానం యివ్వలేకపోతోందని శ్రీ శ్యామ్‌లాల్ యాదవ్ (కాం) కొన్ని ఆరోపణలు చేసిన తర్వాత కాంగ్రెస్ సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు అయినా తీర్మానంపై చర్చ అర్థాంతరంగా జరిగింది.

యాదవ్ ప్రసంగిస్తుండగా, ఆరోగ్య మంత్రి శ్రీ రాజ్‌నారాయణ్ తరుచూ అంతరాయం కల్పిస్తూనే వున్నారని కాంగ్రెస్ పక్షనాయకుడు శ్రీ కమలాపతి త్రిపాఠీ కూడా ఫిర్యాదుచేశారు. ఇటీవల వారణాసిలో మతకలహాలు జరిగినప్పుడు, శ్రీరాజ్‌నారాయణ్ అక్కడ వున్నందుకు అధిక్షేపించారు.

1976 లో మొత్తం 169 మత కొట్లాటలు జరిగాయని, వాటిలో 39 మంది చనిపోయారని, వర్తమాన సంవత్సరంలో 144 కలహాలు జరిగాయనీ, 21 మంది ప్రాణాలు కోల్పోయారని మండల్ తన ప్రకటనలో చెప్పారు

అయితే వారణాసిలో జరిగిన తీవ్రమైన మత కల్లోలాలలో చనిపోయిన 8 మంది వివరం అందులో యివ్వలేదని. ఆ కల్లోలాల విచారం, 'ఆందోళన కలిగించాయని అన్నారు.

1974 లో 248 కొట్లాటలు జరగ్గా, 87 మంది చనిపోయారని, 1975 లో కొట్లాటలు 205 కు తగ్గాయనీ, 33 మంది చనిపోయారని తెలిపారు.

అక్టో. కాన్పూరులో జరిగిన షియా సున్నీ ఘర్షణలను ప్రస్తావించి, మత కొట్లాటలపై హోంమంత్రి చర్చించాలని, ఉత్తర ప్రదేశ్, బీహారు ముఖ్యమంత్రులతో సంప్రదించి శాంతి భద్రతల రక్షణకు చర్యలు తీసుకోవలసిందిగా సలహా ఇచ్చానని చెప్పారు.

పరిస్థితిని అదుపులో పెట్టేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు యుపి ప్రభుత్వం తెలిపిందని, దుండగులపై గట్టి చర్యలు తీసుకున్నట్లు మండల్ చెప్పారు.

మంత్రి ప్రకటనపై అనుబంధ ప్రశ్నలు వేయడానికి కుంజాచెన్ ప్రయత్నిస్తుండగా ఒక సభ్యుడు ఉపయోగించిన మాటను మరో సభ్యుడు తాడుటపై వివాదం ఏర్పడింది

ఆ మాట వాడకంపై రాజ్యసభ ఛైర్మన్ రూలింగు యివ్వాలని ఆరోగ్య మంత్రి రాజ్ నారాయణ్ కోరగా, శ్రీ బిపిన్‌పాల్‌దాస్ మరికొందరు సహచరులు (కాం) రాజ్ నారాయణ్ రాజ్యసభ సభ్యుడు కానందున ఆయనకు పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తే అధికారం లేదని చెప్పారు.

చర్చక్రింద వున్నమాట పార్లమెంటు విధానానికి వ్యతిరేకమని, డిప్యూటీ ఛైర్మన్ శ్రీ మిర్ధారూలింగ్ యిచ్చారు. పాయింట్ ఆఫ్ ఆర్డరు లేవనెత్తేందుకు సభ్యుడు కాకపోయినా, రాజ్‌నారాయణ్‌కు అధికారం కలదని శ్రీ మిర్ధా చెప్పారు.

సి. ఎ. పి. లో ముస్లింలకు 40 శాతం ప్రాతినిధ్యం యివ్వాలని అలాచేస్తే అల్లర్లు ఏకపక్షంగా జరగవని శ్రీ శ్యాంలాల్ యాదవ్ డిమాండుచేశారు. వారణాసి కొట్లాటల్లో ముస్లిములకు నష్టపరిహారం యివ్వవలసిందిగా డిమాండు చేశారు. అక్టోబర్ 1 నుండి యిప్పటివరకు జరిగిన అల్లర్లపై సమగ్రమైన న్యాయవిచారణ జరప వలసిందిగా కోరారు.

విద్యను ఉమ్మడి జాబితాలోనే వుంచాలి

కేంద్రానికి సెకండరీ టీచర్స్ ఫెడరేషన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 17

విద్యను రాజ్యాంగంలోని ఉమ్మడి జాబితాలోనే వుంచాలని దేశ వ్యాప్తంగా 12 లక్షల సభ్యత్వం కలిగివున్న అఖిల భారత సెకండరీ టీచర్సు ఫెడరేషన్ విన్నవిజ్ఞప్తి చేసింది.

ఈ డిమాండ్‌పై వత్తిడి తెచ్చేందుకు డిసెంబరు 9 వ తేదీని "విద్యా సంరక్షణ దినంగా" పాటించాలని ఫెడరేషన్ నిర్ణయించింది.

42 వ రాజ్యాంగ సవరణ చట్టాన్ని రద్దు చేసే దానిలో భాగంగా విద్యను ఉమ్మడి జాబితా నుండి తొలగించేందుకు కేంద్రం నిర్ణయించిందన్న వార్త దిగ్భ్రాంతి కలిగించిందని ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ పీతాంబరన్ పత్రికల వారికి తెలిపారు. జాతీయ స్థాయిలో ఒకే విధమైన విద్యా విధానం మాత్రమే నిరక్షరాస్యతను నిర్మూలించి, జాతీయ సమగ్రతను నెలకొల్ప గలదని ఆయన పేర్కొన్నారు.

ప్రధాన మంత్రి శ్రీ మొరార్జీ దేశాయికి సమర్పించిన మెమొరాండంలో ఫెడరేషన్ తన డిమాండ్లను తెలియ చేసింది. విద్యను ఉమ్మడి జాబితాలోనే వుండాలన్న విషయంతోపాటు, సెకండరీ ఎడ్యుకేషన్ ఏర్పాటు, సెకండరీ టీచర్లను దేశవ్యాప్తంగా ఒకే విధమైన వేతనాలు, సర్వీసు పరిస్థితులను రూపొందించాలన్న డిమాండ్లు కూడా మెమొరాండంలో వున్నాయి.

రేడియో

శనివారం - నవంబరు 19
శక 1899 ,, కార్తీక 28

హైదరాబాదు-ఎ

ప్రసారము I

6 00 వందేమాతరం, 6.55 అనంతపురం జిల్లా సమాచార లేఖ. 7.15 ఎల్. ఎన్. గానసరస్వతి గానం, 7.45 చిత్రసీమ, 8 30 వి శ్యామలా బాలసుబ్రహ్మణ్యం వీణ, 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11.45 చిత్రసీమ, 12.00 వర్ ప్రైమరీ స్కూళ్ళు 1.00 చిత్రసీమ, 3.00 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.30 సెకండరీ పాఠశాలోపాధ్యాయులకు 8.00 చిత్రగీతావళి 8 45 మీర్జా గాలిబ్. సంగీత రూపకం నుండి పాటలు, 9-30 రేడియో సంగీత సమ్మేళనం, 11.30 ప్రసార సమాప్తి.

విజయవాడ

ప్రసారము I

5.55 వందేమాతరం, 6.55 మెదక్ జిల్లా సమాచార లేఖ, 7.30 హిందీపాఠం, 7.45 రంగవల్లి, 9.30 ప్రసారసమాప్తి

ప్రసారము II

12.00 వర ప్రైమరీస్కూళ్ళ టీచర్సు 1 10 చిత్రతరంగిణి, 2.10 లలిత సంగీతం, 2.30 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.30 సెకండరీ పాఠశాల పాధ్యాయులకు 8-00 యువవాణి, 9-30 రేడియో సంగీత సమ్మేళనాలయన్, బాలచందర్ వీణ 11.30 ప్రసార సమాప్తి.

టెలివిజన్

19-11-77 శనివారం

సా.6 గం.7 00 కోనాడనరసింహారావుపార్టీ చే 'మంకోశకద్దం'
7.15 టి. వి. డాక్యుమెంటరీ
7-28 లలిత సంగీతం
7.33 పోస్టాఫీస్ సేవింగ్స్ డాక్యుమెంటరీ
7 45 "మహాత్మా" డాక్యుమెంటరీ

సాదత్, బెగిన్ భేటీ పట్ల కార్టర్ హర్షం

వాషింగ్టన్, నవంబరు 17

ఈజిప్టు అధ్యక్షుడు సాదత్, ఇజ్రాయెల్ ప్రధాని బెగిన్‌ల సమావేశం జరిగితే అది "అత్యుత్తమం కాగల మంచి పరిణామమని" అమెరికా అధ్యక్షుడు జిమ్మీకార్టర్ అన్నారు.

పశ్చిమాసియాపై జెనీవా శాంతిసభ ఈ సంవత్సరమే జరగగలదని అయితే సరియా అధ్యక్షుడుఅసాద్‌ను సాదత్ కలుసుకున్న తర్వాత జెనీవాసభ అవకాశాలు మరింత స్పష్టమవుతాయని అన్నారు.

ఇటీవలి వారాల్లో తాను దాదాపు ప్రతిరోజూ సాదత్‌తో సంప్రదిస్తున్నానన్నారు కానీ వివరించలేదు. ఇరాన్ రాజు షా కు విందు ఇచ్చిన తర్వాత ఆయన విలేకరులతో మాట్లాడారు

జెరూసలేం పర్యటనకై బెగిన్ ఆహ్వానాన్ని సాదత్ మన్నించగలరని ఆయన ఆశాభావం ప్రకటించారు. (అమెరికా ద్వారా ఈ ఆహ్వానం పంపబడింది) సాదత్ దీనిని అంగీకరిస్తే జెనీవా సభవైపు నిర్మాణాత్మకమైన ముందడుగు కాగలదని పశ్చిమాసియా శాంతిపైగల ఆశలు నెరవేరే తరుణంమరింత ముందుకు వస్తుందని అన్నారు.

మార్కెట్ ధరలు

విజయవాడ నవంబరు 16

విజయవాడ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టరు నేడు అందజేసిన 16-11-77 నాటి టోకు ధరలు (క్వింటాల్‌కు సంచి అద్దెలు, పన్నులు మినహా)

ధాన్యం	మసూరి.	అక్కుళ్లు.
విజయవాడ	114.00	93.00
బియ్యం		
విజయవాడ	190.00	165.00
అపరాలు	కందులు	మినుములు
విజయవాడ	300.00	205.00
గుంటూరు	335-00	255.00
	పెసలు	శనగలు
విజయవాడ	225.00	—
గుంటూరు	225.00	215.00
వేరుశనగ	చిన్న	పూసె
విజయవాడ	—	770.00
మిర్చి	1వ రకం	2వ రకం
విజయవాడ	700.00	600.00
గుంటూరు	630.00	550.00
బెల్లం	1వ రకం	2వ రకం
అనకాపల్లి	170.00	130 00
తాడేపల్లిగూడెం	170.00	150.00
పసుపు	కొమ్ములు	దుంపలు
దుగ్గిరాల	735.00	720.00
ధనియాలు		
గుంటూరు		590.00
విజయవాడ		662.00
కొబ్బరికాయలు (1000)	కొత్తవి	పాతవి
విజయవాడ	1000.00	11.0000
పాలకొల్లు	700.00	1000.00
బంగారం-వెండి	తులం	కిలో
	బంగారం 690.00	వెండి 1299 .00

షో టైమింగ్స్ మార్పు

17-11-77 నుండి మధ్యాహ్నం ఆటలు ఉదయం 11-30 గంటలకే ప్రారంభించబడును ఈ మార్పు గమనించ ప్రార్థన.

కనకదుర్గా టాకీస్
విజయవాడ.

అద్దెకివ్వబడును షెడ్

విజయవాడ ఆటోనగర్‌లో 500 చ.గ స్థలంలో 30×80 అడుగుల పైకప్పుగల షెడ్డు అద్దె కివ్వబడును దీనిలో 18 H P విద్యుత్ కనెక్షన్ కలదు ఆసక్తి కలవారు దిగువ వారిని సంప్రదించండి.

తోట వెంకటేశ్వరరావు
సువర్ణా ఆర్క్ వెల్డింగ్ అండ్
టర్నింగు వర్క్స్, ప్లాటు నెం 5.
ఆటోనగర్.

యం వి. కృష్ణారావు
రిటైర్డ్ అసిస్టెంటు ఇంజనీరు
ప్రగతి నికేతన్ ఎదురుగా
సూర్యారావుపేట, విజయవాడ-2
ఫోను 74911.

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్
అర్ధాంగి

భర్తకి అనుగుణంగా నడుచుకున్నాం అని అనుకుంటూ చాదస్తాలకు పోవడం ఎంత తప్పో చూడండి...

mvkr

నిర్మాత : ఎ. వి. సుబ్బారావు. దర్శకత్వం : ఎ. మోహనగాంధి ఈ వారమే



2వ వారం

విజయానంద్ దర్శకత్వంలో దేవానంద్ నటించిన డబుల్ యాక్షన్ చిత్రం!
శ్రీ తిరుమలా రిలీజ్

DEVI

పొగాకు బోర్డు

(వాణిజ్య మంత్రిత్వశాఖ, భారతప్రభుత్వము)

గుంటూరు - 522 002.

రైతుల స్థాయిలో వర్జీనియా పొగాకు గ్రేడింగు పద్ధతి ప్రవేశపెట్టుటకు ప్రకటన

1975 పొగాకు బోర్డు చట్టమునసునరించి, పొగాకు బోర్డు ఆంధ్రప్రదేశ్‌లోని నల్లరేగడి భూమి ప్రాంతములో పండించి వర్జీనియా పొగాకునకు ఈ క్రింద నుదహరించిన పద్ధతిలో 8 ఫారం గ్రేడులను ఈ సీజను నుండి ప్రవేశపెట్టుటకు నిర్ణయించినది.

సీరియల్ నెం.	వర్గవిభాగములు (గ్రేడ్లు)	రంగు (వర్ణము)	ఆకు మందము మరియు మనుపుదనము	మచ్చ లేక దాగు ఉండగల అత్యధిక శాతము %	దానికి సంబంధించిన ఆగ్మార్కు వర్గము (గ్రేడు)
1.	ఫారం.1 కాంతివంతములు	కాంతివంతమైన ఆరంజిరంగు లేక కాంతివంతమైన పసుపుపచ్చ.	మంచిది	25	ఒకటినుండి నాలుగు వర్గములవరకు (1.4)
2.	ఫారం.2	లేత గోధుమరంగుతో కూడిన ఆరంజి లేక మరియు లేత గోధుమ రంగుతో కూడిన పసుపుపచ్చ.	మంచిది	50	యల్. బి. వై. మరియు యల్. బి. వై.-2
3.	ఫారం.3 గోధుమ వర్ణము	గోధుమరంగు	బిరుసునుండి మధ్యమ	50	గోధుమ రంగు (బ్రౌన్)
4.	ఫారం.4 ముదురుగోధుమ వర్ణము	ముదురు గోధుమరంగు	బిరుసునుండి మధ్యమ	50	ముదురు గోధుమ రంగు (డార్క్ బ్రౌన్)
5.	ఫారం.5 లేత పచ్చలు	లేత ఆకుపచ్చ	మంచినుండి మధ్యమ	25	యల్. జి.
6.	ఫారం.6 మధ్యతరగతి పచ్చ వర్ణము	మధ్యతరగతి పచ్చలు	మధ్యమ నుండి బిరుసు	25	యల్ యమ్ జి మరియు యమ్. జి
7.	ఫారం.7 పచ్చలు	ముదురు పచ్చవర్ణము	బిరుసు	25	డి. జి.
8.	ఫారం.8	రంగుయొక్క హద్దులు ఆరంజి పసుపు పచ్చ, పచ్చ మరియు లేత గోధుమ రంగు వరకు ఉండవచ్చు.	మాధ్యగలది	—	వి. యల్. బిట్స్

సూచన : పొగాకు వర్గ విభజనము 1 నుండి 7 గ్రేడుల (వర్గముల) వరకు చేయుటప్పుడు జరుగు గ్రేడింగు పొరపాట్లలో క్రింది గ్రేడు యొక్క 10% ఆకుల పై గ్రేడులో (వర్గములో) అంగీకరించబడినవి.

రైతులు వర్జీనియా పొగాకును అమ్ముచున్నప్పుడు ఈ 8 ఫారం గ్రేడుల ప్రకారము తమ పొగాకును గ్రేడు చేయవలెనని, పొగాకు కొనుగోలుదార్లు ఆ యా గ్రేడులలో పొగాకుబోర్డు తెలియజేయు కనీస ధరలకు కొనవలసినదిగాను భావించబడుచున్నది.

పొగాకుబోర్డు ఆంధ్రప్రదేశ్‌లోని తేలిక నేలల (దక్షిణ మరియు ఉత్తర ప్రాంతము) మరియు కర్ణాటక రాష్ట్రములోను ప్లాంట్ పొజిషన్ (మొక్కపై ఆకు స్థానమును బట్టి) గ్రేడుల పద్ధతిని ప్రోత్సహించుటకును తద్వారా పొగాకు కొనుగోలును ప్లాంట్ పొజిషన్ గ్రేడుల ద్వారానే జరుగునట్లు చేయుటకు నిర్ణయించినది తన పథకు విధానమును ఆ యా ప్రాంతములలోని రైతులు, కొనుగోలుదార్లు అమలుపెట్టుటకు తగు చర్యలు గైకొని బోర్డుతో సహకరించవలసినదిగా కోరడమైనది.

గుంటూరు,
తే. 16-11-1977

(సం.) ఆర్. విశ్వనాధన్,
సెక్రటరి.

నేడే విడుదల ఈ దిగువ కేంద్రాలలో
మచిలీపట్నం - నటరాజ్ పిక్చర్‌ప్యాలెస్, భీమవరం - సత్యకృష్ణ ప్యాలెస్,
శ్రీకాకుళం - శ్రీనివాస మహల్, తణుకు - పద్మశ్రీ పిక్చర్ ప్యాలెస్,
ఒంగోలు - రత్నమహల్ డీలక్స్, అనంతపూర్ - త్రివేణి థియేటర్.



వీనస్ మహిజా పిక్చర్స్
యశోద కృష్ణ
ఈస్ట్‌మన్ కలర్

నిర్మాత సిహెచ్.ప్రకాశరావు
దర్శకత్వం సియస్.రావు B.A.(H)
సంగీతం యస్.రాజేశ్వరరావు
నవయుగ

విశాలాంధ్ర విజ్ఞానసమితి తరఫున ప్రింటరు అండ్ పబ్లిషరు, ఓ. వెంకటేశ్వరరావు, ఎడిటరు సి. రాఘవాచారి, ముద్రణ : విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ-520004, R. No. 3118/57.